WWW.nindam.co.in

తెలుగు దినపత్రిక

# నినాదం

నిఖార్సైన జర్నలిజం

గురువారం, ఫిబ్రవరి 29, 2024 | సంపుటి - 20 | సంచిక 169 | వెల - 6 | పేజీలు - 12

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar.

## ప్రధాని మోడీ తెలంగాణ పర్యటన ఖరారు

### 4,5 తేదీల్లో ఆదిలాబాద్, సంగారెడ్డిల్లో సభలు



02

హైదరాబాద్: ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తెలంగాణ పర్యటన షెడ్యూల్ ఖరారు అయ్యింది. రెండ్రోజుల పాటు ఇక్కడ పర్యటిస్తారు. ఈ మేరకు షెడ్యూల్ ఖరారు అయ్యింది. మార్చి 4, 5వ తేదీల్లో ప్రధాని మోదీ రెండు రోజులపాటు రాష్ట్రంలో పర్యటించ నున్నారు. మార్చి 4వ తేదీన ప్రధాని మోదీ ప్రత్యేక విమానంలో హైదరాబాద్ కు రానున్నారు.

## డ్రగ్స్‌పై విచారణకు హాజరు కాని క్రిష్



హైదరాబాద్: గచ్చిబౌలి రాడిసన్ హోటల్ డ్రగ్స్ కేసులో విచారణకు డైరెక్టర్. క్రిష్ హాజరు కాలేదు. తాను ముంబైలో ఉన్నానని..మార్చి 1న శుక్రవారం విచారణకు హాజరవుతానని పోలీసు లకు చెప్పాడు క్రిష్. డ్రగ్స్ కేసులో క్రిష్ ను ఏ10గా చేర్చిన సంగతి తెలిసిందే.. డైరెక్టర్ క్రిష్ కు డ్రగ్ పరీక్షలు చేస్తామన్నారు మాదాపూర్ డీసీపీ వినీత్. క్రిష్ ను విచారిస్తాం.. ఆయనకు రక్త,మూత్ర పరీక్షలు చేస్తే అసలు విషయం ఏంటో తెలుస్తుంద న్నారు. ఇప్పటికే 9 మందిని అరెస్ట్ చేశామని తెలిపారు.

# హాట్ సీటుగా ఖమ్మం





## అందరి కన్నూ అటు వైపే

### కాంగ్రెస్‌కు గ్యారెంటీగా కంబంమెట్టు

### వీహెచ్, కుసుమ కుమార్‌ల దృష్టి

### ముగ్గురు మంత్రుల కుటుంబసభ్యుల కర్చీఫ్

### తమకే కేటాయించాలంటున్న సీపీఐ

**ఇప్పటికే రాష్ట్ర రాజకీయాల్లో కీలకంగా వ్యవహరి స్తున్న ముగ్గురు మంత్రుల కుటుంబ సభ్యులు టికెట్ రేసులో ఉండగా, ఇప్పుడు మరికొన్ని కొత్త ముఖాలు తెరపైకి వస్తున్నాయి. తమకంటే తమకే అవకాశం కల్పించాలంటూ పార్టీ సీనియర్లు బహి రంగంగా కోరుతున్నారు. ఇలా ఖమ్మం టికెట్ కోసం దరఖాస్తు చేసుకున్న డజన్ మంది లీడర్లు ఎవరి ప్రయత్నాల్లో వారుంటే, పొత్తుల్లో భాగంగా ఈ సీటును తమకు కేటాయించాలని సీపీఐ పట్టుబడుతుండడం ఆసక్తి రేపుతోంది.**

పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ ఆశావహులకు ఖమ్మం సీటు హాట్ కేక్‌లా మారింది. మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో మంచి ఫలితాలు సాధించడంతో కాంగ్రెస్ పార్టీకి ఇది గ్యారెంటీగా మారింది. దీంతో అందరి కన్నూ ఖమ్మంపై పడింది. కాటికి కాళ్లు చాపుకున్న వారు కూడా మేము సైతం అంటున్నారు. ఇక్కడ ప్రధాన పోటీదారుగా ఉన్న మాజీమంత్రి రేణుకాచౌదరి రాజ్య సభకు వెళ్లడంతో మరికొందరికి ఇప్పుడు ఈ సీటుపై కన్నుపడింది.

ఖమ్మం,ఫిబ్రవరి 28(నినాదం న్యూస్): కాంగ్రెస్ అధిష్టానం ఖమ్మం సీటుపై ఎవరికి గ్రీన్ సిగ్నల్ ఇస్తుందన్నది పక్కన పెడితే ఎవరికి వారు తామే అర్హులమని కాంగ్రెస్‌లో ప్రచారం చేసు కుంటున్నారు. ఈ క్రమంలో తాజాగా సీనియర్ నేత విహెచ్ కూడా ముందు వరసలోకి వచ్చారు. నాకు అన్యాయం జరిగింది కనుక ఖమ్మం సీటు ఇవ్వాలన్నది ఆన అభిమతంగా ఉంది.

02

## బిఆర్ఎస్‌కు బిగ్ షాక్

### కాంగ్రెస్ ఖాతాలో జగిత్యాల మున్సిపాలిటీ

- ఒక్కోటు మెజార్టీతో ఛైర్‌పర్సన్‌గా జ్యోతి ఎన్నిక
- ఎమ్మెల్యే సంజయ్‌కు షాక్ ఇచ్చిన బిఆర్ఎస్ కౌన్సిలర్లు



జగిత్యాల,ఫిబ్రవరి 28(నినాదం న్యూస్): జగిత్యాల మున్సిపాలిటీ కాంగ్రెస్ ఖాతాలో పడిరది. కాంగ్రెస్ మున్సిపల్ ఛైర్‌పర్సన్‌గా జ్యోతి ఎన్నిక య్యారు. కాంగ్రెస్‌కు బిఆర్ఎస్ కౌన్సిలర్లు మద్దతు ఇచ్చారు. మున్సిపల్ చైర్మన్ ఎన్నికలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే సంజయ్ కుమార్‌కు ఆ పార్టీ కౌన్సిలర్లు బిగ్ షాక్ ఇచ్చారు. సంజయ్ ఆదేశాలను ధిక్కరించి మరీ బీఆర్ఎస్ కౌన్సిలర్లు వేరే వాళ్లకు జైకొట్టారు. బీఆర్ఎస్ ప్రతిపాదించిన వాణికి కాకుండా.. జ్యోతికి మద్దతు తెలిపారు కౌన్సిలర్లు. కాంగ్రెస్ కౌన్సిలర్లు సైతం జ్యోతికే సపోర్ట్ చేశారు. దీంతో బీఆర్ఎస్ ప్రతిపాదిం చిన వాణి ఓటమి పాలయ్యారు. ఇక్కడ ఇంకో ట్విస్ట్ ఏంటంటే.. సంఖ్యా బలం ఉండి కూడా బీఆర్ఎస్ చైర్మన్‌ను పదవిని కోల్పోయింది.

## వైసిపికి షాక్

### పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు ఎంపి మాగుంట ప్రకటన



02

ఒంగోలు: ప్రకాశం జిల్లాలో వైసీపీకి షాక్ తగిలింది. ఆ పార్టీ ఎంపీ మాగుంట శ్రీనివాసులు రెడ్డి రాజీనామా చేయ నున్నారు. ఈ సందర్భంగా బుధవారం ఉదయం ఆయన ఒంగోలులో మీడియాతో మాట్లాడారు. రాబోయే ఎన్నికల్లో తన కుమారుడు రాఘవరెడ్డి పోటీ చేస్తాడని ఆయన ప్రకటించారు. కొన్ని అనివార్య కారణాల వల్ల వైసీపీని వీడుతున్నామన్నారు. వైసీపీకి రాజీనామా చేస్తున్నానని ప్రక టించారు. తనకు జగన్మోహన్ రెడ్డి సహాయసహకారాలు అందించారని.. ఈ సందర్భంగా ఆయనకు కృతజ్ఞతలు తెలిజేస్తున్నానని మాగుంట శ్రీని వాసులు రెడ్డి అన్నారు.

## కెటిఆర్ క్షమాపణలు చెప్పాలి..

### రేవంత్‌పై వ్యాఖ్యలపై.. కాంగ్రెస్ నేతల డిమాండ్

02

హైదరాబాద్: తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చేసిన వ్యాఖ్యలను వెనక్కు తీసుకొని, బహిరంగంగా క్షమాపణలు చెప్పాలని టీపీసీసీ ఉపాధ్యక్షులు బండ్రు శోభా రాణి డిమాండ్ చేశారు. తెలంగాణ ప్రజలు ఇచ్చిన తీర్పుతో కేటీఆర్ చిన్న మెదడు చితికిపోయి మాట్లాడుతున్నారని సెటైర్లు వేశారు. బీఆర్ఎస్ నేతలందరూ ఆసుపత్రిలో చూపించుకోవాలని దుయ్యబట్టారు. లంకె బిందెల్లాంటి రాష్ట్రాన్ని దివాళా తీసేలా చేశారని ఆరోపించారు. కేటీఆర్ క్షమాపణ చెప్పకపోతే క్రిమినల్ కేసు పెడతామని ఆమె హెచ్చ రించారు.

## మేడిగడ్డ యాత్రకు బందోబస్తు

### డిజపి రవి గుప్తా



హైదరాబాద్: మార్చి 1వ తేదీన బీఆర్ఎస్ పార్టీ తలపెట్టిన చలో మేడిగడ్డ కార్యక్రమానికి అనుమతి కోరుతూ డీజీపీ రవి గుప్తాకు మాజీ మంత్రి సత్యవతి రాథోడ్ నేతృత్వంలోని బృందం వినతి పత్రం అంద జేసింది. ఈ సందర్భంగా మేడిగడ్డకు వెళ్లే రూట్ మ్యాప్‌ను కూడా డీజీపీకి అంద జేశారు. బీఆర్ఎస్ వినతిపత్రంపై డీజీపీ సానుకూలంగా స్పందించారు. చలో మేడిగడ్డ పర్యటనకు తగిన బందోబస్తు కల్పిస్తామని బీఆర్ఎస్ నేతలకు డీజీపీ రవి గుప్తా తెలిపారు.

## ఔటర్ రింగ్ రోడ్డు టోల్ టెండర్లలో అవకతవకలు

- విచారణకు ఆదేశించిన సిఎం రేవంత్
- రీజినల్ రింగ్ రోడ్డు, ఔటర్‌లను కలిపేలా రేడియల్ రోడ్స్
- మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్‌పై సిఎం రేవంత్ సమీక్ష

హైదరాబాద్,ఫిబ్రవరి 28(నినాదం న్యూస్): ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బుధవారం సచివాలయంలో మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, అర్బన్ డెవలప్మెంట్‌పై హెచ్ఎండీఏ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా.. ఔటర్ రింగ్ రోడ్డు లోపల వైపు ఉన్న ప్రాంతాన్ని ఒక యూనిట్‌గా తీసుకుని, అభి వృద్ధికి ప్రణాళికలు రూపొందించాలని సీఎం సూచించారు. రీజనల్ రింగ్ రోడ్డు పరిధి లోపల ఉన్న ప్రాంతాన్ని హెచ్ఎండిఏ పరిధిలోకి తీసుకురావాలని చెప్పారు. వీటికి కు అనుసంధానంగా.. రేడియల్ రోడ్స్ అభివృద్ధి చేసేలా ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులకు ఆదేశించారు. మాస్టర్ ప్లాన్`2050కి అనుగుణంగా.. విజన్ డాక్యుమెంట్‌ను రూపొందించాలని తెలిపారు. ఇదే సమయంలో.. అవుటర్ రింగ్ రోడ్డు నుంచి రీజనల్ రింగ్ రోడ్డుకు రేడియల్ రోడ్లకు ప్రణాళికలు రూపొందించాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. తరువాయి 2లో..

ఔటర్ రింగ్ రోడ్డు టోల్ టెండర్లలో జరిగిన అవకతవ కలపై సమగ్ర విచారణ జర పాలని సీఎం రేవంత్ రెడ్డి అధి కారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ విషయంలో ఎక్కువ ఆలస్యం చేయకుండా.. వీలైనంత వెంటనే పూర్తి వివరాలు సమ ర్పించాలని హెచ్ ఎండీఏ జాయింట్ కమిషనర్ ఆమ్రపాలికి సూచించారు. సీబీఐ లేదా అదే స్థాయి దర్యాప్తు సంస్థకు రిపోర్ట్ ఇవ్వాలని సీఎం నిర్ణయించారు. బాధ్యులైన అధి కారులపై క్రిమినల్ కేసులు పెట్టాలని యోచిస్తున్నట్టు తెలిసింది.

## ఇస్రో లాంచ్‌ప్యాడ్‌కు మోడీ శంకుస్థాపన

02

### శాస్త్రవేత్తలను డిఎంకె గౌరవించడం లేదని ఆగ్రహం



## సునీల్ భారతీ మిట్టల్‌కు అరుదైన గౌరవం

### ప్రతిష్టాత్మక పురస్కారం నైట్‌హుడ్ అవార్డు

న్యూఢిల్లీ: భారతీ ఎంటర్‌ప్రైజెస్ వ్యవస్థాపకుడు సునీల్ భారతీ మిట్టల్ కు అరుదైన గౌరవం దక్కింది. బ్రిటన్ ప్రభు త్వం నుంచి ప్రతిష్టాత్మక పురస్కారం నైట్‌హుడ్ ఆయనను వరించింది. నైట్‌హుడ్ ఇచ్చి సునీల్ భారతీ మిట్టల్‌ను బ్రిటన్ ప్రభు త్వం సత్కరించింది. కింగ్ చార్లెస్3 చేతుల మీదు గా సునీల్ మిట్టల్ ఈ అవార్డును అందుకు న్నారు. కింగ్ చార్లెస్3 చేతుల మీదుగా నైట్ హుడ్ అవార్డు అందుకున్న తొలి భారతీ యుడిగా సునీల్ భారతీ మిట్టల్ నిలిచారు.

02

## భగవద్గీతపై నిరంతర ప్రచారం

### గంగాధర శాస్త్రికి 'కేంద్ర సంగీత నాటక అకాడమీ' అవార్డు



న్యూఢిల్లీ: ప్రసిద్ధ గాయకులు, భగవద్గీతా గాన, ప్రవచన, ప్రచార కర్త, 'భగవ ద్గీతా ఫౌండేషన్' వ్యవస్థాపకులు ఎల్ వి గంగాధర శాస్త్రికి భారత దేశపు ప్రతిష్ఠాత్మక 'కేంద్ర సంగీత నాటక అకాడమీ' అవార్డు లభించింది. తరువాయి 2లో..



## బిఆర్ఎస్‌కు బిగ్ షాక్

**మొదటిపేజీ తరువాయి**

దీంతో జగిత్యాల కొత్త మున్సిపల్ చైర్మన్‌గా అదువాల జ్యోతి ఎన్నికయ్యారు. వాణికి 23 ఓట్లు పడగా.. జ్యోతికి 24 మంది కౌన్సిలర్లు మద్ధతు తెలిపారు. బీఆర్ఎస్, బీజేపీ, కాంగ్రెస్ కౌన్సిలర్ల సపోర్ట్‌తో జగిత్యాల మున్సిపల్ చైర్మన్‌గా జ్యోతి ఎన్నికయ్యారు. జగిత్యాల మున్సిపల్‌లో మొత్తం 48 మంది కౌన్సిలర్లు ఉన్నారు. బుధవారం నిర్వహించిన మున్సిపల్ చైర్మన్ ఎన్నికకు 35 మంది బీఆర్ఎస్ కౌన్సిలర్లు హాజరయ్యారు. ఐదుగురు కాంగ్రెస్ కౌన్సిలర్లు, ముగ్గురు బీజేపీ కౌన్సిలర్లు, ఒక ఎంఐఎం కౌన్సిలర్ హాజరయ్యారు. అయితే ఒక బీఆర్ఎస్ కౌన్సిలర్ అందుబాటులో లేకపోవడంతో గైర్హాజరుగా ప్రకటించారు.

## ప్రధాని మోడీ తెలంగాణ పర్యటన ఖరారు

**మొదటిపేజీ తరువాయి**

అక్కడి నుంచి నేరుగా అదిలాబాద్ జిల్లా పర్యటనకు వెళ్తారు. అక్కడ పలు అభివృద్ధి పనులకు శంకుస్థాప చేయనున్నారు. అనంతరం బహిరంగ సభలో ప్రసంగించనున్నారు. మార్చి 5వ తేదీన సంగారెడ్డి జిల్లాలో మోదీ పర్యటిస్తారు. ఆ తర్వాత తిరిగి ఢల్లీ వెళ్తారు. కాగా.. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో తెలంగాణలో మెజార్టీ స్థానాల గెలుపే లక్ష్యంగా రాష్ట్ర బీజేపీ నాయకులు.. ఇప్పటికే యాత్రల పేరుతో జనాల్లోకి వెళ్లి ప్రాచారం చేస్తున్నారు. అన్ని పార్టీల కంటే ముందే.. బీజేపీ ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించి దూసుకుపోతోంది.

## వైసిపికి షాక్

**మొదటిపేజీ తరువాయి**

మాగుంట కుటుంబానికి ప్రకాశం జిల్లా రాజకీయ జన్మనిచ్చిందన్నారు. మాగుంట కుటుంబం ప్రకాశం జిల్లాకు వచ్చి 33 సంవత్సరాలు గడిచాయన్నారు. 8 సార్లు పార్లమెంట్, 2 సార్లు అసెంబ్లీ, ఒకసారి ఎమ్మెల్సీకి పోటీ చేశామని, మాగుంట కుటుంబానికి అహం లేదు.. ఆత్మగౌరవం ఉందని.. గౌరవాన్ని నిలబెట్టుకోవాలని ప్రయత్నిస్తున్నామన్నారు. వైసీపీ అధిష్టానం ఒంగోలులో మాగుంటని దూరంపెట్టింది. ఒంగోలు పార్లమెంట్ వైసీపీ అభ్యర్థిగా చెవిరెడ్డి భాస్కర్ రెడ్డిని సీఎం జగన్ తెరపైకి తెచ్చారు. వైసీపీలో పరిణామాలపై మాగుంట శ్రీనివాసులు రెడ్డి అసంతృప్తిగా ఉన్నారు. ఈ క్రమంలో పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు ఈ రోజు ఆయన మీడియా సమావేశంలో ప్రకటించారు. మార్చి మొదటి వారంలో మాగుంట టీడీపీలో చేరనున్నట్లు సమాచారం.

## కెటిఆర్ క్షమాపణలు చెప్పాలి..

**మొదటిపేజీ తరువాయి**

కాళేశ్వరం ప్రాజెక్ట్ పేరుతో రాష్ట్ర ఖజానాని హరీష్ రావు ఖాళీ చేశారని కేటీఆర్ వ్యాఖ్యానించారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ప్రజలకు స్వేచ్ఛ లేకుండా చేశారని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ప్రజలకి విముక్తి లభించిందని పేర్కొన్నారు. ఆస్తుల చిట్టాని కేసీఆర్ కుటుంబం బయట పెట్టాలని కోరారు. ఇదిలావుండగా.. సీఎం రేవంత్ రెడ్డిని టార్గెట్ చేసుకొని కేటీఆర్ ఇటీవల సంచలన వ్యాఖ్యలు చేశారు. ఓ సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. సీఎం అభ్యర్థిగా రేవంత్ రెడ్డిని ముందే ప్రకటించి ఉంటే, కాంగ్రెస్ పార్టీకి కనీసం 30 సీట్లు కూడా వచ్చేవి కావని కుండబద్దలు కొట్టారు. అసలు రేవంత్ రెడ్డి ఒక ముఖ్యమంత్రిలా మాట్లాడడం లేదని, అతని పాత బుద్ధులన్నీ మెల్లగా బయటకు వస్తున్నాయని విమర్శించారు. తాము అధికారంలోకి వస్తామని స్వయంగా కాంగ్రెస్ వాళ్లే ఊహించలేకపోయారని ఎద్దేవా చేశారు. రైతు రుణమాఫీపై ప్రశ్నిస్తే రేవంత్ రెడ్డిలో రోషం పొడుచుకుని వస్తోందన్నారు. కాంగ్రెస్ వాళ్లు ఇటుకలతో కొడితే, తాము రాళ్లతో కొట్టే రోజులు దగ్గర్లోనే ఉన్నాయన్నారు. ఎన్నికల ముందు అడ్డగోలు హామీలిచ్చిన కాంగ్రెస్ నాయకులకు ఇప్పుడేం చేయాలో అర్థం కావడం లేదన్నారు. ఈ విధంగా వ్యాఖ్యలు చేయడంతో.. కేటీఆర్‌పై కాంగ్రెస్ నాయకులు మండిపడుతున్నారు. కేటీఆర్ క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేస్తున్నారు.

## సునీల్ భారతీ మిట్టల్‌కు అరుదైన గౌరవం

**మొదటిపేజీ తరువాయి**

బ్రిటన్ ప్రభుత్వం పలు రంగాల్లో విశేష సేవలు అందించిన విదేశీ పౌరులను అత్యున్నత పురస్కారాల్లో ఒకటైన నైట్ కమాండర్ ఆఫ్ మోస్ట్ ఎక్సలెంట్ ఆర్డర్ ఆఫ్ బ్రిటిష్ అంపైర్ అవార్డుతో గౌరవిస్తుంది. నైట్ హుడ్ అందుకోవడంపై సునీల్ మిట్టల్ మాట్లాడుతూ.. తనకు చాలా సంతోషంగా ఉందన్నారు. కింగ్ చార్లెస్3 నుంచి అత్యున్నత పురస్కారం అందుకోవడం తనకు దక్కిన గౌరవం అన్నారు. యూకే, భారత్ మధ్య ఎన్నో ఏళ్ల నుంచి గుడ్ రిలేషన్ ఉందన్నారు. భారత్, యూకే మధ్య ద్వైపాక్షిక వాణిజ్య సంబంధాలు మరింత బలోపేతం చేసేందుకు తన వంతు కృషి చేస్తానన్నారు. సునీల్ మిట్టల్ సేవలు గుర్తించిన భారత ప్రభుత్వం 2007లో పద్మభూషణ్ తో సత్కరించింది. 2008లో అసోసియేషన్ చైర్మన్ అవార్డు, 2006లో ఆసియా వ్యాపారవేత్త ఆఫ్ ది ఇయర్ ఫార్చ్యూన్ మ్యాగజైన్, టెలికాం పర్సన్ ఆఫ్ ది ఇయర్ వాయిస్ / డేటా మ్యాగజైన్ (ఇండియా), ఐకాన్ ఆఫ్ ది ఇయర్, ఫ్రాస్ట్ మరియు సుల్లివన్ ఆసియా పసిఫిక్ అవార్డులు అందుకున్నారు. 2005లో ఉత్తమ ఆసియా టెలికాం ఐకాన్ టెలికాం అవార్డు వరించింది. ది ఆసియన్ అవార్డ్స్ లో ఫిలాంత్రోపిస్ట్ ఆఫ్ ది ఇయర్ అవార్డును సునీల్ భారతీ మిట్టల్ అందుకున్నారు.

## భగవద్గీతపై నిరంతర ప్రచారం

**మొదటిపేజీ తరువాయి**

2023 సంవత్సరానికి గాను, ఇతర ప్రధాన సంప్రదాయ సంగీత విభాగంలో ఆయనకు ఈ 'అకాడమీ పురస్కారం' లభించింది. తాను అభ్యసించిన కర్ణాటక శాస్త్రీయ సంగీతంతో, భారత దేశపు ఆధ్యాత్మిక సారమైన భగవద్గీత లోని 700 శ్లోకాలలో ఘంటసాల స్వరపరచి పాడిన 108 శ్లోకాలను ఆయన గౌరవార్థం యథాతథంగా పాడడంతో పాటు, మిగిలిన 594 శ్లోకాలను స్వీయ సంగీతంలో, తెలుగు తాత్పర్య సహితంగా గానం చేసి, అత్యున్నత సాంకేతిక విలువలతో రికార్డు చేసి, 'భారతీయ గాయకుడి తొలి సంగీత భరిత సంపూర్ణ భగవద్గీత' గా శ్రీ శ్రీ శ్రీ విశ్వేశ తీర్థ స్వామి, డాఎ ఏ పి జె అబ్దుల్ కలాం చేతులమీదుగా విడుదల చేసి, అంతటి తో తన బాధ్యత తీరిపోయిందని భావించకుండా, స్వార్ధ రహిత ఉత్తమ సమాజ నిర్మాణం కోసం గీతా ప్రచారానికే తన జీవితాన్ని అంకితం చేసినందుకు గంగాధర శాస్త్రి కి ఈ అవార్డు దక్కింది. ఈ మహత్కార్యం చేసినందుకు గతంలో గంగాధర శాస్త్రిని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 'కళారత్న' (హంస) పురస్కారంతోను, మధ్యప్రదేశ్ లోని 'మహర్షి పాణిని యూనివర్సిటీ' 'గౌరవ డాక్టరేట్' తోను సత్కరించింది. కాగా ఇప్పుడీ అవార్డు ప్రకటించిన నేపథ్యంలో, 'గీత' పట్ల తన అంకిత భావాన్ని గత 16 సంవత్సరాలుగా గుర్తిస్తూ వచ్చిన కేంద్ర సాంస్కృతిక, పర్యాటక శాఖామంత్రి జి. కిషన్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని, అలాగే సంగీత నాటక అకాడమీ చైర్మన్ సంధ్య పురేచకు, జ్యూరీ సభ్యులకు, తెలంగాణ రాష్ట్ర సాంస్కృతిక శాఖకు గంగాధర శాస్త్రి కృతజ్ఞతలు తెలియజేసారు. ఇది తనకు తొలి జాతీయ అవార్డు అన్నారు. ఈ అవార్డు, పాట నేర్పిన తన తల్లి తండ్రులకు, 'గీతా గాన మార్గదర్శి' ఘంటసాలకు, గీతా సద్గురువులకు, శాస్త్రీయ సంగీతం నేర్పిన గురువులకు అంకితమన్నారు.

# హాట్ సీటుగా ఖమ్మం



**మొదటిపేజీ తరువాయి**

మొత్తంగా ఖమ్మం పార్లమెంట్ కోసం కాంగ్రెస్‌లో పోటీ ఎక్కువయ్యింది. తొలుత ఇక్కడి నుంచి సోనియాను బరిలోకి దింపాలని రాష్ట్ర కాంగ్రెస్ నిర్ణయించింది. ఈ మేరకు తీర్మానం కూడా చేసింది. అయితే అనూహ్యంగా సోనియా రాజ్యసబకు వెళ్లి పోయారు. కనుక ఆమె ఇక పోటీచేసే అవకాశం లేదు. ఒకవేళ ప్రియాంక ఓకే చెబితే ఇక పోటీ అన్నది ఉండదు. సుదీర్ఘకాలంగా కాంగ్రెస్ రాజకీయాల్లో ఉంటూ, సోనియా కుటుంబానికి వీరవిధేయుడిగా చెప్పుకునే వీహెచ్ కూడా ఖమ్మం సీటు కోసం పట్టుపడ్తున్నారు. తనకంటే అర్హతలెవరికి ఉన్నాయో చెప్పాలని ఆయన ప్రశ్నిస్తున్నారు. ఇక కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ జెట్టి కుసుమకుమార్ కూడా తాజాగా రేసులోకి వచ్చారు. హైదరాబాద్ సెంట్రిక్ గా పాలిటిక్స్ చేసే ఆయన, ఇటీవల ఖమ్మం డీసీసీ ఆఫీసులో ప్రెస్ మీట్ పెట్టి మరీ ఖమ్మం పార్లమెంట్ టికెట్ తనకివ్వాలని హైకమాండ్‌ను కోరారు. ఇక డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క భార్య నందిని, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సోదరుడు ప్రసాద్ రెడ్డి, మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తనయుడు యుగంధర్‌తో పాటు వ్యాపారవేత్త వీవీసీ రాజేంద్రప్రసాద్ కాంగ్రెస్ టికెట్ ఆశిస్తున్నారు. మాజీ కేంద్రమంత్రి రేణు కాచౌదరికి కాంగ్రెస్ ఇటీవల రాజ్యసభ సీటు కేటాయించడంతో ఆమె పోటీ నుంచి తప్పుకున్నారు. లేదంటే ఆమో కూడా రేసులో ఉండేవారే! మరోవైపు కామ్రేడ్లు కూడా ఖమ్మం సీటుపై కన్నేశారు. అసెంబ్లీ ఎన్నికల టైంలో కాంగ్రెస్ తో పొత్తు పెట్టుకొని, ఒక్క అసెంబ్లీ సీటుతో సరిపెట్టుకున్న సీపీఐ, ఇప్పుడు తమకొక పార్లమెంట్ సీటు కేటాయించాలనే డిమాండ్ పెట్టింది. రాష్ట్ర స్థాయిలో కాంగ్రెస్‌తో చర్చలు జరిపినప్పటికీ పొత్తులు, సీట్ల సర్దుబాటుపై నిర్ణయం హైకమాండ్‌దేనని ఇక్కడి లీడర్లు స్పష్టం చేయడంతో ఏఐసీసీ అధ్యక్షుడు ఖర్గేతో సీపీఐ జాతీయ నేతలు చర్చించినట్టు సమాచారం. రాష్ట్రంలో తమకు పట్టున్న ఐదు ఆప్షన్లను కామ్రేడ్లు ముందుకు తెస్తున్నారు. ఖమ్మం, వరంగల్, నల్గొండ, భువనగిరి, పెద్దపల్లి స్థానాల్లో ఏదో ఒకటి కేటాయించాలని కోరుతున్నారు. ఇటీవల కొత్తగూడెం అసెంబ్లీ సీటును గెల్చుకోవడంతో పాటు సంస్థాగతం గా బలంగా ఉన్న ఖమ్మం పార్లమెంట్? స్థానం వైపే సీపీఐ మొగ్గు చూపుతోంది. 2014 ఎన్నికల్లో కూడా కాంగ్రెస్‌తో సీపీఐ పొత్తు పెట్టుకోగా, ఖమ్మం సీటును సీపీఐకి ఇచ్చారు. ఆ పార్టీకి అప్పుడు రాష్ట్ర కార్యదర్శిగా ఉన్న కె.నారాయణ ఖమ్మం లోక్‌సభ సెగ్మెంట్ నుంచి పోటీ చేసి మూడో స్థానంలో నిలిచారు. మళ్లీ ఇప్పుడు తమకే కేటాయించాలని సీపీఐ కోరుతోంది. 2014 ఎన్నికల్లో వైసీపీకి సీపీఎం మద్దతివ్వగా, అప్పుడు వైసీపీ తరపున పోటీ చేసిన పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గెలిచారు. ఇప్పుడు ఆయన కాంగ్రెస్‌లో ఉండగా, సొంత తమ్ముడు ప్రసాద్ రెడ్డికి టికెట్ ఇప్పించుకునే ప్రయత్నాల్లో ఉన్నారు. మొత్తంగా ఇప్పుడు ఎవరి ప్రయత్నాల్లో వారు ఉన్నారు. హైకామండ్ ఎవరిని ఆదరిస్తుందో చూడాలి.

## ఔటర్ రింగ్ రోడ్డు టోల్ టెండర్లలో అవకతవకలు



**మొదటిపేజీ తరువాయి**

మాస్టర్ ప్లాన్ ` 2050కి అనుగుణంగా విజన్ డాక్యుమెంట్ రూపొందించాలని సూచించారు. ఔటర్ రింగ్ రోడ్డు లోపల ఉన్న ప్రాంతాలను ఓ యూనిట్ గా తీసుకుని అభివృద్ధికి ప్రణాళికలు రూపొందించాలని.. రీజనల్ రింగ్ రోడ్డు పరిధి లోపల ఉన్న ప్రాంతాన్ని హెచ్ఎండీఏ పరిధిలోకి తీసుకు రావాలని చెప్పారు. హైదరాబాద్ ఈస్ట్ ` వెస్ట్ అనే తారతమ్యాలు లేకుండా నగరంలోని అన్ని ప్రాంతాల్లో ఒకే విధంగా అభివృద్ధి జరిగేలా ప్రణాళికలు రూపొందించాలని నిర్దేశించారు. కాగా, తెలంగాణ అభివృద్ధికి మెగా మాస్టర్ ప్లాన్ తీసుకువస్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి గతంలో వెల్లడిరచారు. హైదరాబాద్ నగరం పెట్టుబడులకు అనువైన ప్రాంతమని.. ప్రపంచంతో పోటీ పడుతోందని చెప్పారు. హైదరాబాద్ శివారు ప్రాంతాల్లో రీజనల్ రింగ్ రోడ్డును త్వరలోనే తీసుకు వస్తామని పేర్కొన్నారు. రింగ్ రోడ్డు చుట్టూ మెట్రో రైల్ సదుపాయం కూడా కల్పిస్తామని అన్నారు. త్వరలో విజన్ ` 2050 దిశగా తాము ముందుకు వెళ్తున్నామని.. అర్బన్, రూరల్ తెలంగాణను అభివృద్ధి చేస్తామని స్పష్టం చేశారు. మహానగరాన్ని అర్బన్, సెమీ అర్బన్, రూరల్ ఇలా 3 భాగాలుగా అభివృద్ధిలో ముందుకు తీసుకెళ్తామని వివరించారు. అందుకు అనుగుణంగానే తాజాగా అధికారుల సమీక్షలో ఆదేశాలిచ్చారు.

# ఇస్రో లాంచ్‌ప్యాడ్‌కు మోడీ శంకుస్థాపన




చెన్నై : తమిళనాడులోని తూత్తుకుడి జిల్లా కులశేఖర పట్టణంలో ఇస్రో లాంచ్ ప్యాడ్ కు ప్రధాని నరేంద్ర మోదీ బుధవారంనాడు శంకుస్థాపన చేశారు. అయితే, అనూహ్యంగా ఈ శంకుస్థాపన కార్యక్రమం కోసం డీఎంకే ప్రభుత్వం ఇచ్చిన 'ఇస్రో' యాడ్ తీవ్ర దుమారం రేపింది. ప్రధాని మోదీ సహా, బీజేపీ నేతలు డీఎంకేను తప్పుపట్టగా, తూత్తుకుడి ఎంపీ కనిమొళి సొంత పార్టీని సమర్ధించారు. ఇస్రో సెకెండ్ ల్యాంచ్ ప్యాడ్ శంకుస్థాపన సందర్భంగా తమిళనాడు పశుసంవర్ధక శాఖ మంత్రి అనితా రాధాకృష్ణన్ స్థానిక పత్రికలకు ప్రకటన ఇచ్చారు. ఇందులో ప్రధానమంత్రి మోదీ, తమిళనాడు సీఎం స్టాలిన్, ఇతర డీఎంకే నేతలతో పాటు చైనా జాతీయ జెండాతో ఉన్న రాకెట్ కనిపించడంతో దుమారం రేగింది. దీనిపై బీజేపీ చీఫ్ అన్నామలై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. డీఎంకే నిబద్ధత, దేశ సౌరభౌమత్యం విస్మరణను ఇది తలపిస్తోందని, గత తప్పిదాలను కప్పిపుచ్చుకునేందుకు డీఎంకే ప్రయత్నిస్తోందని ఆరోపించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సైతం అధికార డీఎంకేపై నిప్పులు చెరిగారు. డీఎంకే పనిచేయకపోవడమే కాకుండా తప్పుడు క్రెడిట్ ఆపాదించుకుంటోందని, కేంద్రం పథకాలపై వాళ్ల స్టిక్కర్లు అంటించుకున్నారని, ఇస్రో లాంచ్‌ప్యాడ్‌పై చైనా స్టిక్కర్ అంటించి క్రెడిట్ వారికి ఆపాదిస్తున్నారని విమర్శించారు. అంతరిక్ష రంగంలో భారతదేశ ప్రగతిని అంగీకరించేందుకు వాళ్లు (డీఎంకే) సిద్ధంగా లేదన్నారు. అంతరిక్ష రంగంలో భారత విజయాలను ప్రపంచానికి చాటేందుకు ఇష్టపడటం లేదని, మన శాస్త్రవేత్తలను, మన అంతరిక్ష కేంద్రాన్ని కూడా విమర్శిస్తున్నారని తప్పుపట్టారు. వాళ్లు చేసిన తప్పదాలకు శిక్ష విధించే సరైన సమయం ఇదేనని అన్నారు. చైనా రాకెట్ యాడ్‌పై మోదీ వ్యాఖ్యలను డీఎంకే ఎంపీ కె.కనిమొళి తిప్పికొట్టారు. యాడ్ ఫోటోలో ఆర్ట్ వర్క్ చేసిన వ్యక్తి ఎవరో తనకు తెలిదని అన్నారు. చైనాను శత్రుదేశంగా భారత్ ప్రకటించినట్టు తాను అనుకోవడం లేదని చెప్పారు. 'మన ప్రధాని చైనా ప్రధానిని ఆహ్వానించాను. కలిసి మహాబలిపురం వెళ్లారు. నిజాన్ని ఒప్పుకోవడానికి మీరు (ప్రధాని) సిద్ధంగా లేనందునే సమస్యను తప్పుదారి పట్టించే ప్రయత్నాలు మీరు చేస్తున్నారు' అని కనిమొళి వ్యాఖ్యానించారు.

# హెచ్‌ఎండీఏలో విజిలెన్స్ సోదాలు

### హైరైజ్ అనుమతులపై కీలక ఫైళ్లు స్వాధీనం
### ఫైళ్లను సీజ్ చేసిన విజిలెన్స్ అధికారులు

హైదరాబాద్ :

హెచ్‌ఎండీఏలో విజిలెన్స్ సోదాలు కలకలం రేపుతున్నాయి. హెచ్‌ఎండీఏ కార్యాలయంలో బుధవారం ఉదయం నుంచి విజిలెన్స్ సోదాలు కొనసాగాయి. 50 మంది స్పెషల్ టీమ్‌తో సోదాలు చేపట్టారు. గత ప్రభుత్వంలో అనుమతి ఇచ్చిన ఫైల్స్‌ను విజిలెన్స్ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. మైత్రీవనం నాలుగో అంతస్తులో ఉన్న అన్ని ఫైల్స్‌ను విజిలెన్స్ సీజ్ చేసింది. అంతేకాకుండా.. స్వర్ణజయంతి కాంప్లెక్స్‌లోని ఏడో అంతస్తులో కూడా తనిఖీలు చేస్తున్నారు. అరెస్ట్ వారెంట్‌తో వెళ్లిన విజిలెన్స్ నిఘా టీం.. హెచ్ఎండీఏ ఇద్దరు డైరెక్టర్లు గతంలో అనుమతించిన ఫైల్స్‌పై ఆరా తీశారు. ఆన్‌లైన్ డేటా నుంచి చెరువులు మాయంపై ఆగ్రహం వ్యక్తం చేసిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి.. నాలుగు రోజుల క్రితమే దాడులు జరుగుతాయని జీహెచ్ఎంసీ, హెచ్ఎండీఏ అధికారులను ముందే హెచ్చరించారు. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో 3,500 చెరువుల డాటా ఆన్‌లైన్‌లో ఉండాలని ఆదేశాలు జారీ చేశారు. ఇప్పటికే చెరువుల పరిరక్షణకు సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని ఆదేశించడంతో అవినీతి, అక్రమాలకు పాల్పడ్డ అధికారులపై చర్యలకు రంగం సిద్ధమైంది. అక్రమ లే`అవుట్, బిల్డింగ్ అనుమతులపై దర్యాప్తు చేస్తున్నారు. హెచ్‌ఎండీఏలో కొన్ని రోజుల క్రితం ఏసీబీ కూడా దాడులు నిర్వహించింది. ఫైళ్లను పరిశీలించే క్రమంలో హెచ్‌ఎండీఏలోని ఘట్‌కేసర్, శంషాబాద్, శంకర్‌పల్లి జోన్‌లకు చెందిన ప్లానింగ్ అధికారులు, ఏపీఓలను తమ వద్దకు రప్పించి పలు అనుమతులపై ప్రశ్నల వర్షం కురిపించారు. ముఖ్యంగా 2018 నుంచి 2023 వరకు పని చేసిన హెచ్‌ఎండీఏ మాజీ డైరెక్టర్ శివ బాలకృష్ణ హయాంలో ఇచ్చిన హై రైజ్ భవనాల అనుమతులపై ఏసీబీ అధికారులు దృష్టి సారించారు. ఒకవైపు విజిలెన్స్ సోదాలు కొనసాగుతుండగానే.. మరోవైపు హెచ్‌ఎండీఏపై సీఎం రేవంత్‌రెడ్డి సమీక్ష నిర్వహించారు. అవినీతి వ్యవహారంపై సీఎం సీరియస్ అయ్యారు. పెద్ద ఎత్తున అక్రమాలు జరిగినట్లు గుర్తించారు. విజిలెన్స్ విచారణతో నిగ్గు తేల్చాలని నిర్ణయం తీసుకున్న సీఎం.. సమీక్షలో దాడులపై ఆరా తీశారు.

## నిరుద్యోగులను మోసం చేస్తున్న కాంగ్రెస్

**26వేల టీచర్ పోస్టులకు 5వేల భర్తీయేనా**

**మండిపడ్డ బిసి సంక్షేమ సంఘం అధ్యక్షుడు కృష్ణయ్య**

**హైదరాబాద్ :** కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే మాట మారుస్తూ నిరుద్యోగులను మోసం చేస్తుందని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్ కృష్ణయ్య ఆరోపించారు. మొత్తం 26 వేల టీచర్ పోస్టులు భర్తీ చేయాల్సి ఉండగా ఐదువేలు, పదివేల ఉద్యోగాలంటూ మోసపూరిత నాటకానికి తెరలేపుతున్నారని మండిపడ్డారు. బుధవారం విద్యానగర్‌లోని బీసీ భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. విద్యాశాఖలోని కొంత మంది అధికారుల మాటలు నమ్మి ప్రభుత్వం గుడ్డిగా ముందుకు వెళ్తుందని ఆరోపించారు. ప్రభుత్వం వెంటనే టెట్ నిర్వహించి, పూర్తి స్థాయిలో టీచర్ ఉద్యోగాలను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు.

# కేంద్రానికి లొంగిపోయిన జగన్

### రాష్ట్ర ప్రయోజనాలు తాకట్టు
### చంద్రబాబును తొంగదీసుకునే యత్నాలు
### దర్యాప్తు సంస్థలతో కేంద్రం దాడులు దారుణం
### సిపిఐ నేత నారాయణ ఘాటు విమర్శలు



**న్యూఢిల్లీ:**

ఏపీ ముఖ్యమంత్రి జగన్ ఎప్పుడో కేంద్రానికి లొంగిపోయాడని, కేంద్రం ఈడీ, సీబీఐ లాంటి సంస్థలను వాడి విపక్షాలపై దాడులు చేస్తూ ప్రజాస్వామ్యాన్ని ఖునీ చేస్తున్నారని సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ అన్నారు. ఢల్లీలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. 17 ఏ కత్తి పెట్టి చంద్రబాబును లొంగదీసుకోవలనే ప్రయత్నం చేస్తోందన్నారు. పిరికిపంద రాజకీయాలు చేసేవారు రాజకీయాల్లో ఉండటం సరికాదని, సొంత ప్రయోజనాలకోసం రాష్ట్ర ప్రయోజనాలను పణంగా పెట్టొద్దని ఆయన అన్నారు. జగన్ తన స్వార్థం కోసం రాష్ట్ర ప్రయోజనాలను తాకట్టు పెట్టారని, జగన్ తన తండ్రి పేరు చెడగొట్టేందుకే పుట్టాడన్నారు. ఎన్టీఆర్ తెలుగువారి ఆత్మగౌరవం కోసం పోరాటం చేశారని, విభజన హామీలు అమలు చేయకపోయినా.. బీజేపీ కాళ్ళు పట్టుకోవడం దారుణమని నారాయణ అన్నారు. స్వార్థం కోసం రాష్ట్ర ప్రయోజనాలను పణంగా పెట్టకండిని హితవు పలికారు. కేంద్ర బీజేపీ సర్కార్ అడ్మినిస్ట్రేషన్‌ను ఉపయోగించుకొని ప్రతిపక్షాలను భయభ్రాంతులకు గురిచేస్తుందని నారాయణ అన్నారు. లిక్కర్ స్కాం కేసులో అసలు నిందితులను వదిలి కేజీవ్రాల్ టీంను ఇబ్బందులు పెడుతున్నారని మండిపడ్డారు. రాముడు, కృష్ణున్ని అడ్డంపెట్టుకుని ఓట్లు దండుకునే ప్రయత్నం చేస్తున్నారని ఫైర్ అయ్యారు. ప్రజలకు మేలు చేసి ఉంటే ఇన్ని జిమ్మిక్కులు చేయాల్సిన అవసరం వచ్చేదికాదన్నారు. 'మోదీ సర్కార్ ఈడీ, సీబీఐ లాంటి సంస్థలను వాడి విపక్షాలపై దాడులు చేస్తూ ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తుంది. 17 ఏ కత్తి పెట్టి చంద్రబాబును లొంగదీసుకోవాలనే ప్రయత్నం చేస్తోందన్నారు. జగన్ ఎప్పుడో కేంద్రానికి లొంగిపోయాడు. రూ.45 వేల కోట్లు దోచి..11 కేసుల్లో నిందుతుడిగా ఉన్న ఆయనపై చర్యలు లేవు. పిరికిపందలు రాజకీయాల్లో ఉండటం సరికాదు, స్వార్థం కోసం రాష్ట్ర ప్రయోజనాలను పణంగా పెట్టొద్దు. జగన్ తన తండ్రి పేరు చెడగొట్టేందుకే పుట్టాడు. కాంగ్రెస్ సీపీఐ, సీపీఎం కలిసి బీజేపీ, చంద్రబాబు, జగన్ లకు వ్యతిరేకంగా పోరాడుతామని అన్నారు. దేవుళ్లను కలిసే మోదీ సమస్యల్లో ఉన్న ప్రజలను ఎందుకు కలవరు? విగ్రహాలు తెచ్చానని గొప్పలు చెప్పుకునే ప్రధాని.. లక్షల కోట్లు ఎగ్గొట్టి విదేశాలకు పారిపోయిన వాళ్లను ఎందుకు వెనక్కి తీసుకురాలేకపోతున్నాడో బీజేపీ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.

# తెలంగాణ వ్యాప్తంగా ఇంటర్ పరీక్షలు ప్రారంభం

### ఆదిలాబాద్‌లో ప్రమాదానికి గురైన విద్యార్థి
### నిముషం ఆలస్యం నిబంధనతో కొందరికి నిరాకరణ

**హైదరాబాద్ :**

తెలంగాణలో ఇంటర్ పరీక్షలు ప్రారంభమయ్యాయి. ప్రశాంతంగా పరీక్షలు ప్రారంభం అయ్యాయి. ఎక్కడా అవాంఛనీయ ఘటనలు జరగలేదు. అయితే ఆదిలాబాద్ జిల్లాలో బైక్‌పై వస్తున్న విద్యార్థి బస్సును ఢీకొని గాయపడ్డాడు. అతడిని ఆస్పత్రికి తరలించడంతో పరీక్ష రాయలేకపోయాడు. బుధవారం నుంచి మొదలైన పరీక్షలు మార్చి 19 వరకు జరగనున్నాయి. ఉదయమే పరీక్షా కేంద్రాలకు చేరుకున్న విద్యార్థులు నిర్ణీత సమయానికి పరీక్షలకు హాజరయ్యారు. వీరి కోసం ప్రత్యేక బస్సులు కూడా ఏర్పాటు చేశారు. నిమిషం ఆలస్యం అయినా ఎగ్జామ్ హాల్ లోకి అధికారులు అనుమతించలేదు. నిమిషం నిబంధన కారణంగా రాష్ట్ర వ్యాప్తంగా చాలా మంది విద్యార్థులు ఎగ్జామ్ సెంటర్ నుంచి వెనుదిరిగి వెళ్లిపోయారు. కుత్బుల్లాపూర్ గాంధీ నగర్ లోని కేమ్ బ్రిడ్జ్ కళాశాలలో ఇద్దరు విద్యార్థులు నాలుగు నిమిషాలు ఆలస్యంగా రావడంతో, కళాశాల యాజమాన్యం పరీక్షా కేంద్రాల లోపలికి అనుమతించ లేదు. సిద్దిపేట జిల్లా సిద్దిపేట ప్రభుత్వ బాలుర కళాశాలకు ఇంటర్ మొదటి సంవత్సర పరీక్షలకు ఇద్దరు విద్యార్థులు ఆలస్యంగా రావడంతో అధికారులు అనుమతించకపోవడంతో వెనుదిరి వెళ్లారు విద్యార్థులు. బైంసా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇద్దరు విద్యార్థులు ఆలస్యంగా రావడంతో ఎగ్జామ్ కు అధికారులు అనుమతించకపోవడంతో వెళ్లిపోయారు విద్యార్థులు. మొదటి, రెండో సంవత్సరాలకు కలిపి 9,80,978 మంది పరీక్ష రాయనున్నారు. మొదటి సంవత్సరంలో 4,78,718, రెండో సంవత్సరంలో 5,02,260 మంది హాజరు కానున్నారు. రాష్ట్రవ్యాప్తంగా 1,521 కేంద్రాలను అధికారులు ఏర్పాటు చేశారు. పరీక్షలను ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు నిర్వహించనున్నారు. నిమిషం ఆలస్యమైనా అనుమతించబోమని అధికారులు స్పష్టం చేశారు. ఎవరైనా కాపీ కొట్టినా.. ఒక వ్యక్తికి బదులు మరో వ్యక్తి పరీక్ష రాసినా క్రిమినల్ కేసు నమోదు చేయనున్నారు. పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమల్లో ఉండనుంది. విద్యార్థులు ఆయా కేంద్రాలకు చేరుకునేందుకు వీలుగా టీఎస్ఆర్టీసీ ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేసింది. ఇదిలావుంటే ఇంటర్ పరీక్షలకు వెళ్తున్న విద్యార్థి రోడ్డు ప్రమాదంలో గాయపడ్డాడు. ఈ ఘటన ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడ మండలంలో చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. నేరడిగొండ మండలం వడూర్ గ్రామానికి చెందిన విష్ణువర్ధన్ (17) ఇంటర్ ఫస్టియర్ చదువుతున్నాడు. పరీక్ష రాసేందుకు బుధవారం ఉదయం బైక్‌పై ఇచ్చోడకు బయల్దేరాడు. మార్గమధ్యంలో హైవేపై బస్సు నిలిపి ఉండటంతో వెనుక నుంచి బైక్ ఢీకొట్టింది. దీంతో విద్యార్థి తలకు బలమైన గాయమైంది. స్థానికులు 108కు సమాచారం ఇవ్వడంతో ఇచ్చోడ పీహెచ్‌సీనిక తరలించారు. అక్కడి నుంచి మెరుగైన వైద్యం కోసం ఆదిలాబాద్ రిమ్స్‌కు తరలించారు.



సంపాదకీయం

# ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేసుకోవాలి !

కేంద్రంలోని మోడీ ప్రభుత్వాన్ని విమర్శిస్తున్న ఆయా రాష్ట్రాల ప్రభుత్వాలు ఆర్థిక క్రమశిక్షణ పాటించడం లేదు. ప్రతిదానికి కేంద్రం సాయాం చేయాలని దేబురిస్తున్నాయి. అదేపనిగా అప్పులు చేస్తూ ప్రజలపై భారం మోపుతున్నాయి. తెలంగాణనే తీసుకుంటే 75వేల కోట్లు వడ్డీలు కట్టాల్సి వస్తోందని సిఎం రేవంత్ రెడ్డి తాజాగా చేసిన వ్యాఖ్యలు చూస్తే గత కెసిఆర్ ప్రభుత్వం చేసిన అప్పులు ఎంతగా పెరిగాయో గమనించవచ్చు. ప్రభుత్వ నిర్వహణ అంటే కేవలం అప్పులు చేసి, ప్రజలకు నగదు బదిలీ చేయడం అని జగన్ నిరూపించారు. రాష్ట్రాలన్నీ ఇలా దివాళా దిశగా ఉన్నాయి. ఎక్కడా అభివృద్ధి కన్నా ఓట్లు రాబట్టే పథకాలే సాగుతున్నాయి. ఇందుకు ఏ రాష్ట్రం కూడా మినహాయింపు కాదు. అభివృద్ధి పక్కకు పోయింది. తెలంగాణలో కాళేశ్వరంపై తప్పులు ఒప్పుకోకుండా బిఆర్ఎస్ ఎదురుదాడికి దిగుతోంది. ఏ పథకం తీసుకున్నా అవినీతి కనిపిస్తోంది. నోరుంది కదాని బిఆర్ఎస్ నేతలు చేస్తున్న విపరీత వ్యాఖ్యలు,ఆరోపణలు జుగుప్స కలిగిస్తున్నాయి. ఇకపోతే కేంద్రంలో మోడీ ద్వయం రాజ్యాంగ వ్యవస్థలను గుప్పిట్లో పెట్టుకుని చేస్తున్న విన్యాసం చూపరులకు విసుగు తెప్పిస్తోంది. అయితే మోడీని ప్రశ్నించే ముందు తమ రాష్ట్రాల్లో తాము ఎంత సచ్ఛీలంగా పాలన చేస్తున్నామో ఆయా రాష్ట్రాల్లో అధికారంలో ఉన్న పార్టీలు గమనించాలి. ప్రజలు చేస్తున్నవిమర్శలకు సమాధానం చెప్పాలి. అలాగని కేంద్రం అధికార దుర్వినియోగాన్ని తప్పు పట్టకుండా ఉండలేం. కేంద్రం చేస్తున్న దుర్వినియోగాన్ని, దుర్మార్గాలను ఎండగట్టాల్సిందే. ఇకపోతే ఆదానీ కుంభకోణాలపై, మోసాలపై చలనం లేని బిజెపి ప్రభుత్వం..సిసోడియా విషయంలో మాత్రం దూకుడు ప్రదర్శించింది. నిజానికి మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న తీరు కేవలం కక్షసాధింపు వ్యవహారంగా కనిపిస్తోంది. ఎంతమంది అవినీతికి పాల్పడ్డారో వారందరినీ ఒకే గాటన కట్టివుంటే బాగుండేది. రాజకీయ అవినీతిని, కార్పోరేట్ మోసాలను అరికట్టే విషయంలో ఎవరికీ అభ్యంతరం లేదు. కానీ మోడీ మాత్రం విమర్శలను పట్టించుకోవడం లేదు. ప్రజాస్వామ్యాన్ని పట్టించు కోవడం లేదు. రాజ్యాంగ వ్యవస్థలను గుప్పిట్లో పెట్టుకుని ఎంతకాలం ఇలా ముందుకు వెళతారన్నది చూడాలి. సిబిఐ, ఐటి, ఇడి దాడులపై వస్తున్న ఆరోపణలను పట్టించుకోవడం లేదు. ఆయా రాష్ట్రాల్లో చిచ్చు పెట్టి అధికారాన్ని చేజిక్కించు కుంటున్న తీరు కాంగ్రెస్ పాలనకన్నా దారుణంగా ఉంది. వ్యవస్థలను భ్రష్టు పట్టించిన ఘనత కాంగ్రెస్ దయితే..అంతకుమించిన దారుణాలను ఇప్పుడు మోడీ అనుసరిస్తున్నారు. ప్రజల సమస్యలను పక్కన పెట్టే ఇలాంటి చర్యలు సమర్థనీయం కాదు. ప్రజల సమస్యలను ప్రధానంగా పరిష్కరిస్తూనే...అవినీతి నేతలను బొక్కలో తోయాల్సిందే. రాజ్యాంగ సంస్థలు అందరి విషయంలో సమన్యాయంతో వ్యవహరించాల్సిన బాధ్యత వుంది. భారత ప్రజాస్వామ్యం పదికాలాలపాటు పటిష్టంగా నిలదొక్కుకోవాలంటే రాజ్యాంగ వ్యవస్థలు పటిష్టంగా పనిచేయాలి. నిష్పాక్షి కంగా నిర్ణయాలు తీసుకోవాలి. అధికారంలో ఉన్న సమయంలో అధికార పార్టీకి కొమ్ముకాసే విధంగా ఉండరాదు. ఇది ఒక్క కేంద్రం విషయంలో మాత్రమే జరగడం లేదు. రాష్ట్రాల్లో నూ ఇలాగే వ్యవస్థలను భ్రష్టు పట్టిస్తున్నారు. కేంద్రాన్ని విమర్శిస్తున్న ప్రాంతీయ పార్టీల నేతలు తాము అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో కూడా అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్నారు. కేంద్రంలో అధికారంలో ఏ పార్టీ ప్రభుత్వం ఉంటే అవి రాజకీయ జోక్యంతో రాజ్యాంగ సంస్థలను తమ గుప్పిట్లో పెట్టుకుంటు న్నాయి. అందుకే రాజ్యాంగ సంస్కరణలు రావాలని కొందరు మేధావులు కోరు కుంటున్నారు. ప్రధానంగా వివిధ దర్యాప్తు సంస్థలు, ఎన్నికల సంఘం,ప్రణాళికా సంఘం అంటే నీతి ఆయోగ్, యూనియన్ పబ్లిక్ సర్వీస్కమిషన్, కంప్ట్రోలర్ అండ్ ఆడిట్జనరల్ వంటి అనేక సంస్థలు జవాబు దారీగా ఉండేలా పటిష్ట రాజ్యాంగం అవసరం. దేశ సమాఖ్య విధానంలో సహకార స్ఫూర్తిని పెంపొందించాల్సిన కేంద్రం అందుకు భిన్నంగా వ్యవహరిస్తోంది. భారత రాజ్యాంగ సంస్థల పట్ల విశ్వసనీయత పెరగాలి. అవి తీసుకునే నిర్ణయాలు ఏకపక్షంగా ఉండకుండా చూసుకోవాలి. అందుకు దేశవ్యాప్తంగా చర్చచేయాలి. రాజ్యాంగాన్ని అడ్డం పెట్టుకుని స్వారీ చేసే పాలకుల తీరు మారాలి. ఇలాంటి పాలకులు వస్తారని బహుశా రాజ్యాంగ రచన చేసిన వారు ఊహించ ఉండరు. అందువల్ల వ్యవస్థలను బలోపేతం చేస్తూ..రాజకీయజోక్యం లేని పాలనా సంస్థలను రూపొందించుకోవాలి. కేంద్రంలో లేదా రాష్ట్రంలో అధికరాంలో ఉన్న పార్టీలు తమ అవసరాలకు వాటిని దుర్వినియోగం చేసే విధానాలకు చెక్ పెట్టాల్సిన అసవరం ఏర్పడింది. ప్రజలు అప్రమత్తంగా లేకుంటే పాలకులు స్వారీ చేస్తారని ప్రజలు గుర్తించాలి. ఇలా ప్రజలు నిద్రలో ఉన్నంత కాలం పాలకుల తమ విధానాలనే రుద్దుతారు. తాము చేసిందే కరెక్ట్ అని చెబుతారు. దీనిని అడ్డుకోవడం అన్నది ప్రజలు తమ కర్తవ్యంగా గుర్తించాలి. తాము అప్పగించిన అధికారం దుర్వినియోగం కాకుండా చూసుకోవాలి. ఎన్నికల వేళ ఇలాంటి అనర్థాలపై ప్రజలు చర్చించాలి. రాజ్యాంగ వ్యవస్థల పనితీరు, పాలకుల పనితీరు, అవినీతి పాలనలపై చర్చించాలి. ఎవరు అవినీతికి పాల్పడినా క్షమించరాదు. అందుకు అనుగుణంగా కార్యక్రమాలను ప్రజలే రచించాలి. మేధావులు కూడా మౌనంగా ఉండరాదు. రాజ్యాంగ పరిరక్షణతో పాలకుల అవినీతి, అక్రమాలపై మేధావులు గొంతెత్తాలి. నిరంతరం ప్రజలను జాగరూకత పర్చాలి. సెమినార్లు నిర్వహించాలి. చర్చాగోష్టులు చేయాలి. పాలకుల అవినీతి, అక్రమాలపై గొంతెత్తి నిలదీయాలి. అప్పుడే దేశంలో ప్రజాస్వామ్యం బలపడగలదు.

# భారత దేశ తొలి సంకీర్ణ ప్రభుత్వ సారథి మొరార్జీ దేశాయ్



15 ఆగష్టు 1947న దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించి స్వతంత్ర భారత ప్రప్రథమ ప్రధానమంత్రిగా పండిట్ జవహర్లాల్ నెహ్రూ బాధ్యతలు చేపట్టిన నాటి నుండి ప్రస్తుత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ వరకు 14 మంది ఈ పీఠాన్ని అధిరోహించారు. అయితే 24 మార్చ్ 1977 నుండి 28 జూలై 1979 వరకు 2 సంవత్సరాల 126 రోజులు దేశ నాల్గవ ప్రధానమంత్రిగా కొనసాగిన మొరార్జీ దేశాయికి మాత్రం ఒక ప్రత్యేకత ఉంది. దేశ స్వాతంత్ర్యం తరువాత దాదాపు మూడు దశాబ్దాల పాటు ఏకచ్ఛత్రాధిపత్యంగా పాలన కొనసాగించిన కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాన్ని గద్దె దింపి తొలి కాంగ్రెసేతర ప్రధానమంత్రిగా బాధ్యతలు చేపట్టారు ఆయన. అంతే కాదు అత్యధిక వయసులో (81 సంవత్సరాలు) ఆ పీఠాన్ని అధిరోహించిన తొలి వ్యక్తి కూడా ఆయనే. మరో విశేషమేమిటంటే అందరి లాగా కాకుండా ఆయన జయంతి మాత్రం నాలుగు సంవత్సరాలకు ఒకసారి ఫిబ్రవరి 29న వస్తుంది. ఆయన ఫిబ్రవరి 29, 1896న (లీపు సంవత్సరం) ప్రస్తుతం గుజరాత్‌లోని బల్సర్ జిల్లాలోని భడేలీ గ్రామంలో జన్మించారు.

**బాల్యం మరియు విద్యాభ్యాసం:**

ఒక సాధారణ గ్రామ ఉపాధ్యాయుడు రంఛోడ్ జి దేశాయి కుమారుడైన మొరార్జీ దేశాయి ప్రాథమిక విద్య ది కుండ్లా స్కూల్, (ఇప్పుడు జె వి మోడీ స్కూల్) సావర్ కుండ్లాలో, హై స్కూల్ విద్య, బాయి ఆవా బాయి, వల్సాడ్ లో ఆ తరువాత బొంబాయి విశ్వవిద్యాలయంలో కొనసాగింది. 15వ యేట మెట్రిక్యులేషన్ చదువుతుండగా తండ్రి మృతి చెందడంతో, ఆయన కుటుంబ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూనే 1911లో గజ్రాబెన్ ను పెళ్ళి చేసుకున్నారు. ప్రతిభ ఆధారంగా బొంబాయి లోని విల్సన్ కాలేజ్ లో సైన్స్ చదివేందుకు భావ్ నగర్ మహారాజ వారినుండి స్కాలర్షిప్ అందుకున్నాడు. గోకుల్ దాస్ తేజ్ పాల్ బోర్డింగ్ హౌస్ లో ఉచిత వసతి మరియు భోజన సదుపాయం పొందే ఆయన తన స్కాలర్షిప్ తో పాటు ట్యూషన్స్ చెప్పడం ద్వారా సమకూరే డబ్బును కూడా తల్లికి పంపేవారు. 1917లో పట్టభద్రుడైన తరువాత 1918లో బొంబాయి ప్రొవిన్షియల్ సివిల్ సర్వీసెస్ లో చేరి అహ్మదాబాద్ డిప్యూటి కలెక్టర్ గా నియమితులయ్యారు.

**స్వాతంత్రోద్యమంలో పాత్ర:**

మే 1930లో గోద్రా డిప్యూటి కలెక్టర్ పదవికి రాజీనామా చేసి మహాత్మా గాంధీ నేతృత్వంలోని స్వాతంత్రోద్యమంలో పాల్గొని దాదాపు 10 సంవత్సరాలు బ్రిటిష్ జైళ్లలో గడిపారు. గాంధీ సిద్ధాంతాలతో ప్రభావితుడై భారత జాతీయ కాంగ్రెస్ కార్యకలాపాలలో పాల్గొంటూ 1931లో గుజరాత్ ప్రోవిన్షియల్ కాంగ్రెస్ కమిటీ కార్యదర్శిగా ఆ తరువాత అఖిల భారత కాంగ్రెస్ కమిటీకి ఎంపికయ్యారు. 1937లో బొంబాయి శాసన సభకు ఎన్నికై రెవెన్యూ, వ్యవసాయం, అడవులు మరియు సహకార శాఖా మంత్రిగా బాధ్యతలు చేపట్టి 1939లో "శాసనోల్లంఘన" (%జఱఙజఱశ్రీ ణఱంశీవఎసఱవఱఅషవ%) ఉద్యమంలో చేరేందుకు పదవిని త్యజించారు. 1942 క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొన్నందుకు దాదాపు మూడేళ్ళ జైలు శిక్ష అనుభవించి, 1946 నుండి 1956 వరకు బొంబాయి శాసన సభ సభ్యునిగానే కాక 1946 నుండి 1952 వరకు హోం, రెవెన్యూ మంత్రిగా మరియు 1952 నుండి 1956 వరకు బొంబాయి ముఖ్యమంత్రిగా కొనసాగిన ఆయన పరిపాలనా నైపుణ్యంతో పాటు కఠినమైన నిర్ణయాలు తీసుకునే వ్యక్తిగా కూడా పేరు పొందారు. పేదలు, అణగారిన వర్గాల ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడనంత వరకు సామ్యవాదానికి తగిన అర్థం ఉండదని భావించే ఆయన రైతులు, కౌలుదారుల కష్టాలు తొలగించే అనేక అభ్యుదయ చట్టాలను రూపొందించి ఈ విషయంలో యావత్ దేశానికి ఆదర్శంగా నిలిచారు. దేశం లోని అనేక కులాలు మరియు తెగలను పుట్టుకతోనే నేరస్థులుగా పరిగణించి, వారి రోజువారీ కదలికలపై ఆంక్షలు విధించే "క్రిమినల్ ట్రైబ్స్" చట్టాన్ని రద్దు చేయడంలో కూడా కీలక పాత్ర పోషించారు.

**అత్యధిక సార్లు కేంద్ర బడ్జెట్ ప్రవేశపెట్టిన ఆర్థిక మంత్రి:**

భారతదేశ చరిత్రలో 1959 నుండి 1970 వరకు అత్యధికంగా పది (ఎనిమిది పూర్తి మరియు రెండు మధ్యంతర) కేంద్ర బడ్జెట్లను సమర్పించి రికార్డు సృష్టించారు. ఆయన వరుసగా ఆరు బడ్జెట్లను (ఐదు పూర్తి మరియు ఒక మధ్యంతర) సమర్పించిన తొలి ఆర్థిక మంత్రి కాగా ఫిబ్రవరి 1, 2024న కేంద్ర మధ్యంతర బడ్జెట్ ను ప్రవేశ పెట్టి ఆ ఘనత సాధించిన రెండవ ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్. ఆయన ఆర్థిక క్రమశిక్షణ, వాణిజ్య విధానాల సరళీకరణ, స్వావలంబనను ప్రోత్సహించే అంశాలపై దృష్టి సారించే వారని గుర్తింపు పొందారు. రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణ తరువాత 1956 నవంబర్ 14న ఆయన కేంద్ర మంత్రివర్గంలో వాణిజ్య, పరిశ్రమల శాఖను, 1958 మార్చి 22న ఆర్థిక మంత్రిత్వ శాఖలను చేపట్టారు. రక్షణ, అభివృద్ధి అవసరాలకు ప్రాధాన్యతనిస్తూ భారీ ఆదాయాన్ని సమకూర్చడంతో పాటు వృధా వ్యయాన్ని తగ్గించి, పాలనలో పొదుపును ప్రోత్సహించారు. ద్రవ్య లోటును కనిష్ట స్థాయిలో ఉంచేందుకు కృషి చేయడంతో పాటు సంపన్నవర్గాల విలాసాలపై ఆంక్షలు కొనసాగించారు. నిష్పక్ష, స్వతంత్ర సివిల్ సర్వీసెస్ వ్యవస్థ దేశాభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తుందని విశ్వసించిన ఆయన అడ్మినిస్ట్రేటివ్ రిఫార్మ్స్ కమీషన్ ఛైర్మన్‌గా, పరిపాలనా వ్యవస్థ పునర్నిర్మాణానికి విలువైన సూచనలు మరియు సంస్కరణలను రూపొందించారు. 1967లో ఆయన ఇందిరాగాంధీ మంత్రివర్గంలో ఉప ప్రధాని పదవితో పాటు ఆర్థిక మంత్రిత్వ శాఖను చేపట్టినప్పటికీ, 1969 జులైలో ఆమె ఆయనను ఆర్థిక శాఖ నుండి తప్పించారు. శాఖలను మార్చే విచక్షణాధికారం ప్రధానమంత్రికి ఉన్నప్పటికీ, తనను సంప్రదించాలన్న కనీస మర్యాదను పాటించకుండా తన ఆత్మ గౌరవానికి భంగం కలిగించారన్న అభిప్రాయంతో ఉప ప్రధాని పదవికి రాజీనామా చేశారు. 12 జూన్ 1975న అలహాబాద్ హై కోర్టు ప్రధానమంత్రి ఇందిరా గాంధి లోక్ సభ ఎన్నిక చెల్లదంటూ తీర్పు ఇవ్వడంతో 25 జూన్ 1975న ఆమె దేశంలో ఎమర్జెన్సీ విధించి మరుసటి రోజు ఇతర నాయకులతో పాటు ఆయనను ఏకాంతవాసంలో నిర్బంధించి, 18 జనవరి 1977 న లోక్ సభ కు ఎన్నికలు ప్రకటించే కొన్ని రోజుల ముందు విడుదల చేసారు.

**ప్రధానమంత్రిగా:**

1977 జనవరిలో ఇందిరా గాంధీ లోక్ సభ రద్దు చేసి ఎన్నికలు ప్రకటించి, నిర్బంధంలో ఉన్న నాయకులందరినీ విడుదల చేయడంతో, లోక్ నాయక్ జయప్రకాశ్ నారాయణ్ నేతృత్వంలో భారతీయ జనసంఘ్, భారతీయ లోక్ దళ్, కాంగ్రెస్ (ఆర్గనైజేషన్) సభ్యులతో కలిసి జనతా పార్టీ ఏర్పాటయ్యింది. ఇందిరా గాంధీ నియంతృత్వ పోకడలు మరియు ఎమర్జెన్సీ కాలంలో అనుభవించిన కష్టాలతో విసిగి వేసారిన ప్రజలు జనతా పార్టీకి దేశవ్యాప్తంగా బ్రహ్మరథం పట్టి ప్రభుత్వ ఏర్పాటుకు మార్గం సుగమం చేసారు. మార్చ్ 1977 లో 6వ లోక్ సభకు జరిగిన ఎన్నికలలో జనతా పార్టీకి అద్భుతమైన విజయం సాధించిపెట్టడంలో కీలక పాత్ర పోషించిన మొరార్జీ గుజరాత్ లోని సూరత్ లోక్ సభ నియోజకవర్గం నుండి విజయం సాధించి జనతా పార్టీ లెజిస్లేచర్ పార్టీ అధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నిక కాబడి 24 మార్చ్ 1977 న భారత నాల్గవ మరియు తొలి కాంగ్రెసేతర ప్రధానమంత్రిగా బాధ్యతలు స్వీకరించారు. ఆయన పదవీ కాలంలోనే చౌదరి చరణ్ సింగ్ మరియు బాబూ జగ్జీవన్ రాం ఇద్దరు ఉప ప్రధానులుగా ఉన్నారు. నెహ్రూ మరణానంతరం ప్రధానమంత్రిగా బాధ్యతలు చేపట్టిన లాల్ బహదూర్ శాస్త్రి 18 నెలల పాటు పదవిలో కొనసాగి 1966లో ఊహించని విధంగా తాష్కెంట్ లో మరణించిన తరువాత మొరార్జీ దేశాయ్ అగ్రస్థానంలో ఉన్న నాయకునిగా ప్రధాని రేసులో ఉన్నప్పటికీ నెహ్రూ కుమార్తె ఇందిరా గాంధీ ఆ పీఠం దక్కించుకున్నారు.

**జనతా పార్టీలో చీలిక:**

మొరార్జీ దేశాయి నేతృత్వంలోని ప్రభుత్వం అంతకు ముందు ప్రభుత్వాలు చేపట్టిన ఎన్నో రాజ్యాంగ సవరణలను రద్దు చేయడమే కాక మున్ముందు వచ్చే ప్రభుత్వాలు ఎమర్జెన్సీ విధించడానికి అవకాశాలు తక్కువగా ఉండేలా సవరణలు చేపట్టారు. దురదృష్టవశాత్తూ జనతా పార్టీ కూటమి సభ్యుల మధ్య వ్యక్తిగత పట్టింపులు, భేషజాల కారణంగా ఆశించిన స్థాయిలో సుస్థిర పాలన అందించలేకపోయింది. జనతా పార్టీ పై కూటమి లోని ఏ ఒక్క నాయకునికి పూర్తి పట్టు లేకుండా పోవడంతో ఆయనను పదవీచ్యుతుడిని చేయడానికి లోపాయకారీగా ప్రయత్నాలు మొదలయ్యాయి. దీనికి తోడు ఎమర్జెన్సీ కాలంలో ఇందిరా గాంధీ మరియు ఇతర ముఖ్య నాయకులు చేపట్టిన నిర్ణయాలపై చేపట్టిన విచారణ విషయమై కూడా కూటమి సభ్యుల మధ్య విభేదాలు పొడసూపాయి. ఈ నేపథ్యంలో 1979లో రాజ్ నారాయణ్ మరియు చౌదరి చరణ్ సింగ్ జనతా పార్టీకి మద్దతు ఉపసంహరించడంతో మొరార్జీ దేశాయ్ తన పదవికి రాజీనామా చేసారు. 1980 సాధారణ ఎన్నికల సందర్భంగా ఆయన ప్రచారం చేసినప్పటికీ ఎన్నికలలో పోటీ చేయలేదు. రాజకేయాల నుండి వైదొలిగిన తరువాత బొంబాయిలో స్థిరపడిన ఆయన 10 ఏప్రిల్ 1995న 99వ యేట మరణించారు.

**దౌత్య సంబంధాలు:**

1962 యుద్ధం తరువాత మొదటిసారిగా మొరార్జీ దేశాయి చైనా తో సాధారణ సుహృద్భావ సంబంధాలకు తెరలేపారు. అంతే కాకుండా ఆయన నాటి పాకిస్తాన్ మిలటరీ అధ్యక్షుడు జనరల్ జియా ఉల్ హఖ్ తో కూడా స్నేహపూర్వక సంబంధాలను కొనసాగించారు. సాధారణంగా శాంతికాముక వైఖరి పట్ల మొగ్గు చూపే ఆయన అమెరికా ప్రతిపాదించిన అణుపరీక్షలు చేపట్టబోమనే ఒప్పందం పై సంతకం చేయడానికి నిరాకరించారు. ఈ విషయంలో భారత్ తన సమ్మతి తెలియచేయకపోతే దేశంలోని విద్యుత్ కేంద్రాలకు యురేనియం సరఫరాను నిలిపేస్తామని అమెరికా బెదిరించినప్పటికీ ఆయన ఏమాత్రం వెనుకంజ వేయలేదు. భారతదేశ గూఢచార సంస్థ - "రీసెర్చ్ అండ్ అనాలసిస్ వింగ్" (%=ూఔ%) ఇందిరా గాంధీకి వ్యక్తిగత భద్రతా సిబ్బందిగా వ్యవహరిస్తుందన్న అభిప్రాయంతో తాను అధికారంలోకి వచ్చిన తరువాత ఆ సంస్థకు నిధులు ఇవ్వకుండా, కార్యకలాపాలను కట్టడి చేసి దాని ఉనికిని విచ్ఛిన్నం చేసారన్న అపవాదు ఆయనపై ఉంది.

**పురస్కారాలు:**

భారత్ మరియు పాకిస్తాన్ ల నుండి అత్యున్నత పౌర పురస్కారాలను అందుకున్న ఏకైక భారతీయుడు మొరార్జీ దేశాయ్. ఆయన 1990లో పాకిస్తాన్ అత్యున్నత పౌర పురస్కారం "నిషాన్-ఎ-పాకిస్తాన్" ను మరియు 1991లో భారత దేశ అత్యున్నత పౌర పురస్కారం "భారతరత్న" ను అందుకున్నారు. అనేక ప్రముఖ విశ్వవిద్యాలయాలు మరియు సంస్థలు అతనికి గౌరవ డిగ్రీలను ప్రదానం చేసాయి. సుదీర్ఘకాలం పాటు ఆయన గుజరాత్ విద్యాపీఠం కులపతి ఛాన్సలర్‌గానే కాక అనేక ఇతర సామాజిక, సాంస్కృతిక మరియు విద్యా సంస్థల అధ్యక్షుడిగా కూడా సేవలందించారు.



**-యేచన్ చంద్ర శేఖర్, మాజీ రాష్ట్ర కార్యదర్శి
ది భారత్ స్కౌట్స్ గైడ్స్,
తెలంగాణ, హైదరాబాద్
8885050822**

# డబ్ల్యూటీఓ నుంచి భారత్ వైదొలగాలి



నేడు ఐరోపాలో అనేక దేశాల రైతులు విభిన్న రూపాలలో ప్రతిఘటనా పోరాటాలు నిర్వహిస్తున్నారు. ప్రపంచ వాణిజ్య సంస్థ ( డబ్ల్యూ.టీ.ఓ ) ధనిక దేశాలకు కొమ్ము కాస్తూ కార్పొరేట్ల వాణిజ్య ప్రయోజనాలను పెద్దపీట వేస్తున్న తరుణంలో ముఖ్యంగా భారతదేశంలో గత కొన్ని సంవత్సరాలుగా పంటలకు కనీస మద్దతు ధరకు (ఎం.ఎస్.పి) చట్టబద్ధత కల్పించడంతో పాటు తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం రైతాంగం ప్రాణాలు పణంగా పెట్టి ఉద్యమిస్తూనే ఉంది. స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాలు రైతుల ప్రయోజనాలను హరించే విధంగా ఉండడం గమనార్హం. వ్యవసాయ సబ్సిడీలకు సంబంధించి 2008 లో ఏర్పడిన ప్రతిష్ఠంభన నేటికినీ కొనసాగుతుండడం గమనార్హం. గతంలో కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలుకు నోచుకోకపోవడంతో ముఖ్యంగా మరోసారి గత రెండు వారాలుగా పంజాబ్ - హర్యానా సరిహద్దుల్లోని రైతులు నిరవధిక ఆందోళనలు కొనసాగిస్తూనే ఉన్నారు. పంట ధరల గ్యారెంటీలపై పరిమితులు విధించడం తద్వారా రైతుల సంక్షేమం మరియు పురోగతికి అడ్డుగా ఉన్న 'ప్రపంచ వాణిజ్య సంస్థ (డబ్ల్యూ.టీ.ఓ) ఒప్పందాల నుంచి భారతదేశం వైదొలగాలి ( క్విట్ డబ్ల్యూ.టి.ఓ )'.అని రైతులు ప్రధానంగా పోరాటాలు నిర్వహిస్తూనే ఉన్నారు. ప్రపంచ వాణిజ్య సంస్థ (డబ్ల్యూ.టీ. ఓ ) 13 వ మంత్రిత్వ స్థాయి సమావేశాలు అబూదాబి ( యు. ఏ. ఇ) లో ఈ నెల 26 నాడు ప్రారంభమై 29 వరకు కొనసాగనున్నాయి. ఈ సమావేశాలు ప్రారంభమైన 26 వ తేదీని 'క్విట్ డబ్ల్యూ.టీ.ఓ డే' గాను సంయుక్త కిసాన్ మోర్చా (ఎస్.కె.ఎం) ప్రకటించడం గమనార్హం. ఈ సంయుక్త కిసాన్ మోర్చా (ఎస్.కె.ఎం) పిలుపు మేరకు రైతులు ఈ నెల 26 నాడు దేశవ్యాప్తంగా జాతీయ రహదారులపై ట్రాక్టర్ పరేడ్లు నిర్వహించి డబ్ల్యూ.టీ.ఓ దిష్టి బొమ్మలను దహనం చేశారు. ముఖ్యంగా పంజాబ్ సరిహద్దులోని గ్రామాలలో మరియు శంభు మరియు ఖనౌరి వద్ద రైతులు తమ ట్రాక్టర్ ర్యాలీలను నిర్వహించారు. డబ్ల్యూ.టీ.ఓ దిష్టి బొమ్మతో పాటు కేంద్ర మరియు హర్యానా ప్రభుత్వాల దిష్టిబొమ్మలకు శవయాత్రని నిర్వహించి ప్రధాన రోడ్ల కూడళ్లలో దహనం చేసి 'క్విట్ డబ్ల్యూ.టీ.ఓ' డిమాండ్ తో పెద్ద ఎత్తున నిరసనలు చేయడం చారిత్రక పోరాటంగా నిలిచింది. ప్రభుత్వం ఒకపక్క వ్యవసాయరంగంలో బడా కంపెనీలను ప్రోత్సహిస్తూనే మరోపక్క రైతు వ్యతిరేక విధానాలను అనుసరిస్తూ ధనిక దోపిడీదారుల లాభార్జన కోసం కపట నాటకాలు ఆడదాన్ని రైతాంగం ఏమాత్రం క్షమించదు. వ్యవసాయ రంగాన్ని బహుళజాతి కంపెనీలకు తాకట్టు పెడుతూ దేశంలోని బడా కార్పొరేట్లకు అప్పగించే దిశగా కేంద్ర ప్రభుత్వం కుటిల పన్నాగాలకు పాల్పడడంలో అత్యుత్సాహాన్ని ప్రదర్శించడం అర్థరహితం. దేశంలో వ్యవసాయ రంగానికి మరియు ప్రజా పంపిణీ వ్యవస్థకు సబ్సిడీలు తగ్గించటం మరియు విదేశీ వ్యవసాయ ఉత్పత్తుల దిగుమతుల సుంకాలను తగ్గించడం మొదలైన విషమ షరతులు వ్యవసాయ రంగాన్ని తిరోగమన దిశలో పయనింపజేస్తాయి అని చెప్పడంలో ఏమాత్రం సందేహం లేదు.

భారత దేశ ప్రజల అవసరాలకు తగిన వ్యవసాయ ఉత్పత్తుల పండించకుండా పశ్చిమ దేశాలు అడ్డుకుంటున్న పశ్చిమ దేశాలు అడ్డుకుంటున్నాయి అనే విమర్శలు తరచుగా వినిపిస్తున్నాయి. సంపన్న దేశాలు 'అభివృద్ధి చెందుతున్న దేశాలకు వ్యవసాయ సబ్సిడీలు తగ్గించాలి' అని గగ్గోలు పెట్టడం ఏమాత్రం సహేతుకం కాదు. నిజానికి వ్యవసాయ రంగంలో సబ్సిడీలు తగ్గించడం మూలంగా ఆయా శ్రామిక ప్రజల జీవితాలు మరింత దుర్భర స్థితులలోకి నెట్టివేయబడడం విచారకరం. కేంద్ర బడ్జెట్‌లోను ప్రజా పంపిణీ వ్యవస్థకు సగం కేటాయింపులు తగ్గించడం మూలంగా వ్యవసాయ రంగం మరింత సంక్షోభంలోకి పడిపోయే ప్రమాదం పొంచి ఉంది.అబుదాబిలో జరుగుతున్న డబ్ల్యూ.టీ.ఓ సదస్సులో భారత ప్రభుత్వం సంపన్న దేశాల షరతులను అంగీకరించకపోవడమే మంచిది. కాని భారత ప్రభుత్వం సంపన్న దేశాల ఒత్తిళ్లకు తలొగ్గి వారి షరతులను శిరసావహించేందుకు సిద్ధపడడం విచారకరం. ప్రపంచ వాణిజ్య సంస్థ సమావేశంలో సంపన్న దేశాలు తెచ్చే ఒత్తిళ్లకు భారతదేశం తలొగ్గకుండా డబ్ల్యూ.టీ.ఓ ఒప్పందాల నుండి వ్యవసాయ రంగాన్ని బయటకు తీసుకువచ్చే విధంగా వ్యవహరించాల్సిన అవసరం ఉంది. దేశంలోని సంపన్న దేశాల అధినేతలు మరియు కార్పొరేట్ శక్తులు కలిసి అంతిమంగా భారతదేశం లాంటి అభివృద్ధి చెందుతున్న దేశాల వ్యవసాయ రంగాలను సర్వనాశనం చేయనుండడాన్ని తీవ్రంగా ప్రతిఘటించాల్సిన అవసరం ఉంది. అలా ప్రతిఘటించని పక్షంలో ప్రపంచ వాణిజ్య సంస్థ ( డబ్ల్యూ.టీ.ఓ ) తో భారతదేశం చేసుకోనున్న ఒప్పందాల వల్ల వ్యవసాయ రంగం తీవ్ర సంక్షోభంలోకి నెట్టివేయబడడం ఖాయం అని చెప్పవచ్చు. అందువల్ల ఆయా అభివృద్ధి చెందుతున్న దేశాలు ఐక్యంగా వ్యవసాయ రంగాన్ని సర్వనాశనం చేసే డబ్ల్యూ.టీ.ఓ విషమ షరతులను ఐక్యంగా త్రిప్పికొట్టాలి. అంతిమంగా రైతాంగాన్ని దెబ్బతీసే ప్రపంచ వాణిజ్య సంస్థ ( డబ్ల్యూ.టీ.ఓ) నుండి భారతదేశం వైదొలగి వ్యవసాయ రంగాన్ని పరిరక్షించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

**-జె.జె.సి.పి. బాబూరావు
రీసెర్చ్ స్కాలర్
సెల్: 94933 19690**

బొగ్గు గని కార్మికుల

# పీఎఫ్ వడ్డీ రేటు పెంచాలి



బొగ్గు పరిశ్రమలో పనిచేస్తున్న 4 లక్షల మంది కార్మికుల కోల్ మైన్స్ ప్రావిడెంట్ సంస్థ ట్రస్ట్ బోర్డ్ 180వ బోర్డ్ సమావేశం ఫిబ్రవరి 22న న్యూఢిల్లీ లో జరిగింది.ఈ సమావేశంలో 2023-24 ఆర్థిక సంవత్సరానికి సీఎంపిఎఫ్ సభ్యులకు 7.6 శాతం వడ్డీ రేటు ఇవ్వాలని ప్రతిపాదనపై అంగీకరించబడింది, దీని ఆమోదం కోసం ఆర్థిక మంత్రిత్వ శాఖకు పంపబడుతుంది.అంటే గత సంవత్సరం బొగ్గు కార్మికుల కోసం సీఎంపిఫ్ బోర్డ్ ఆఫ్ ట్రస్టీ 2022-23 ఆర్థిక సంవత్సరానికి నిర్ణయించిన 7.6 శాతం వడ్డీ రేటును కొనసాగిస్తూ, ఈసారి కూడా అంతే రేటు 7.6 శాతంగా నిర్ణయించారు.దీని వలన బొగ్గు పరిశ్రమలో పనిచేస్తున్న లక్షలాది కార్మికులకు పెద్ద దెబ్బ, ఎందుకంటే ప్రభుత్వ, ప్రభుత్వేతర సంస్థల ఇపీఎఫ్ఓ 35వ సమావేశంలో 2023 ఆర్థిక సంవత్సరానికి తన 6 కోట్ల మంది సభ్యులకు 8.25 శాతం వడ్డీ రేటును సిఫార్సు చేసింది. అంటే, బొగ్గు కార్మికులకు 7.6 శాతం వడ్డీ రేటు కంటే . బొగ్గు కార్మికుల పట్ల ప్రభుత్వం,బొగ్గు యాజమాన్యాలు చిన్న చూపు చూస్తున్నాయి..కోల్ మైన్స్ ప్రావిడెంట్ ఫండ్‌ను బలోపేతం చేయడానికి గత కొన్నేళ్లుగా,కోల్ మైన్స్ ప్రావిడెంట్ ఫండ్ ట్రస్టీల బోర్డు కేవలం లాభాల కోసం దివాన్ హౌజింగ్ ఫైనాన్స్ కంపెనీలో 726.67 కోట్ల రూపాయలను స్వల్పకాలిక డిబెంచర్ల రూపంలో పెట్టుబడి పెట్టడాన్ని, కార్మిక సంఘాలు విమర్శించాయి. బొగ్గు గని కార్మికులు కష్టపడి సంపాదించిన సొమ్మును స్టాక్ మార్కెట్‌లో పెట్టుబడి పెట్టకూడదని అప్పట్లో ధర్మకర్తల మండలి హెచ్చరించింది. దీని వెనుక ఉన్న కారణం ఏమిటంటే, స్టాక్ మార్కెట్లో డబ్బు పెట్టుబడి పెట్టడం అనేది రిస్క్‌తో కూడిన వ్యాపారం. అయితే, ఆ సమయంలో కోల్ మైన్స్ ప్రావిడెంట్ ట్రస్టీల బోర్డు కార్మిక సంఘాల సలహాలను పట్టించుకోకుండా లాభాలు ఆర్జించే ఉద్దేశ్యంతోదివాన్ హౌజింగ్ ఫైనాన్స్ కంపెనీ షేర్లలో పెట్టుబడి పెట్టింది., కొన్ని రోజుల తర్వాత, సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ విచారణ లో దివాన్ హౌజింగ్ ఫైనాన్స్ మోసానికి పాల్పడిందని ఆరోపిస్తూ ఈ కంపెనీపై ఎఫ్ ఐ ఆర్ నమోదు చేసింది. బాంబే స్టాక్ ఎక్స్ఛేంజ్ మరియు నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ యొక్క లిస్టెడ్ కంపెనీల నుండి ఈ కంపెనీని తొలగించింది.దివాన్ హౌజింగ్ ఫైనాన్స్ కంపెనీ మోసం వలన బొగ్గు గని భవిష్యత్తు నిధి పై ప్రభావం చూపుతుంది.బొగ్గు దేశానికి అవసరమైన విద్యుత్తు ఉత్పత్తి కి ప్రధాన వనరు.దీంతో పాటు బొగ్గు పరిశ్రమలో పనిచేస్తున్న కార్మికుల ప్రయోజనాలను కాపాడేందుకు బొగ్గు యాజమాన్యాలు, ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తున్నాయి..కోల్ మైన్స్ ప్రావిడెంట్ ఫండ్ ట్రస్టీల బోర్డు తన సొంత ప్రయోజనం కోసం రూ. 726.67 కోట్లు దివాన్ హౌజింగ్ ఫైనాన్స్ కంపెనీలో పెట్టుబడి పెట్టిన డబ్బు ఫైనాన్స్ కంపెనీ మోసం వలన కోల్పోయింది.కార్మికులు తమ రక్తాన్ని చెమట మార్చి పెట్టిన పెట్టుబడి మోసానికి గురికావడం తీవ్ర నష్టాన్ని చవిచూశారు.ఇందులో అత్యంత తీవ్రమైన విషయం ఏమిటంటే.. రూ.727.67 కోట్లను మాఫీ సీఎంపీఎఫ్‌వో తిరిగిరాబట్టాలి. కోల్ మైన్స్ ప్రావిడెంట్ ఫండ్ నిరంతరం బలహీనపడుతుండటం వలన కార్మికులకు వడ్డీ రేట్ తగ్గడం,పెన్షన్ దారులకు పెన్షన్ పెంచకపోవడం జరుగుతుంది.. దీనిపై బొగ్గు యాజమాన్యాలు ప్రభుత్వం దృష్టి సారించాలని బొగ్గు గని కార్మికులు,బొగ్గు పెన్షన్ దారులు ఆందోళన చెందుతున్నారు. కావున వెంటనే బొగ్గు యాజమాన్య సంస్థలు,కేంద్ర ప్రభుత్వం కోల్ మైన్స్ ప్రావిడెంట్ ఫండ్ బలోపేతం చేస్తూ, ఫండ్ పై వడ్డీ రేట్,పెన్షన్ పెంచాలని బొగ్గు గని కార్మికులు వేడుకుంటున్నారు.

**-ఆళవందార్ వేణు మాధవ్
ఉప ప్రధాన కార్యదర్శి
సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్
8686051752.**

# ధనార్జనే ధ్యేయంగా కాకుండా సేవా దృక్పథంతో సేవలందించాలి

- **కొంపల్లి వెల్ నెస్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ప్రారంభోత్సవంలో కూన శ్రీశైలం గౌడ్, భరత్ సింహారెడ్డి**



**కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 28 (నినాదం న్యూస్):** వైద్యం ధనార్జనే ధ్యేయంగా కాకుండా సామాజిక దృక్పథంతో అన్ని వర్గాల ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించేలా వైద్యులు తమ సహకారం అందించాలని మాజీ ఎమ్మెల్యే, బిజెపి రాష్ట్ర నాయకులు కూనా శ్రీశైలం గౌడ్, బిజెపి మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి బాలసహారెడ్డిలు తెలిపారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, కొంపల్లి, పేట్ బషీరాబాద్ లో నూతనంగా ఏర్పాటు చేసిన వెల్ నెస్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ఆరవ బ్రాంచ్ ప్రారంభోత్సవానికి వారు ముఖ్య అతిథులుగా హాజరై, హాస్పిటల్ ని ప్రారంభించారు. శ్రీశైలంగౌడ్ హాస్పిటల్ యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలిపారు. పేద ప్రజలకు అందుబాటుధరలలో నాణ్యమైన చికిత అందించాలని అత్యవసర సేవల కోసం వచ్చే రోగులకు డబ్బులు ఉంటేనే వైద్యం అందిస్తామని భావన ఉండకూడదని వారు ఆస్పత్రి యాజమాన్యం వైద్యులకు సూచించారు. కార్యక్రమంలో హాస్పిటల్ డైరెక్టర్లు అసద్ ఖాన్, సుమన్ గౌడ్ వివేకానంద రెడ్డి, డాక్టర్ కార్తీక్ వివేకానంద రెడ్డి , అసద్ ఖాన్ , సుమన్ గౌడ్ , లింగా రెడ్డి, సందీప్,సందీప్ గౌడ్, శ్రీకాంత్ రెడ్డి,మహేష్ గౌడ్, మణికంఠ, శివ తదితరులు పాల్గొన్నారు.

## శ్వేతాప్రసాద్‌కు ఉస్తాద్ బిస్మిల్లా ఖాన్ యువ పురస్కారం



**హైదరాబాద్, ఫిబ్రవరి 28 (నినాదం న్యూస్):** :తెలంగాణకు చెందిన ప్రముఖ కర్ణాటక సంగీత కళాకారిణి శ్వేతాప్రసాద్‌కు ప్రతిష్టాత్మకమైన 2022 సంవత్సరానికి ఉస్తాద్ బిస్మిల్లా ఖాన్ యువ పురస్కార్ అవార్డు లభించింది. కేంద్ర సంగీత నాటక అకాడమీ 2022, 2023 సంవత్సరాలకు సంబంధించిన అవార్డులను మంగళవారం న్యూఢిల్లీలో ప్రకటించింది. సంగీత విభాగంలో తెలంగాణ నుండి శ్వేతాప్రసాద్‌కు కర్ణాటక మ్యూజిక్‌లో ఈ అవార్డు ప్రక టించారు. శ్వేతాప్రసాద్ ప్రపంచ వ్యాప్తంగా మూడు దశాబ్దా లుగా రెండు వేలకు పైగా గాత్ర ప్రదర్శలను నిర్వహించారు. అన్నమాచార్య కృతులు, త్యాగరాజ కీర్తనలకు సంబంధించి ఆమె పలు ప్రదర్శనలు ఇచ్చారు. కర్ణాటక గాత్ర కచేరీలే కాకుండా దేశ విదేశాలలో భరతనాట్యం, ఆంధ్రనాట్యం, కూచిపూడి విభాగాలలో ప్రముఖ నాట్యకళాకారు లకు ఆమె గాత్ర సహ కారం అందించడంతో పాటు పలు నృత్య ప్రదర్శనలకు స్వరకల్పన కూడా చేశారు. అమెరికా, చైనా మలేషియా, టర్కీ, సిరియా, వియత్నాం దేశాలలలో భారత సాంస్కృతిక మండలి తరపున పలు కార్యక్రమాలలో ఆమె పాల్గొన్నారు. ప్రముఖ సినీ నటుడు రక్త కన్నీరు నాగభూషణం మనుమరాల్కైన శ్వేతాప్రసాద్ నాలుగేళ్ల ప్రాయం నుండి సంగీత అభ్యాసం చేశారు. కర్ణాటక సంగీతం, లైట్‌మ్యూజిక్‌లో అకాశవాణి 'ఏ' గ్రేడ్ కళాకారిణి అయిన శ్వేతాప్రసాద్ ప్రస్తుతం పొట్టి శ్రీరాములు తెలుగు యూనివర్సిటీలో ఎంఫిల్ చేస్తున్నారు.

## సర్వవిఘ్నాలకు అధిపతి విఘ్నేశ్వరుడు: ఎమ్మెల్యే కేపీ



**కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 28 (నినాదం న్యూస్):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం జీడిమెట్ల డివిజన్ న్యూ వివేకానందనగర్‌లో నూతనంగా నిర్మించనున్న విజయగణపతి దేవాలయ నిర్మాణ శంకు స్థాపన కార్యక్రమానికి ఎమ్మెల్యే కేపీ వివేకానంద ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఎమ్మెల్యే మాట్లాడుతూ సర్వవిఘ్నాలకు అధిపతి విఘ్నేశ్వరుడు అని విఘ్న నాయకుడిని పూజించడం ద్వారా చేపట్టిన ప్రతి పనిలో విజయం చేకూరడమే కాకుండా మానసిక ప్రశాంతత చేకూరుతుందన్నారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కుంట సిద్ధిరాములు, సుధాకర్ గౌడ్, ఎల్లా గౌడ్, సందీప్, శ్రీనివాస్, దేవాలయ ట్రస్టీ దాస్ గౌడ్, ట్రెజరర్ బిఆర్. విశాల్, బుచ్చిరెడ్డి, విజయ భాస్కర్ రెడ్డి, సత్తయ్య గౌడ్, అనిల్ కుమార్, రమణారెడ్డి, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుడు భుజంగంకు నౌరిష్ ద చేంజర్ అవార్డ్

**సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి చేతుల మీదుగా అవార్డు ప్రదానం**



**సంగారెడ్డి ప్రతినిధి, ఫిబ్రవరి 28 (నినాదం న్యూస్ ):** సంగారెడ్డి జిల్లా మునిపల్లి మండలంలోని మేళా సంఘం పాఠశాలకు చెందిన ఉపాధ్యాయుడు భుజంగంకు నౌరిష్ ద చేంజర్ అవార్డు దక్కింది. బుధవారం కంది మండల శివారులో గల అక్షయ పాత్ర ఫౌండేషన్ 15వ వార్షికోత్సవ కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని వివిధ మండలాలలో గల పాఠశాలల నుంచి ఒకరికి అవార్డు అందజేశారు. ఇందులో భాగంగా మునిపల్లి మండలంలోని మేళ సంఘం పాఠశాలకు చెందిన ఉపాధ్యాయుడు భుజంగం కు సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి శ్రీ ఎన్ వి రమణ" చేతుల మీదుగా "నౌరిష్ ద చేంజర్ అవార్డు అందజేశారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయుడు మాట్లాడుతూ తనకు నౌరిష్ ద చేంజర్ అవార్డుకు ఎంపిక చేయడం ఆనందంగా ఉందన్నారు. అవార్డు పొందిన ఉపాధ్యాయునికి మండల విద్యాధికారి దశరథ్, పాఠశాల ఉపాధ్యాయులుఅభినందించారు.

## టివిఆర్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్‌లో జాతీయ విజ్ఞాన శాస్త్ర వేడుకలు






**కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 28 (నినాదం న్యూస్) :** టివిఆర్ విద్యాసంస్థల మేనేజింగ్ డైరెక్టర్ టి వంశీకృష్ణ రెడ్డి ఆధ్వర్యంలో ఆదేశాల మేరకు గ్రూప్ ఆఫ్ స్కూల్స్ టివిఆర్ మోడల్ హై స్కూల్ అపురూప కాలనీ, సత్యవాణి విద్యానికేతన్ ఎస్ఆర్ నాయక్ నగర్, బచ్పన్ ఒలంపియాడ్ స్కూల్ చింతల్ , బచ్పన్ ప్లే స్కూల్ సూరారం టివి ఆర్ గీతాంజలి హై స్కూల్ పద్మా నగర్ ఫేస్ 2లో ఘనంగా విజ్ఞాన శాస్త్ర దినోత్సవ వేడుకలు నిర్వహించారు."రామన్ ఎఫెక్టు" కనుగొనబడిన రోజు కనుక ఫిబ్రవరి 28ను నేషనల్ సైన్స్‌డేగా జరుపుకుంటారు. ఈ సైన్స్ డేలో 6 నుండి 9వ తరగతి విద్యార్థిని విద్యార్థులు వివిధ రకాల నమూనాలను తయారు చేసి సందర్శకులను ఆకట్టుకు న్నారు. విద్యార్థుల మనోభావాలకు అనుగుణంగా వారిలోని ప్రతిభను వెలికి తీసిన సైన్స్ అధ్యాపక బృందాన్ని పాఠశాల యాజమాన్యం అభినందించింది. నిత్య జీవితానికి సైన్స్ ఎంత గానో దోహదపడుతుందని వాటి ప్రాముఖ్యతను తెలియజేసిన విద్యార్థిని విద్యార్థులను పలువురు ప్రశంసించారు.నూతన విద్యా విధానంతో విద్యార్థులను నిష్ణాతులుగా తీర్చిదిద్దుతున్న టివిఆర్ విద్యా సంస్థల ఉపాధ్యాయ బృందాన్ని,పాఠశాల యాజమాన్యాన్ని సందర్శకులు కొనియాడారు. ఈ కార్యక్రమాన్ని తీర్చిదిద్దిన జ్ఞాపక బృందాన్ని ప్రతిభను కనబరిచిన విద్యార్థిని విద్యార్థులను టివి ఆర్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ చైర్మన్ టి కోటిరెడ్డి, అకాడమిక్ డైరెక్టర్స్ డా. సూరా రవిచంద్ర రెడ్డి, దీప్తి రెడ్డిలు అభినందించారు.

## నూతన దంపతులను ఆశీర్వదించిన మేయర్ దంపతులు



**కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 28 (నినాదం న్యూస్) :** నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ దంపతులు కోలన్ నీలా గోపాల్ రెడ్డి కీసర లోని కేబీఆర్ కన్వెన్షన్ లో 32వ డివిజన్ కార్పొరేటర్ ఏనుగుల శ్రీనివాస్ రెడ్డి బావమరిది దయాకర్ రెడ్డి వివాహ మహోత్సవానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ వేడుకలో కార్పొరేటర్లు చిట్ల దివాకర్,సురేష్ రెడ్డి,రాజేశ్వరీ వెంగయ్య చౌదరీ,సీనియర్ నాయకులు వెంగయ్య చౌదరీ, బీసీ సెల్ వైస్ ప్రెసిడెంట్ తలారి సాయి ముదిరాజ్, సీనియర్ నాయకులు,యువ నాయకులు,ఇతర ముఖ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ అభివృద్ధిలో విజ్ఞాన శాస్త్రం ఎంతో కీలకం






- **జాతీయ విజ్ఞాన శాస్త్ర దినోత్సవ వేడుకల్లో సొంటి రెడ్డి పున్నారెడ్డి**

**కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 28 (నినాదం న్యూస్):** ప్రపంచ అభివృద్ధిలో విజ్ఞాన శాస్త్రం ఎంతోకీలకమని టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు సొంటి రెడ్డి పున్నారెడ్డి తెలిపారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజుల రామారం 125 డివిజన్ గాజులరామారం జిల్లా పరిషత్ హై స్కూల్లో నిర్వహించినటువంటి జాతీయ విజ్ఞాన శాస్త్ర దినోత్సవ వేడుకలకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరైనారు. నేటి పోటీ ప్రపంచంలో విద్యార్థిదశ నుండి విద్యార్థులకు విజ్ఞాన శాస్త్రంపై మక్కువ కలిగేలా ఉపాధ్యాయులు అవగాహన కల్పిస్తూ ప్రోత్సహించాలని విజ్ఞాన శాస్త్రం దినదినాభివృద్ధి చెందడంతో నేడు అనేక నూతన ఆవిష్కరణలకు శాస్త్ర సాంకేతిక అభివృద్ధిలో విజ్ఞాన శాస్త్ర ప్రాముఖ్యత మరింత వృద్ధిలోకి రావాలని అందుకు విజ్ఞాన శాస్త్రాన్ని బోధించే ఉపాధ్యాయులకు నూతన ఆవిష్కర ణలపై ప్రభుత్వము ప్రత్యేక కార్యక్రమాలు ఏర్పాటు చేసి కావల సిన శిక్షణను అందించాలని ఉపాధ్యాయులు నిత్య విద్యార్థులుగా మారి విజ్ఞానశాస్త్రంపై ఆధునిక సంస్కరణలు గురించి ఆపోసన పట్టి విద్యార్థులకు వాటి ప్రాముఖ్యతను వివరించాలని ఆయన నేడు పాఠశాల స్థాయి విద్యార్థి దశ నుండి వారి సామర్థ్యమును బట్టి ఎన్నోకీలకమైన ఆవిష్కరణలు చేపడుతుండడం ప్రాముఖ్యతను సంతరించుకున్నాయన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే విద్యార్థులకు కార్పొరేట్ పాఠశాల విద్యార్థులతో సమానంగా విజ్ఞాన శాస్త్రంపై పట్టు సాధించేలా ఉపాధ్యాయులు తీర్చిదిద్దాలని వివరించారు. విద్యార్థులు వారి ఆలోచన ధోరణిని దేశాభివృద్ధిలో తమ వంతు కృషి అందించేలా ముందుకుసాగాలని తమ చదువుకున్న పాఠశాలకు తల్లిదండ్రులకు రాష్ట్ర దేశానికి పేరు ప్రతిష్టలు తెచ్చేలా అభివృద్ధి సాధించాలని సొంటిరెడ్డి పున్నారెడ్డి విద్యార్థులకు వివరించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు అశోక్ రెడ్డి మాట్లాడుతూ పిల్లలకు సైన్స్‌డే ప్రాధాన్యతను అవగాహన కల్పించారు.

## రాయికోడు ఎంపీపీ అధ్యక్షునిగా మొగులప్ప






**రాయికోడు ఫిబ్రవరి 28(నినాదం న్యూస్):** రాయికోడ్ మండల పరిషత్ నూతన అధ్యక్షునిగా రాయికోడ్ ఎంపిటిసి ఎస్ మోగులప్పా ఎన్నికయ్యారు.జహీరాబాద్ ఇన్చార్జి ఆర్డీవో నాగలక్ష్మి ఆధ్వర్యంలో బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ ఎన్నికలు నిర్వహించారు. అనంతరం ఎంపీపీ అధ్యక్షులుగా రాయికోడ్ ఎంపిటిసి ఎస్ మొలప్ప ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి ఆర్డీవో నాగలక్ష్మి ప్రకటించారు. మోగులప్పకు ఎన్నికల ధ్రువీకరణ పత్రం అందజేసి ఆయనతో ఎంపీపీగా ప్రమాణ స్వీకారం చేయించారు. రాయికోడ్ ఎంపిపిగా పనిచేసిన వెంకటరావు గత 2 సంవత్సరాల క్రితం కరోణ వ్యాధితో మృతి చెందారు. ఆయన స్థానంలో ఉపాధ్యక్షురాలుగా ఉన్న హస్నాబాద్ ఎంపీటీసీ మమత అశోక్ ని ఇన్చార్జి ఎంపీపీ బాధ్యతలు నిర్వహించారు. నూతన అధ్యక్షుని ఎన్నుకోవాల్సిందిగా ఎలక్షన్ కమిషనర్ నుండి ఆదేశాలు రావడంతో బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు ఈ సమావేశంలో 11 మంది ఎంపీటీసీ లతోపాటు కోఆప్షన్ సభ్యులు ఆబాద్ ఆల్లి ఎంపీడీవో పాలు అధికారులు పాల్గొన్నారు. ఎంపీటీసీలు అందర్నీ సమావేశపరచగా మొత్తం 11 మంది ఎంపీటీసీలు హాజరయ్యారు. రాయికోడు ఎంపిటిసి మొగులప్పకు 6 మంది ఎంపీటీసీ సభ్యులు మద్దతు తెలుపగా హస్నాబాద్ ఎంపీటీసీ సభ్యురాలు మమత అశోక్ కు ఐదు మంది ఎంపీటీసీ సభ్యుల మద్దతు పలికారు. దీంతో ఎస్ మొగులప్ప ఎంపీపీ అధ్యక్షులుగా ఎన్నికైనట్లు అధికారులు ప్రకటించారు. అనంతరం ఎంపీపీ కార్యాలయం అధికారులు, ఎంపీడీవో షరీఫ్ ఆధ్వర్యంలో పలువురు ప్రజా ప్రతినిధులు మోగులప్పను శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించారు.

## కుత్బుల్లాపూర్‌ను ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతా ఎమ్మెల్యే కేపీ.వివేకానంద



**కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 28 (నినాదం న్యూస్):** కుత్బుల్లాపూర్ నియోజక తెలంగాణ రాష్ట్రంలోనే అన్ని రంగాల అభివృద్ధి పరిచి ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతానని నన్ను కేపీ వివేకానంద తెలిపారు. బుధవారం కుత్బుల్లాపూర్ లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద నియోజకవర్గానికి చెందిన పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు ఎమ్మెల్యే కేపీ.వివేకానంద ను కలిసి ఆహ్వాన పత్రికలు అందజేయగా పలువురు సంక్షేమ సంఘం నాయకులు కాలనీలో చేపట్టవలసిన అభివృద్ధి పనులపై ఎమ్మెల్యేకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత పదేళ్ల కాలంలో కోట్లాది రూపాయల నిధులతో నియోజకవర్గంలోని అన్ని ప్రాంతాలను అభివృద్ధి చేశామని, రానున్న రోజుల్లో నియోజకవర్గాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతామన్నారు.

## దంపతులు ఫెర్టిలిటీ హాస్పిటల్ సేవలు వినియోగించుకోవాలి

**వసుదానా ఫెర్టిలిటీ, స్పెషాలిటీ హాస్పిటల్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే కేపీ.వివేకానంద.**



**కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 28 (నినాదం న్యూస్)** సంతానం కోసం పరితపిస్తున్న దంపతులు వారికి సంతానం కలుగుట కోసం ఫెర్టిలిటీ హాస్పిటల్ వారు సేవలను వినియోగించుకోవాలని కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానందు తెలిపారు.దుండిగల్ మున్సిపాలిటీ సారెగూడెంలో నూత నంగా ఏర్పాటు చేసిన వసుధారా ఫెర్టిలిటీ, స్పెషాలిటీ హాస్పిటల్ ప్రారంభోత్సవానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ఫెర్టిలిటీ హాస్పిటల్‌ల ఏర్పాటుతో సంతానలేమి సమస్యకు పరిష్కారం లభిస్తుందని, పిల్లలు లేని తల్లిదండ్రులు ఈ ఫెర్టిలిటీ హాస్పిటల్ లను వినియోగించుకొని తల్లిదండ్రులు కావాలనే తమ కోరికను నెరవేర్చుకోవచ్చన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు అమరం గోపాల్ రెడ్డి, సాయి యాదవ్, దుండిగల్ మండలం బిఆర్ఎస్ పార్టీ బీసీ సెల్ అధ్యక్షులు రాజశేఖర్ యాదవ్, ప్రధాన కార్యదర్శి కొల్తూరి మల్లేష్, సూరారం డివిజన్ అధ్యక్షులు పుప్పాల భాస్కర్, శ్రీశైలం ముదిరాజ్, హాస్పిటల్ నిర్వాహకులు డాక్టర్ ఎస్. వసుధాన, డాక్టర్ బి.ధనుంజయ, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ఎల్లమ్మ దేవి కరుణతో ప్రజలందరూ సుభిక్షంగా ఉంటారు



**కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 28 (నినాదం న్యూస్):** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం గాజులరామారం డివిజన్ బాలయ్య నగర్ లో వెలసిన శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి 20వ వార్షికోత్సవ జాతర వేడుకలు మంగళవారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. బుధవారం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు అన్న వితరణ (అన్నదానం) కార్యక్రమం నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి కరుణతో నియోజకవర్గ ప్రజలందరూ సుభిక్షంగా జీవిస్తారని పేర్కొన్నారు. అమ్మవారి ఆలయ ఆవరణలో బుధవారం ఏర్పాటు చేసిన అన్న వితరణ కార్యక్రమంలో వందలాది మంది భక్తులు పాల్గొని భక్తితో అందించిన ఆహార పదార్థాలను తృప్తిగా భుజించారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ బాలయ్యనగర్‌లో వెలిసిన శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి అమ్మవారి జాతర, కళ్యాణ ఉత్సవాలు ప్రతి సంవత్సరం అన్ని వర్గాల ప్రజల సహాయ సహకారాలతో ఘనంగా నిర్వహిస్తున్నామన్నారు. రానున్న కాలంలో ఆలయ అభివృద్ధికి తోడ్పాటు అందించాలని ఈ సందర్భంగా వారు సూచించారు.

## వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే, మేయర్, డిప్యూటీ మేయర్



**కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 28 (నినాదం న్యూస్):** కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద మేయర్ దంపతులు కోలన్ నీలా గోపాల్ రెడ్డి, డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్‌లతో కలిసి పటాన్ చెరు జీఎమ్మార్ ఫంక్షన్‌హాల్ లో 13వ డివిజన్ కార్పొరేటర్ ఆవుల పావని జగన్ యాదవ్ మరిది,సీనియర్ నాయకులు ఆవుల జగన్ యాదవ్ సోదరుడు విజయ్ యాదవ్ వివాహ మహోత్సవానికి ముఖ్య అతిథులుగా హాజరై నూతన వధూవరు లను ఆశీర్వదించారు.ఈ వేడుకలో గౌరవ కార్పొరేటర్లు, కో ఆప్షన్ సభ్యులు, నిజాం పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బిఆర్ఎస్ అనుబంధ కమిటీల సభ్యులు,ఆయా డివిజన్ అధ్యక్షులు,సభ్యులు,సీనియర్ నాయకులు,యువ నాయకులు,మహిళా నాయకులు,నిజాంపేట్ గ్రామస్తులు,ఇతర ముఖ్యులు తదితరులు పాల్గొన్నారు.

# జోరుగా మందుల మాఫియా..!

- కారేపల్లిలో మెడికల్ హల్ చల్..!!
- విచ్చలవిడిగా విక్రయాలు
- ఒక్కో వ్యక్తి వద్ద రూ. లక్షల్లో నిల్వలు
- అక్రమ మెడికల్ మాఫియాను ఆరికట్టేదెవరు.?






**కారేపల్లి, ఫిబ్రవరి 28 (నినాదం న్యూస్):** ఆర్ఎంపీల వైద్య పరీక్షలు ఇష్టారాజ్యంగా నడుస్తున్నట్లు, అంతకు మూడింతలు మెడికల్ షాపుల్లో మందుల అమ్మకాలు కారేపల్లి మండలంలో కొనసాగుతుంది. వీరు చేపట్టే పనులు అధికారుల నిర్లక్ష్యాన్ని ఆసరాగా చేసుకుంటున్నట్లు తెలుస్తుంది. మేము ఇచ్చిందే మందు బిళ్ళ అన్నట్టుగా వీరి వ్యాపారం మూడు పువ్వులు ఆరు కాయలుగా సాగుతుంది.

### లైసెన్సులు ఎవరికి లేవాయే

మండలంలో నిర్వహిస్తున్న మెడికల్ షాపుల నిర్వహణదారులో 95% ఎవరికి వారి సొంత లైసెన్సులు లేవు. కారేపల్లి మండలం, ఇతర మండలాల లో బి ఫార్మసీ పూర్తి చేసిన వారి నుండి సర్టిఫికెట్లు తీసుకొని వచ్చి దుకాణాలు ఏర్పాటు చేస్తున్నారు. ఇదే అదునుగా మార్కెట్లో అమ్మాల్సిన మందుల కంటే అమ్మకూడని మందులే కోకొన్నలుగా నిల్వలు ఉన్నాయి.

### ఒక్కో షాపులో రూ. లక్షల్లో నిల్వలు

అందిన కాడికి దండుకుంటూ, అమ్మ కూడని మందులను అమ్మకాలు చేపడుతూ వేళల్లో ప్రతిరోజు పేద ప్రజల నుంచి దండుకుంటున్నారు. అంతేకాక ఒక్కో దుకాణంలో రూ. లక్షల విలువ చేసే మందులు నిల్వలు ఉన్నాయి. ఇంతటి పెద్ద ఎత్తులో ఉన్న వాటిని అధికార యంత్రాంగం కన్నెత్తి చూడకపోవడంతో వీరి వ్యవహారం ఇష్టరాజ్యాంగా కొనసాగుతుంది.

### డ్రగ్ ఇన్స్పెక్టర్లు ఏమాయే

సామాన్య పేద ప్రజలకు అసలు ఈ డ్రగ్స్ విభాగానికి చెందిన ఇన్స్పెక్టర్లు ఉంటారన్న విషయం అసలు తెలియదు. ఈ అధికారులు కనీసం ఈ మెడికల్ షాపుల నిర్వహణపై కన్నెత్తి చూడడం లేదు. ఇంతటి పరిస్థితి పల్లెల్లో నెలకొనడంతో అసలు ఈ డ్రగ్స్ తనిఖీల అధికార యంత్రాంగం ఎటు పోతుందోనని, అంతేకాక వీరిపైనే అనుమానాలు తలెత్తే విధంగా ఉంటున్నాయి.

### కలెక్టర్ సారు... మీరే కన్నేయాలి

డ్రగ్ ఇన్స్పెక్టర్లు, జిల్లా వైద్యశాఖ, మండల వైద్యశాఖ ఈ మెడికల్ షాపుల నిర్వహణపై పట్టించుకోవడం లేదు. లాభాలు, కమీషన్లు మెడికల్ షాపుదారులకు ఎక్కువగా ఇస్తూ ఇష్టం వచ్చిన మందులను సరఫరా చేస్తున్నారు. కలెక్టర్ సారు మీరైనా ఈ డ్రగ్స్ మాఫియా పై కన్నేసి ముమ్మరంగా తనిఖీలు చేపడితే అమ్మకూడని లక్షల విలువ చేసే మందులు బయటకు వస్తాయని మండల ప్రజలు కోరుతున్నారు..

## మాల మహానాడు జాతీయ సమావేశాలను జయప్రదం చేయండి



**పెనుబల్లి ఫిబ్రవరి 28 ( నినాదం న్యూస్)** మాల మహానాడు జాతీయ కమిటీ సర్వసభ్య సమావేశం జయప్రదం చేయాలని మాల మహానాడు జాతీయ అధ్యక్షులు సోదే దేవిద్రాజు పిలుపునిచ్చారు. 29వ తేది గురువారం విజయవాడలోని రాజగృహ అమరావతిలో మాల మహానాడు జాతీయ కమిటీ సర్వసభ్య సమావేశం నిర్వహించబడుతుందని ఈ సమావేశంలో ఎస్సీ వర్గీకరణ, విద్య ఉద్యోగ రిజర్వేషన్లు, ఎస్సీ కులాల అభివృద్ధి సంక్షేమం, జరగబోయే పార్లమెంట్ ఎలక్షనలలో మాల మహానాడు పాత్ర, కులం మతం పేరిట జరుగుతున్న దాడులు, సంఘ పటిష్టత వంటి అంశాలపై చర్చించి ముందుకు సాగే విధంగా మాల మహానాడు కార్యాచరణ ప్రణాళిక రూపొందించడం జరుగుతుందని ఒక ప్రకటన ద్వారా జాతీయ అధ్యక్షులు దేవిద్రాజు పేర్కొన్నారు. సమావేశంలో జాతీయ, రాష్ట్ర, జిల్లా అధ్యక్షులు, కార్యదర్శులు, మాల మహానాడు జాతీయ కమిటీ సభ్యులు పాల్గొని మాల మహానాడు సర్వసభ్య సమావేశం జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో జాతీయ మాల మహానాడు ప్రధాన కార్యదర్శి మేక తొట్టి కాంతయ్య, రాష్ట్ర అధ్యక్షులు తెల్లమల హుస్సేన్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గిట్ల పరం జ్యోతిరావు,ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు జగడం సత్యనారాయణ తదితరులు పాల్గొననున్నారు.

## మండలంలో టైలర్స్ డే వేడుకలు



**పెనుబల్లి ఫిబ్రవరి 28 ( నినాదం న్యూస్)** పెనుబల్లి మండలం వి యం బంజర్ సెంటర్ నందు టైలర్స్ డే సందర్భంగా జెండాను ఆవిష్కరించి ఘనంగా టైలర్స్ డే నిర్వహించారు. అంతరం కుట్టుమిషన్ కనిపెట్టిన విలియం హొవే చిత్రపటంతో పాటు పెనుబల్లి యూనియన్ వ్యవస్థాపకులు స్వర్గీయ చలమాల గంగాధర్ చిత్రపటం ఏర్పాటు చేసి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. టైలర్స్ డే వేడుకలలో మండల టైలర్ సోదరులందరూ పాల్గొని శుభాకాంక్షలు తెలిపినారు. సీనియర్ టైలర్ షేక్ భాష మాట్లాడుతూ.... టైలర్స్ యూనియన్ స్థాపిం చిన ప్పటి నుండి ఎన్నో కార్యక్రమాలను చేసుకొంటూ కొనసా గుతున్నామని, పక్క రాష్ట్రంలో టైలర్‌కు ప్రభుత్వం చేయుతగా సంవత్సరానికి 10000 రూపాయలు అందజేస్తుందని, తెలం గాణ ప్రభుత్వం ఇదే మాదిరిగా టైలర్లలను ఆర్థికంగా ఆదుకోవా లన్నారు. ఇళ్లు లేని అర్హులకు కాళీ స్థలం ఉన్నా వారికి ప్రభుత్వం తరపున ఇళ్ళు కట్టుకోవడానికి,3 లక్షల రూపాయలు అందజే యాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. యూనియన్ ను మరింత పటిష్ట పరచాలని టైలర్స్‌కు తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో బాజీ ,కాసియ్య, అబ్బాస్ ,జానీ, అబ్దుల్, కృష్ణ,అబ్దుల్ గఫూర్, బండి సత్యనారాయణ,,సుబ్బారావు, తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్మీడియట్ పరీక్షలు షురూ...

**పెనుబల్లి ఫిబ్రవరి 28( నినాదం న్యూస్):** పెనుబల్లి మండలంలో ఇంటర్మీడియట్ పరీక్షలకు సర్వం సిద్ధం చేసి షురూ చేశారు. పెనుబల్లి మండలంలో మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, టేకులపల్లి గురుకుల పాఠశాలలో పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశారు. మొదటిరోజు ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం తెలుగు, సంస్కృతం పరీక్షలకు జూనియర్ కాలేజీలో 134 మంది, మోడల్ స్కూల్లో 168 మంది విద్యార్థినీ విద్యార్థులు పరీక్షలకు రాస్తున్నట్లు అధికారులు తెలిపారు. జూనియర్ కాలేజీలో ఇద్దరు, మోడల్ స్కూల్లో 9మంది విద్యార్థులు పరీక్షలకు గైర్హాజరయ్యారని అధికారులు తెలిపారు. పరీక్ష సమయానికి ఒక్క



నిమిషం ఆలస్యమైనా అనుమతి నిరాకరించ బడుతుందని క్షుణ్ణంగా తనిఖీ చేసి పరీక్ష కేంద్రాల్లోనికి విద్యార్థులను అనుమతించారు.

### సాధారణ ప్రసవాలను పెంచే దిశగా

## ప్రణాళికాబద్ధంగా చర్యలు చేపట్టాలి

### జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్



**ఖమ్మం ఫిబ్రవరి,28(నినాదం న్యూస్):** జిల్లాలో సాధారణ ప్రసవాలను పెంచే దిశగా ప్రణాళికాబద్ధ చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. బుధవారం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో సాధారణ ప్రసవాల పెంపుపై వైద్యాధికారులు, ప్రయివేటు ఆసుపత్రుల గైనకాలజీ డాక్టర్లతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ, జిల్లాలో సాధారణ ప్రసవాల శాతం పెంచేలా ప్రణాళికాబద్ధ చర్యలు చేపట్టాలన్నారు. జిల్లాలో 56 ప్రయివేటు ఆసుపత్రుల్లో 2023 సంవత్సరంలో 10,024 ప్రసవాలు జరగగా, ఇందులో 7,748 (77.29%) సి సెక్షన్ ఆపరేషన్‌తో జరగగా, 2315 (23.09%) మాత్రమే సాధారణ ప్రసవాలు జరిగాయి. ప్రయివేటు ఆసుపత్రుల్లో 80 శాతం వరకు సి సెక్షన్ ఆపరేషన్ల ద్వారా ప్రసవాలు జరుగుతున్నట్లు, ప్రత్యేక కార్యాచరణతో సాధారణ ప్రసవాలు పెంచే దిశగా చర్యలు చేపట్టాలన్నారు. ఈ దిశగా ప్రయివేటు ఆసుపత్రులకు ఎదురవుతున్న సమస్యలపై దృష్టి పెట్టి, వాటి పరిష్కారానికి చర్యలు చేపట్టి, సాధారణ ప్రసవాలు చేపట్టేలా, ప్రభుత్వ యంత్రాంగం తరపున వారికి సహకరించా లన్నారు. జిల్లాలో సాధారణ ప్రసవాలు పెంపొందించే దిశగా ప్రభుత్వ ఆసుపత్రుల్లో అవసరమైన చర్యలు తీసుకుంటున్నామని, ప్రైవేట్ ఆసుపత్రిలో సైతం సాధారణ ప్రసవాలు జరిగే విధంగా కృషి చేయాలని కలెక్టర్ కోరారు. అధికంగా సీజెరియన్ ఆపరేషన్ నిర్వహించడాన్ని సమర్ధించమని కలెక్టర్ స్పష్టం చేశారు. గర్భిణీల ఆరోగ్యం దృష్టిలో ఉంచుకొని నిర్ణయం తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. పసి పిల్లల ఆరోగ్యానికి, రోగనిరోధక శక్తిని పెంపొందించేందుకు ప్రసవించిన తర్వాత మొదటి గంట సమయంలో అందించే ముర్రె పాలు కీలక పాత్ర పోషిస్తాయని, అధికంగా సీజెరియన్ ఆపరేషన్ జరగడం వల్ల కేవలం 36 శాతం పిల్లలకు మాత్రమే ముర్రే పాలు అందుతున్నాయని కలెక్టర్ ఆవేదన వ్యక్తం చేశారు. సాధారణ ప్రసవం చేసే అవకాశం ఉన్నప్పటికీ చిన్న చిన్న కారణాలు చూపుతూ సిజేరియన్ ఆపరేషన్ల వైపు వెళుతున్నారని, వీటిపై దృష్టి పెట్టాలని ఆయన అన్నారు. జిల్లాలో జరిగే ప్రతి సీజెరియన్ ఆపరేషన్ సంబంధించి సమగ్ర వివరాలు, నివేదిక సమర్పించాలని, ప్రతి నివేదికను ఆడిట్ చేయడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. గర్భం దాల్చింది మొదలు పరీక్షల కొరకు వైద్యుల పర్యవేక్షణలో వుంటారని, ఎప్పటికప్పుడు వారి ఆరోగ్య స్థితిని పరీక్షిస్తూ, సాధారణ ప్రసవం ప్రయోజనాలు, సి సెక్షన్ ఆపరేషన్ల వల్ల కలిగే అనర్థాలపై గర్భిణీకి, గర్భిణీ కుటుంబ సభ్యులకు అవగాహన కల్పించాలని అన్నారు. జిల్లాలో గర్భిణిల వివరాలు వైద్య శాఖ దగ్గర వుంటాయని, వాటి ప్రకారం చెకప్ ఏరోజున చేయాల్సి వుంది, చేయించుకున్నారా లేదా అనేది ప్రతిగర్భిణీ విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. ఇడిడి ప్రకారం ప్రతిరోజు ఎంతమంది వున్నారు, వారి ఆరోగ్య పరిస్థితిని గమనించాలని, సరైన సమయంలో ఆసుపత్రికి వచ్చేలా చూడాలని అన్నారు. 12 ఆసుపత్రులలో ఎక్కువగా సిజేరియన్ కాన్పులు జరగడం గమనించడం జరిగినదని, దీనిపై వివరణ ఇవ్వాల్సిందిగా ఆసుపత్రుల యాజమాన్యాలను కలెక్టర్ తెలిపారు. సాధారణ ప్రసవాల శాతం పెరగని ఆస్పత్రులపై తగు చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు.సమీక్షలో జిల్లా వైద్య, ఆరోగ్యాధికారి డా.సుబ్బారావు, జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి సూపరింటెండెంట్ ఎల్.కిరణ్, ఆర్.ఎం.ఓ రాంబాబు, డా.బాబు రత్నాకర్, ఢా.రాధిక, ప్రయివేటు ఆసుపత్రుల గైనకాలజిస్టులు తదితరులు పాల్గొన్నారు.

## సంకటహర చతుర్థి సందర్భంగా శ్రీ మరకత లక్ష్మీ గణపతికి విశేష పూజలు

**అల్వాల్ ఫిబ్రవరి 28 (నినాదం న్యూస్):** మరకత శ్రీ లక్ష్మీ గణపతి దేవస్థానం కానాజిగూడలో అత్యంత అరుదైన మరకతం చే మలచబడిన శ్రీ లక్ష్మీ గణపతి స్వామి వారికి సంకటహర చతుర్థి సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. అన్ని సంకటాలను దూరం చేసే సంకటహర చతుర్థి రోజున ప్రత్యేక హెూమాలు నిర్వహించిన ఆలయ వ్యవస్థాపకులు కార్యనిర్వాహకులు శ్రీ మోత్కూరు సత్యనారాయణ శాస్త్రి. ఆలయ అభివృద్ధికి అన్న ప్రసాద వితరణకు భక్తులు సహకరించాలని భక్తులను కోరారు. కరోనా కాలం నుండి ఇప్పుడు వరకు మూడున్నర నాలుగు సంవత్సరాలు అన్న



ప్రసాద వితరణ జరుగుతుందంటే అందుతుందని ఆయన తెలియజేశారు.కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు

## అరుణోదయ స్కూల్లో సైన్స్ డే.. సివి రామన్‌కు ఘన నివాళి

**పెనుబల్లి ఫిబ్రవరి 28( నినాదం న్యూస్ )** వి యం బంజర్ అరుణోదయ మెరిట్ స్కూల్ విద్యార్థులు సైన్స్ డే ను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు పరికరాలతో విన్నూత్న ప్రయోగాలతో స్కూల్ ను ప్రయోగశాలలా మార్చారు. వినూత్న ఆలోచనలతో పరికరాలను తయారుచేసి ఉపాధ్యాయులను చిన్నారులు అబ్బురపరిచారు. అరుణోదయ మెరిట్ స్కూల్ డైరెక్టర్లు బి శంకర్, శ్రీనివాస్ , ప్రిన్సిపల్ వెల్ది ప్రసాద్ రావులు కలసి సైన్స్ పితామహుడు సివి రామన్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం విద్యార్థులు తయారుచేసిన పరికరాలను పరిశీలించినారు. ప్రిన్సిపల్ వి ప్రసాద్ రావు మాట్లాడుతూ. భారతదేశంలో ఎందరో శాస్త్ర వేత్తల కృషి ఫలితం విజ్ఞాన శాస్త్రం అభివృద్ధి చెంది ఎన్నో అద్భుతాలను అందించిందని భారతదేశంలో గర్వించదగ్గ శాస్త్రవేత్త వైజ్ఞానిక శాస్త్రంలో భారతదేశ ఖ్యాతిని నలుదిశలా చాటిన సివి రామన్ చేసిన అపారమైన సేవలను గుర్తుగా భారత ప్రభుత్వం రామన్‌కు భారతరత్న అవార్డు అందించి రామన్ ఎఫెక్ట్ను కనుగొన్న ఫిబ్రవరి 28న జాతీయ సైన్స్ దినోత్సవంగా జరుపుకుంటున్నామని స్కూల్ డైరెక్టర్‌లు విద్యార్థులకు తెలిపి రామన్ స్ఫూర్తితో ఎదగాలన్నారు.






అలాగే జాతీయ సైన్స్ డే సందర్భంగా ఏర్పాటుచేసిన వైజ్ఞానిక శాస్త్ర ఆవిష్కరణల సైన్స్ ఫెయిర్ ఏర్పాటులో స్కూల్ లోని యూకేజీ నుండి తొమ్మిదవ తరగతి వరకు చదువుతున్న విద్యార్థులు వైజ్ఞానిక శాస్త్రంలో ఆవిష్కరణలను ప్రాజెక్టులుగా తయారు చేసుకున్న సైన్స్ ఫెయిర్ లో ప్రదర్శించగా ప్రతి చిన్నారి తయారుచేసిన ప్రాజెక్టు లను విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు కలసి వాటి పని తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా మెరిట్ స్కూల్ కరస్పాండెంట్లు శంకర్, శ్రీను నాయక్ లు మాట్లాడుతూ.... సైన్స్ ఫెయిర్ ద్వారా విద్యార్థుల్లో దాగివున్న వ్యక్తిగత నైపుణ్యాన్ని వెలికి తీయడానికి ఈ ప్రదర్శనలు దోహదపడతాయని, భావితరాలకు ఉపయోగపడేలా వినూత్న ఆలోచనలతో వారిని మరింత ముందుకు వెళ్లేలా తల్లిదండ్రులు, తరగతి ఉపాధ్యాయులు మరింత ప్రోత్సహించాలని సూచించారు. ఈ సైన్స్ డే కార్యక్రమంలో సామాన్య శాస్త్రం బోధించిన ఉపాధ్యాయులు చిల్లపల్లి సత్యనారాయణ, రజిని కుమారి, సునీత, శ్రీవాణి, షాహెద, రిజ్వానా, అనూషా తదితరులు పాల్గొన్నారు.

## మార్గదర్శినిలో సైన్స్ ఫెయిర్ దినోత్సవ వేడుకలు



**ఇల్లందు,ఫిబ్రవరి28 (నినాదం న్యూస్):** పట్టణంలోని మార్గదర్శిని గ్రూప్ ఆఫ్ స్కూల్స్‌లో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరిం చుకొని సైన్స్ ఫెయిర్ ఘనంగా నిర్వహించారు.బుధవారం సైన్స్ ఫెయిర్ కార్యక్రమాన్ని పాఠశాల డైరెక్టర్లు మున్సిపల్ చైర్మన్ దమ్మలపాటి వెంకటేశ్వరరావు, యాదగిరి రాంబాబు, అర్వపల్లి రాధాకృష్ణలు ప్రారంభించారు. వారు మాట్లాడుతూ ప్రతి మనిషి జీవన విధానం సైన్స్ తోనే ముడిపడి ఉందని అన్నారు.ఈ సంవత్సరం జాతీయ సైన్స్ దినోత్స వం ముఖ్య ఉద్దేశ్యం "స్వదేశీ టెక్నాలజీస్ ఫర్ వికసిత్ భారత్".భారత దేశ సమగ్ర అభివృద్ధిలో సైన్స్ ప్రాముఖ్యతను గుర్తించడం తో పాటు,దేశీయంగా వివిధ వర్గాల పౌరులకు తమ దైనందిన జీవితంలో ఉపయోగపడేలా సైన్స్ ను,సైంటిఫిక్ రీసెర్చ్ ను ప్రోత్సహించడానికి ఈ థీమ్‌కు రూపకల్పన చేశారాన్నారు.సైన్స్ అంటేనే చీకటి నుంచి వెలిగులోకి తీసుకెళ్లి సాధనమే అని తెలిపారు.సైన్సు పట్ల విద్యార్థులు ఆసక్తిని పెంపొందించుకోవాలని సూచించారు. అనంతరం విద్యార్థులకు క్విజ్,చిత్రలేఖనం తదితర పోటీ పరీక్షలను నిర్వహించి విద్యార్థులకు బహుమ తులను అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు వెంకన్న,గోపి,తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం వేడుకలు



**ఆళ్లపల్లి ఫిబ్రవరి 28 (నినాదం న్యూస్):** మండల పరిధిలోని గిరిజన సంక్షేమ ఆశ్రమ ఉన్నత పాఠశాల మర్కోడులో జాతీయ సైన్స్ దినోత్స వం పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాగేశ్వరరావు ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. వారు మాట్లాడుతూ ఇవాళ ప్రపంచంలో శాస్త్ర సాంకేతిక రంగాలలో భారతదేశము కూడా అగ్రభాగాన ఉంది అంటే సార్ సివి రామన్ గొప్ప కృషి దాగి ఉందని చెప్పారు రామన్ ఎఫెక్ట్ కనుకొనడం ద్వారా ద్రవపదార్థంపై కాంతి పరావర్తనం ఎట్ట చెందుతుందో అనే అంశాన్ని సాధించిననాడే (రామన్ ఎఫెక్ట్) మనం జాతీయ సైన్స్ దినోత్సవం జరుపుకుంటున్నామని చాలా చక్కగా వివరించారు. దానికిగాను భారత ప్రభుత్వం వైజ్ఞానికా రంగంలో మొదటి నోబెల్ బహుమతి అదేవిధంగా భారతదేశం 1954లో భారత్ అత్యున్నత పురస్కారం భారతరత్న అవార్డు పొందిన సందర్భాన్ని గుర్తుచేసుకొని పిల్లలకు చక్కటి సూచనలు ఇచ్చారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు కిషన్, రాంబాబు, సోమేశ్వరరావు బాలకృష్ణ, వెంకన్న, వసంతరావు,వేల్పు రాంబాబు, జోగయ్య, రవిందర్,మునికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పోడు భూముల్లో బోర్ల నిర్మాణం

### ప్రజా ప్రతినిధులు, ప్రజా సంఘాల ఒత్తిడితో తలొగ్గిన అధికారులు

### బోరు పనులను ప్రారంభించిన ఎంపీపీ శకుంతల



**కారేపల్లి, ఫిబ్రవరి 28 (నినాదం న్యూస్):** పోడు భూములలో బోర్ల నిర్మాణాలు ప్రారంభమైనాయి. ఇంతకాలం హక్కు పత్రాలున్నా పోడులో పంటల రక్షణకు బోర్లు లేక గిరిజనులు అనేక అవస్థలు పడ్డారు. ప్రభుత్వం గిరి వికాస పథకంలో బోర్ల నిర్మాణానికి అనుమతి ఇస్తూ స్వతహాగా బోర్లు వేసుకుంటే ఫారెస్ట్ అధికారులు అడ్డగించడంతో పాటు బోరు వేసే వాహనాలను సీజ్ చేసి ఇబ్బందులు పెట్టారు. దీనిపై ఎంపీపీ మాలోత్ శకుంతల కిశోర్, జడ్పిటిసి వాంకుడోత్ జగన్‌లు జిల్లా పరిషత్ సమావేశంలో పలుమార్లు ఉన్నతాధికారులకు విజ్ఞప్తి చేశారు. సీపీఎం ప్రజాసంఘాల ఆధ్వర్యంలో సైతం ఆందోళనలు చేశారు. దీనిపై స్పందించిన అధికారులు పోడుకు హక్కులున్న పోడు లో బోర్ల నిర్మాణానికి అనుమతులు ఇచ్చారు. దీంతో బుధవారం చీమలపాడు ప్రాంతంలోని పోడులో బోరు నిర్మాణ పనులను ఎంపీపీ మాలోత్ శకుంతల కిషోర్ ప్రారంభించారు. పోడులో బోరుకి అనుమతులు ఇవ్వటం పట్ల గిరిజనులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

## 17కు 17 గెలుస్తాం..

- కాంగ్రెస్, బీఆర్ఎస్ అంతర్గతంగా ఒకటే..
- మేడిగడ్డపై సిబిఐ విచారణ ఏది..?..
- దేశంలో బిజెపి దూసుకెళ్తోంది..



**ఇల్లందు,ఫిబ్రవరి28(నినాదం న్యూస్):** రాష్ట్రంలో రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో పదిహేడుకి పదిహేడు సీట్లు పొత్తు లేకుండా గెలుస్తున్నామని ఆ పార్టీ ప్రధాన కార్యదర్శి ప్రేమేందర్ రెడ్డి,వరంగల్ మాజీ ఎమ్మెల్యే ధర్మారావు ధీమా వ్యక్తం చేశారు. బుధవారం పట్టణంలోని స్థానిక బిజెపి కార్యాలయంలో విజయ సంకల్పయాత్రలో భాగంగా విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. దేశవ్యాప్తంగా బిజెపి దూసుకెళ్తోందని బడుగు బలహీనవర్గాల ప్రజలందరూ ప్రధానమంత్రి మోడీని,బిజెపి పార్టీని నమ్ముతున్నారన్నారు. కేవలం రాజకీయ లబ్ది పొందేందుకు కుట్రపూరితంగా కాంగ్రెస్,బారాస పార్టీ బిజెపి పై ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు.అసెంబ్లీ ఎన్నికల్లో మాదిరిగా రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో సైతం కాంగ్రెస్ మాయమాటలతో రాజకీయ లబ్ది పొందేందుకు కుట్రలు పన్నుతుందని ఆరోపించారు. రాజకీయాల్లో విశ్వాసం అన్నది గొప్ప విషయమని విశ్వాసం లేని రాజకీయాలు మంచిది కాదన్నారు.క్రింది స్థాయి బీఆర్ఎస్ నాయకులు బిజెపిలోకి రావడానికి ముందుకు వస్తున్నారని పొత్తు పెట్టుకునే అవసరం తమకు లేదన్నారు.కేంద్రంలో బీజేపీ ముచ్చటగా మూడోసారి అధికారం చేపట్టడం ఖాయమని,తెలంగాణలో పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపి స్వతంత్రంగా పోటీ చేస్తుందని ఎవరితో పొత్తు ఉండదని 17/17 పార్లమెంట్ స్థానాలు గెలవడం తథ్యమని అందుకు పార్టీ శ్రేణులు అందరూ కలిసికట్టుగా కృషి చేయాలన్నారు.నరేంద్ర మోడి దేశం కోసం పోరాటం చేస్తున్నారని మోడీ ప్రధాని అయ్యాక అవినీతి లేని పాలనను అందిస్తూ దేశ ప్రతిష్టను అంతరిక్షంలోకి తీసుకెళ్లారని కొనియాడారు.యువత సైతం బిజెపి వైపు చూస్తున్నారని అన్నారు.కేంద్ర ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిందని 20కోట్ల మంది ప్రజలను పేదరికం నుండి దూరం చేశారని,80 కోట్ల మందికి ఉచితంగా బియ్యం అందిస్తున్నారని అన్నారు.సమావేశంలో జిల్లా అధ్యక్షులు రంగా కిరణ్,నియోజకవర్గ కోఆర్డినేటర్ బాలగాని గోపికృష్ణ,పట్టణ అధ్యక్షులు సంజీవరెడ్డి,సీనియర్ నాయకులు ప్రభాకర్ రెడ్డి,సురేందర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్‌లో ఉన్న వీఆర్‌ఏల సమస్యలు పరిష్కరించాలి



**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 28 (నినాదం న్యూస్)**
పెండింగులో ఉన్న వీఆర్ఏ ఉద్యోగ, జీతాల సమస్యలను పరిష్కరించాలని వీఆర్ఏ జేఏసీ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడు బెజ్జం భరత్ కుమార్, ప్రధాన కార్యదర్శి దూగుంట్ల శ్రీనివాసరావులు కోరారు. బుధవారం తెలంగాణ రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్యను వీఆర్ఏ జేఏసీ మహబూబాబాద్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి శాలువాతో సన్మానించిన అనంతరం వీఆర్ఏలుగా కొనసాగిన పెండింగ్ వేతనాలు వీఆర్ఏల సమస్యలు పరిష్కరించాలని రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వీఆర్ఏ జేఏసీ మహబూబాబాద్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ గత ఐదు నెలలుగా వీఆర్ఏ ఉద్యోగులుగా కొనసాగిన వేతనాలు రాక వీఆర్ఏలు అనేక ఇబ్బందులు ఎద్రగుంటున్నరని వెంటనే ఐదు నెలలుగా పేరుకుపోయిన పెండింగ్ వేతనాలను చెల్లించాలని అన్నారు. వీఆర్ఏలు అందజేసిన వినతి పత్రం అందుకున్న ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య మాట్లాడుతూ ఎలుకపోయిన మీ సమస్యలు త్వరగా పరిష్కరించే విధంగా చూస్తానని మెహబూబా జిల్లా వీఆర్ఏ జేఏసీ కమిటీకి హామీ ఇచ్చారు. రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ మర్యాదగా పూర్వకంగా కలిసిన వారిలో వీఆర్ఏ జేఏసీ మహబూబాబాద్ జిల్లా కమిటీ సభ్యులు మురళి, అచ్యుతారావ్, ఖాజా తదితరులు ఉన్నారు.

## కిసాన్ సంఘీభావ ర్యాలీ జెండా ఊపి ప్రారంభించిన ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు



**వరంగల్ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 28 (నినాదం న్యూస్)**
హైదరాబాద్ ఎల్ బి స్టేడియం నుండి బుధవారం ఉదయం 11 గంటలకు మొదలై నెక్లెష్ రోడ్డులో ఉన్న ఇందిరాగాంధీ విగ్రహం వద్ద వరకు ఇటీవల కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న రైతు వ్యతిరేక విధానాలను నిరసిస్తూ కనీస మద్దతు ధర కు చట్ట బద్ధత కల్పించాలని, ఢిల్లీలో జరుగుతున్న రైతు ఉద్యమానికి సంఘీభావంగా టిపిసిసి ఆధ్వర్యంలో కిసాన్ సంఘీభావ ర్యాలీ కి హనుమకొండ జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు పింగిలి వెంకట్రామ్ నరసింహారెడ్డి ఆధ్వర్యంలో సుమారు 50 కార్ల తో కిసాన్ సంఘీభావ ర్యాలీ బయలుదేరుతుండగా కార్లను జండా ఊపి ప్రారంభించిన వర్ధన్నపేట శాసనసభ్యులు,మాజి ఐపిఎస్ అధికారి కెఆర్ నాగరాజు. అనంతరం ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఇప్పటికైనా రైతుల వ్యతిరేక నిధానాలను విరమింపజేసుకొని వారికి కనీస మద్దతు ధరకు చట్ట బద్ధత కల్పించాలని, దేశానికి అన్నం పెట్టే రైతన్నకు అండగా ఉండాలని, వర్ధన్నపేట నియోజకవర్గం ఎమ్మెల్యే కెఆర్ నాగరాజు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ జిల్లా కిసాన్ సెల్ నాయకులు, మండల, గ్రామ కిసాన్ సెల్ నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

## జెడ్‌పీహెచ్‌ఎస్ పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు...



**పరకాల, ఫిబ్రవరి 28 (నినాదం న్యూస్)**
పరకాల పట్టణ కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం విద్యార్థులకు వ్యాసరచన క్విజ్ మరియు పాఠశాల వైజ్ఞానిక ప్రదర్శన కార్యక్రమాలు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్థానిక కౌన్సిలర్ మడికొండ సంపత్ కుమార్ హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు ఏవి రామన్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ సైన్స్ పట్ల విద్యార్థుల ఆసక్తిని అభినందిస్తూ భవిష్యత్తులో విద్యార్థులు శాస్త్రవేత్తలుగా ఎదుగుతారని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# వివేకవర్ధినిలో ఘనంగా సైన్స్ డే

- సైన్స్ లేని జీవితాన్ని ఊహించలేం
- కరస్పాండెంట్ చిర్ర యాకాంతం గౌడ్



**కేసముద్రం, ఫిబ్రవరి 28 (నినాదం న్యూస్)**
మండలంలోని శ్రీ వివేకవర్ధిని హైస్కూల్‌లో బుధవారం "సైన్స్ డే" ను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ చిర్ర యాకాంతం గౌడ్, భారతీయ భౌతిక శాస్త్రవేత్త సివి రామన్ చిత్రపటానికి పూలమాల వేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో యాకాంతం గౌడ్ మాట్లాడుతూ భౌతిక శాస్త్ర పరిశోధనలను మలుపుతిప్పిన రామన్ ఎఫెక్ట్ ను భారతీయ శాస్త్రవేత్త చంద్రశేఖర వెంకట రామన్ 1928 ఫిబ్రవరి 28న కనుగొనడం వల్ల ఈరోజును జాతీయ సైన్స్ డేగా జరుపుకుంటున్నామన్నారు. ప్రతి ఒక్కరి జీవితంలో సైన్స్ ముఖ్యమైనదని, సైన్స్ లేని మానవ జీవితాన్ని ఊహించలేమన్నారు. జాతీయ సైన్స్ దినోత్సవం జరుపుకోవడానికి ప్రధాన కారణం విద్యార్థులను సైన్స్ రంగంలో కొత్త ప్రయోగాలకు ప్రేరేపించడం, వారిని సైన్స్ వైపు ఆకర్షించడం, వైజ్ఞానిక విషయాలపై వారికి అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. మనిషిని చీకటి నుంచి వెలుగులోకి నడిపించే సాధనమే సైన్స్ అన్నారు. ఈ సైన్స్ డే సందర్భంగా విద్యార్థులు తయారుచేసిన సైన్స్ ఎగ్జిబిట్స్ ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ చిర్ర నరేష్, గడ్డమీది నవీన్ కుమార్, సైన్సు ఉపాధ్యాయులు సుభాష్, మురళి, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## డిగ్రీ సెమిస్టర్ ఫలితాలలో మాతృశ్రీ ప్రభంజనం



**చౌటుప్పల్, ఫిబ్రవరి 28 (నినాదం న్యూస్)**
మహాత్మాగాంధీ యూనివర్సిటీ ప్రకటించిన డిగ్రీ మొదటి, మూడవ, ఐదవ సెమిస్టర్ ఫలితాలలో చౌటుప్పల్ మున్సిపాలిటీ పట్టణ పరిధిలోని మాతృశ్రీ డిగ్రీ కళాశాలకు చెందిన విద్యార్థిని గుండు నిఖిత ( బీఎస్సీ- ఎంపీసీఎస్) 10/10 ఎస్ జి పి ఏ సాధించగా మరో 40 మంది విద్యార్థులు 9.0 కంటే ఎక్కువ ఎస్ జి పి ఏ సాధించి ఉత్తమ ప్రతిభను కనబరిచారు. ఈ సందర్భంగా కళాశాలలో ఏర్పాటు చేసిన అభినందన కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ బి.మహేందర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు ప్రణాళికతో చదువుతూ.. ఉత్తమ ఫలితాలు సాధించేలా కృషి చేయాలని కోరారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు పుష్పగుచ్ఛం ఇచ్చి సత్కరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ తో పాటు అధ్యాపక బృందం, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రశాంతంగా ప్రారంభమైన ఇంటర్ పరీక్షలు...

- కోదాడ పట్టణంలో 8 పరీక్ష కేంద్రాలు
- ఇంటర్ ఫస్టియర్ పరీక్షకు 2374 మంది విద్యార్థులు హాజరు
- పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేస్తున్న పోలీసులు

**కోదాడ, ఫిబ్రవరి 28 (నినాదం న్యూస్)**
కోదాడ పట్టణంలో బుధవారం ఇంటర్ పరీక్షలు ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. విద్యార్థులను సిబ్బంది తనిఖీలు నిర్వహించి పరీక్ష హాలులోకి అనుమతించారు. పట్టణంలో మొత్తం 8 కేంద్రాలలో మొదటి సంవత్సరం విద్యార్థులు 2374 మంది పరీక్ష రాశారు. కేఆర్ఆర్ ప్రభుత్వ కళాశాలలో 288 మందికి 276 మంది, ఎస్ వి జూనియర్ కళాశాలలో 321 మందికి 310 మంది ,సుగుణ జూనియర్ కళాశాలలో 321 మందికి 301 మంది, శ్రీ విద్యా జూనియర్ కళాశాలలో 270 మందికి 251 మంది, శ్రీ వాగ్దేవి జూనియర్ కళాశాలలో 311 మందికి 292 మంది ,వాగ్దేవి జూనియర్ కళాశాలలో 313 మందికి 302 మంది, సిటీ సెంట్రల్ జూనియర్ కాలేజ్ లో 31 మందికి 29 మంది, ఒకేషనల్ నందు 232 మందికి 199 ,ఎమ్మెస్ కళాశాలలో 287 మందికి 282 మంది ,విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారు. 132 మంది పరీక్షకు గైర్హాజరయ్యారు.పరీక్ష కేంద్రాల వద్ద ఎలాంటి ఘటనలు చోటు చేసుకోకుండా పోలీసులు 144 సెక్షన్ అమలు చేసారు. ఇంటర్మీడియట్ బోర్డ్ నిబంధనల ప్రకారం పరీక్షా కేంద్రానికి విద్యార్థులు త్వరగా రావాలని అధికారులు కోరుతున్నారు.

## కివి పాఠశాలలో సైన్స్, కల్చరల్ ఎగ్జిబిషన్ ప్రారంభించిన దాసి సతీష్



**వరంగల్ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 28 (నినాదం న్యూస్)**
ఆలోచింపజేసే విధంగా సైన్స్, కల్చరల్ ఎగ్జిబిషన్ జాతీయ సైన్స్ దినోత్సవం పురస్కరించుకొని అండర్ రైల్వే గేట్, వరంగల్ కరీమాబాదు ప్రాంతము నందు గల కివి పాఠశాలలో సైన్స్, కల్చరల్ ఎగ్జిబిషన్ ను పాఠశాల ప్రిన్సిపల్ దాసి సతీష్ మూర్తి, వైస్ ప్రిన్సిపల్ అన్నదేవర ప్రవీణ్ కుమార్, డైరెక్టర్ రజిని అట్టహాసంగా ప్రారంభించారు. విద్యార్థిని, విద్యార్థులు తయారుచేసిన ఎన్నో ప్రాజెక్ట్ లు చాలా ఆకట్టుకోవడం జరిగినదని, అందులో ప్రివెన్షన్ ఆఫ్ చైల్డ్ రాబరీ సీవీజ్ మోడ్యులర్, యాంటీ సూసైడ్ ఫ్యాన్, గ్యాస్ లీకేజ్ అలారం, ఫ్రెండ్లీ స్పెట్స్ ఫర్ బ్లైండ్, రివర్ క్లీనింగ్ బోర్డ్, స్మార్ట్ ట్రైన్, కార్బన్ ప్యూరిఫికేషన్, స్పీడ్ బ్రేకర్ ద్వారా కరెంట్, సీడ్ ప్రొటెక్టర్, సంస్కృతి సాంప్రదాయపరమైన అంశాలలో మన గ్రామ దేవత బొడ్రాయి, తెలంగాణ పచ్చళ్ళు, మన తెలంగాణ ప్రసిద్ధ స్థలాలు, మన సంస్కృతిని ప్రతిబింబించేలా తయారుచేసిన ఎగ్జిబిట్స్ ఎంతగానో ఆకట్టుకున్నవని, ఎగ్జిబిట్స్ ని తయారు చేయించిన దివ్యశ్రీ, మంజుల, శాంతకుమారి, స్వాతి, స్వప్న, లక్ష్మి, సంగీత, సరిత, రంజిత, లను యాజమాన్యం అభినందించారు.

# బీజెహెచ్‌పిఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్‌గా చందు



**మిర్యాలగూడ, ఫిబ్రవరి 28 (నినాదం న్యూస్)**
తెలంగాణ బేడ బుడగ జంగం హక్కుల పోరాట సమితి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గా నల్లగొండ జిల్లా,మిర్యాలగూడనియోజకవర్గం, వేములపల్లి మండలం, కామేపల్లి గ్రామానికి చెందిన ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థి యువ నాయకుడు నిడుగొండ రామచంద్రు నియమితులైయ్యారు. ఈ మేరకు బేడబుడగజంగం హక్కుల పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షులు సిరిగిరి మన్నెం, చైర్మన్ గగనం శ్రీనివాసులు,వ్యవస్థాపక అధ్యక్షులు గగనం మంతప్ప, లు రామచంద్రు-చందు కు నియామకపత్రాన్నిఅందజేశారు. ఈ సందర్భంగా బిజెహెచ్‌పిఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ రామచంద్రు-చందు మాట్లాడుతూ తనపై నమ్మకంతో బిజెహెచ్ పిఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నియమించిన బిజెహెచ్ పిఎస్ రాష్ట్ర,నాయకులకు సహకరించిన జిల్లా నాయకులకు పేరుపేరునా కృతజ్ఞతలుతెలిపారు. బిజెహెచ్ పిఎస్ ను బలోపేతం చేసేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తానన్నారు. ఈ సందర్భంగా పలువురు నిడుగొండ రామచంద్రు కు శుభాకాంక్షలు తెలియజేసి భవిష్యత్తులో మరెన్నో ఉన్నత పదవులు పొంది బేడ బుడగ జంగం ప్రజల సమస్యలను పరిష్కరించాలని ఆకాంక్షించారు.

## కరెంటు స్తంభాలు వేయాలని ఏఈ సంపత్‌ను కోరిన కార్పొరేటర్ మరుపల్ల రవి

**వరంగల్ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 28 (నినాదం న్యూస్)**



గ్రేటర్ వరంగల్ మున్సిపాలిటీ కార్పొరేషన్ పరిధిలోని వరంగల్ 40 వ డివిజన్ కరీమాబాదు లో ఎన్నో ఏండ్ల క్రితం వేసిన కరెంటు స్తంభాలు శితిలావస్తులో ఉండి, కూలి పోయే ప్రమాదం లో ఉన్నందున అట్టి స్థానంలో నూతనంగా కరెంటు స్తంభాలు వెయాలని, స్థానిక కార్పొరేటర్ మరుపల్ల రవి రంగసాయిపేట ఎలక్ట్రికల్ ఏఈ సంపత్ కి తెలియపరిచారు. కొన్ని ప్రాంతాలలో స్తంభాలు దూరంగా ఉండటం వలన గాలి దుమారం వచ్చినప్పుడు తీగలు ఊగడం వలన తరచుగా కరెంటు పోతుందని, దీనివలన ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటురన్నారని, కొన్ని స్తంభాలకు రెండు వైర్లు ఉన్నాయని, మూడు వైర్లు అమర్చాలని కోరినారు. స్పందించిన ఏ ఈ సంపత్ ఉర్సు, రజకవాడ, కుమ్మరి, వాడ లలో పర్యటించి వంగిన స్తంభాలను, శిథిలవస్తులో ఉన్న స్తంభాలను, తొలగించి నూతనంగా కరెంటు స్తంభాలు ఏర్పాటు చేస్తామని, లైన్ మెన్ కు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో లైన్ మెన్, స్థానికులు, పేర్న నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

## సైన్స్‌తోనే సమాజ పురోగతి



**నూతనకల్, ఫిబ్రవరి 28 (నినాదం న్యూస్)**
మండల పరిధిలోని నాగార్జున ఉన్నత పాఠశాల అంతర్జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా బుధవారం విద్యార్థులకు వారి ఆలోచనలకు దీటుగా పలు ప్రయోగాలు చేసి ప్రదర్శించారు. కరస్పాండెంట్ వెంకన్న గౌడ్ మాట్లాడుతూ నూతన వైజ్ఞానిక ఆవిష్కరణతో మానవుడి జీవన ప్రయాణం సుఖమయంగా మారిందని మనిషి చంద్రలోకాన్ని జయించి ఇలను ఇంద్రలోకంగా మార్చి ప్రపంచానికి అరచేతుల్లో బంధించాడు సాంకేతిక వైజ్ఞానిక రంగంలో ప్రగతి ప్రధాన పురోగమిస్తూ మానవుడే మహానీయుడయ్యాడన్నారు. దీనికి అంతటి కారణం సైన్స్ ఎంతో మంది శాస్త్రవేత్తలు కృషి ఫలితమే నాడు మనం అనుభవిస్తున్నామని విద్యార్థులకు సూచించారు. అనంతరం ప్రయోగాలు ప్రదర్శించిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది యాదగిరి, రమేష్ ,మతిన్, రాజేశ్వరి, రామన్న, శ్రీలత, యశ్వంత్, విద్యార్థులు, పాల్గొన్నారు.

# ఇంటర్ పరీక్షా కేంద్రాలను సందర్శించిన సీపీ



**వరంగల్ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 28 (నినాదం న్యూస్)**
ఫిబ్రవరి 28 నుండి ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రారంభం కావడంతో ఇంటర్ పరీక్షలు నిర్వహిస్తున్న పరీక్షా కేంద్రాలను వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ క్షేత్ర స్థాయిలోపరిశీలించారు. ఈ సందర్భంగా పరీక్షలు నిర్వహిస్తున్న కేంద్రాల వద్ద పోలీస్ బందోబస్తుతో పాటు పరీక్షలు సజావుగా జరిగేందుకు అధికారులు తీసుకుంటున్న చర్యలపై పోలీస్ కమిషనర్ పర్యవేక్షంచారు. పరీక్షలను పురస్కరించుకొని పరీక్షలు జరుగుతున్న పరీక్షా కేంద్రాల పరిసరాలపై పోలీసులతో పాటు, ఇన్విజిలెటర్లు దృష్టి పెట్టాలని, సెక్షన్ 144 అమలు లో ఉన్నందున పరీక్షా కేంద్రాల పరిసరాల్లో ప్రజలు గుంపులు ఉండకుండా జాగ్రత్త పడాలని, అలాగే అనుమతులు లేకుండా సభలు సమావేశాలు నిర్వహించడం చేయరాదని, ముఖ్యంగా పరీక్షలు జరుగుతున్న సమయంలో పరీక్షా కేంద్రాల పరిసరాలలోని జిరాక్స్ సెంటర్లను మూసి వేయాలని, ముఖ్యంగా సిసి కెమెరాల పనితీరుపై సంబందిత పరీక్షా కేంద్రం అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేశించాలని, పోలీస్ కమిషనర్ తెలిపారు.

## మాస్టర్ మైండ్స్ స్కూల్‌లో ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం...

**కోదాడ, ఫిబ్రవరి 28 (నినాదం న్యూస్)**



పాఠశాల స్థాయిలో పిల్లలలో దాగి ఉన్న నైపుణ్యాన్ని వెలికి తీయడానికి ఇటువంటి వైజ్ఞానిక ప్రదర్శనలు దోహద పడతాయని ప్రిన్సిపల్ పొట్ట కిరణ్ కుమార్ అన్నారు. బుధవారం కోదాడ పట్టణంలోని మాస్టర్ మైండ్స్ స్కూల్ లో జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా నిర్వహించిన వైజ్ఞానిక ప్రదర్శనను ఆయన ప్రారంభించి మాట్లాడారు. విద్యార్థులు శాస్త్రీయ దృక్పథం అలవర్చుకోవాలన్నారు. శాస్త్ర వేత్తలు జీవితాలు త్యాగం చేసి భావితరాలకు సౌకర్యాలు కల్పించాలన్నారు. విద్యార్థులు సైన్స్ పై మక్కువ పెంచుకొని పరిశోధన రంగాల వైపు మళ్ళా లని కోరారు. ఈ సందర్భంగా విద్యార్థులు చంద్రయాన్, గుండె పనితీరు, ఉపిరితిత్తుల పనితీరు, టర్బైన్, సోలార్ సిస్టమ్, అగ్నిపర్వతం, ఇరిగేషన్ ప్రాజెక్ట్స్ లు, వాటర్ సైకిల్, ఏటీఎం మిషన్, స్టీమ్ పవర్ వంటి 84రకాలైన ఉత్తమమైన ప్రదర్శనలను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో సైన్స్ ఉపాధ్యాయులు మల్లేశ్వరరావు, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# రోటరీ క్లబ్ ఆఫ్ వరంగల్ సెంట్రల్ వారి ఆధ్వర్యంలో తోపుడు బండ్ల పంపిణీ



**వరంగల్ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 28 (నినాదం న్యూస్)**
హనుమకొండ హంటర్ రోడ్ లోని రోటరీ క్లబ్ హాల్ లో రోటరీ క్లబ్ వరంగల్, రోటరీ క్లబ్ మొయినాబాద్ వారి ఆధ్వర్యంలో బుధవారం చిరు వ్యాపారస్తులకు తోపుడు బండ్లు పంపిణిని చేసే కార్యకమంలో ముఖ్య అతిథిగా పాల్గొని తోపుడు బండ్లును పంపిణీని చేసిన వర్ధన్నపేట శాసనసభ్యులు,మాజి ఐపీఎస్ అధికారి కె ఆర్ నాగరాజు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోటరీ క్లబ్ వరంగల్, రోటరీ క్లబ్ మొయినాబాద్ ఇంత గొప్ప పని చేస్తున్నందుకు మన రోటరీ క్లబ్ ఫ్యామిలీ అందరి కి ముందుగా హార్ధిక శుభాకాంక్షలు తెలియజేస్తూన్నాను. నన్ను కూడా రోటరీ క్లబ్ మెంబర్ గా నియామకం చేసుకొని, ఇలాంటి కార్యక్రమాలకు నన్ను ఆహ్వానించి నా చేతుల మీదగా నా గురువు తెలంగాణ మాజీ డిజిపి అనురాగ్ శర్మ తో కలిసి పంపిణీ చేయటం చాలా సంతోషకరమని, రోటరీ ఫ్యామిలీ ముందు ముందు ఇలాంటి కార్యక్రమాల చేపట్టాలని, ఆయన అన్నారు. అనంతరం రోటరీ క్లబ్ వారు ఎమ్మెల్యే ని ఘనంగా శాలువాతో సన్మానించినారు.
ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ ముఖ్య అతిథి గుండి ఉదయ్ పిలాని, రోటరీ క్లబ్ అసిస్టెంట్ గవర్నర్ యస్ శ్రీకాంత్, ఆర్‌సి వరంగల్ సెంట్రల్ ప్రెసిడెంట్ జులూరి కృష్ణమూర్తి, ఆర్‌సి వరంగల్ సెంట్రల్ సెక్రెటరీ బండారి కుమారస్వామి, మొయినాబాద్, ఆర్‌సి లేక్ ప్రెసిడెంట్ రిటైర్డ్ డీజీపీ అనురాగ్ శర్మ, మొయినాబాద్ ఆర్‌సి లేక్ సెక్రెటరీ వోడీల రాజశేఖర్, చంద్రమౌళి రోటరీ క్లబ్ సభ్యులు,తోపుడు బండ్ల అందుకుంటున్న ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాల అవగాహన సదస్సుపై క్విజ్ పోటీలు



**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 28 (నినాదం న్యూస్)** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని జంగేడు కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో ఆర్బిఐ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాలలో భాగంగా విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో ప్రతిభ కనబరిచిన 15 మంది విద్యార్థులకు జిల్లా లీడ్ బ్యాంక్ అధికారి తిరుపతి బహుమతులు అందజేశారు. ప్రతి ఒక్కరూ ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన పెంపొందించుకొని, ఆర్థిక క్రమశిక్షణ పాటించాలని జిల్లా లీడ్ బ్యాంకు అధికారి తిరుపతి అన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి ఆర్థిక అక్షరాస్యత పై అవగాహన కల్పించడానికి ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 26 నుండి మార్చి 01 వరకు ఆర్.బి.ఐ ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాలను నిర్వహిస్తుందన్నారు. ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పొదుపు పథకాలపై, డిజిటల్ లావాదేవీలపై, సైబర్ క్రైమ్ నేరాల పై అవగాహన కలిగి ఉండాలన్నారు. ఆర్థిక అక్షరాస్యత వల్ల జీవితంలో ఉన్నతమైన స్థానానికి చేరుకోవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్‌తో పాటు ఎఫ్ఎల్‌సి కంట్రోలర్ తదితరులు పాల్గొన్నారు..

## ఇంటర్మీడియట్ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి

- విద్యార్థులకు పరీక్షా కేంద్రాల్లో మౌలిక వసతులు కల్పించాలి
- జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్



**వనపర్తి జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 28 (నినాదం న్యూస్)** వనపర్తి జిల్లాలో ప్రారంభమైన ఇంటర్మీడియట్ పరీక్షలను ప్రశాంత వాతావరణంలో పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా. కలెక్టర్ సూచించారు బుధవారం జిల్లాకేంద్రంలోని ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలలో నిర్వహిస్తున్న ఇంటర్మీడియట్ పరీక్షా కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. పరీక్షల నిర్వహణ తీరును, పరీక్షా కేంద్రంలో విద్యార్థులకు కల్పించిన మౌలిక వసతులను పరిశీలించారు. పరీక్ష కేంద్రాల్లో విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని రకాల మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేయాలని సూచించారు. పరీక్ష జరుగుతున్న తీరుపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. మొత్తం ఎంతమంది విద్యార్థులు హాజరయ్యారు, ఎంతమంది విద్యార్థులు పరీక్షకు గైర్హాజరు అయ్యారని ఇంటర్మీడియట్ నోడల్ అధికారి ని ప్రశ్నించారు. స్పందించిన అధికారి ఈరోజు జిల్లావ్యాప్తంగా జరిగిన ఇంటర్మీడియట్ పరీక్షలకు 6940 మంది విద్యార్థులు హాజరు కావాల్సి ఉండగా 6627 మంది విద్యార్థులు పరీక్షలు హాజరయ్యారని, 313 మంది విద్యార్థులు గైర్హాజరు అయినట్లు తెలిపారు. ఇంటర్మీడియట్ నోడల్ అధికారి సి.మద్దిలేటి కలెక్టర్ వెంట ఉన్నారు.

## కోదాడ ఎంపీపీగా మల్లెల రాణి ఏకగ్రీవ ఎన్నిక

- మండలాన్ని అభివృద్ధిలో తీసుకెళ్లేందుకు ప్రజలు అధికారులు సహకరించాలి

**కోదాడ, ఫిబ్రవరి 28 (నినాదం న్యూస్)**



కోదాడ మండల ఎంపీపీగా మల్లెల రాణిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గత నెలలో కోదాడ ఎంపీపీ కవితా రెడ్డి పై అవిశ్వాస తీర్మానం కు సిద్ధం కాగా ఆమె ముందస్తుగా రాజీనామా చేశారు. కాగా అధికారులు వైస్ ఛైర్మన్ మల్లెల రాణి బ్రహ్మయ్య కు ఇంఛార్జి ఎంపీపీ గా బాధ్యతలు అప్పగించారు. కాగా మంగళవారం పాలకవర్గం సమావేశం నిర్వహించి ఎంపీపీ ఎన్నిక ఆర్డీవో సూర్యనారాయణ నిర్వహించారు. మొత్తం మండలంలో 11 మంది ఎంపీటీసీలు ఉండగా ఇద్దరు చనిపోయారు.మిగతా 9 మంది హాజరు కావాల్సి ఉండగా బీఆర్ఎస్ పార్టీ కి చెందిన గుడిబండ, కాపుగల్లు 1, కూచిపూడి ఎంపీటీసీ లు హాజరు కాలేదు.మిగతా ఆరుగురు సభ్యులు హాజరై మల్లెల రాణి బ్రహ్మయ్య ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎన్నిక అనంతరం ఆర్డిఓ సిహెచ్ సూర్యనారాయణ ఆమెకు నియామకం పత్రాన్ని అందజేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ. తన ఎంపికకు సహకరించిన మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి ఎమ్మెల్యే పద్మావతి మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్రావు ,జడ్పిటిసి కృష్ణకుమారి శేషు,నాయకులు పాండురంగ రావు, ఎర్నేని బాబు, సిహెచ్. లక్ష్మీనారాయణ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు తుమాటి వరప్రసాద్ రెడ్డి,వంగవీటి రామారావు పాలకవర్గ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు. మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే పద్మావతి ల సహకారంతో మండలాన్ని అభివృద్ధి చేస్తానన్నారు. ఈ సందర్భంగా ఎంపీపీగా బాధ్యతలు చేపట్టిన మల్లెల రాణి బ్రహ్మయ్యను కాంగ్రెస్ పార్టీ నాయకులు పాలకవర్గ సభ్యులు మిత్రులు బంధువులు పూలమాలలు శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి ఎంపీడీవో రామచంద్రరావు, ఎంపీఓ పాండురంగన్న యాదవ్, పి ఎస్ చైర్మన్ ఓరుగంటి శ్రీనివాస్ రెడ్డి, వైస్ చైర్మన్ బుడిగం నరేష్, సాదినేని అప్పారావు, కాటంరెడ్డి ప్రసాద్ రెడ్డి, పూర్ణచంద్రరావు, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలి

- బాధ్యతలు చేపడుతున్న చిన్నారెడ్డికి శుభాకాంక్షలు
- జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాజేంద్రప్రసాద్ యాదవ్

**వనపర్తి జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 28 (నినాదం న్యూస్)** వనపర్తి పట్టణ కేంద్రంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు వనపర్తి టౌన్ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కదిరే రాములు అధ్యక్షతన ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో రాజేంద్రప్రసాద్ యాదవ్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాట్లాడుతూ వనపర్తి నియోజకవర్గ ముద్దుబిడ్డ డాక్టర్ జి చిన్నారెడ్డి ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు బాధ్యత రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకులు సోనియాగాంధీ రాహుల్ గాంధీ మల్లికార్జున కార్గే యావత్ మంత్రి వర్గానికి ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా శాసనసభ్యులందరికీ ధన్యవాదాలు తెలుపుతూ డాక్టర్ జి చిన్నారెడ్డి శుభాకాంక్షలు తెలిపారు అనంతరం కేంద్ర ప్రభుత్వం చేస్తున్న ఆరోపణలను తిప్పికొడుతూ రానున్న పార్లమెంట్ ఎలక్షన్లలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించడం జరిగింది, రెండు కోట్ల ఉద్యోగాలు సంవత్సరానికి భర్తీ చేస్తామని చెప్పి దేశయువతను మోసం చేసిందని, కులం మతం మత్తులో దింపుతూ యువతను పాడు చేస్తుందని తెలిపారు, రాహుల్ గాంధీ పైన సోషల్ మీడియా వేదికగా చేస్తున్న తప్పుడు ప్రచారాలను తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు, రేపు ప్రజాభవన్ లో డాక్టర్ జి చిన్నారెడ్డి రాష్ట్ర ప్రణాళిక సంఘ ఉపాధ్యక్షులుగా బాధ్యతలు తీసుకుంటున్న సందర్భంగా కార్యకర్తలు పెద్ద ఎత్తున రేపు అనగా 29 తేదీ హైదరాబాద్కు లోని మహాత్మ జ్యోతిబాయ్ పూలే ప్రజా భవన్‌కు తరలిరావాలని తెలిపారు. అదేవిధంగా రాజీవ్ గాంధీ పంచాయతీ రాజ్ సంఘటన విభాగానికి సంబంధించిన రాష్ట్ర స్థాయి సదస్సు హైదరాబాదులోని మల్లికా గార్డెన్ లో ప్రస్తుత ప్రజాప్రతినిధులు మాజీ ప్రజాప్రతినిధులు జిల్లాకు వంద మంది చొప్పున తరలిరావాలని పిసిసి నుండి ఆదేశించడం జరిగింది మార్చ్ రెండవ తేదీన ఉదయం 10:00 నుండి సా 5:00 జరిగే ఈ సభకు ముఖ్యమంత్రి రానున్నట్లు తెలిపారు ఈ సభను విజయవంతం చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో వనపర్తి పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ కదిరే రాములు,బిసి సెల్ జిల్లా అధ్యక్షులు కోట్ల రవి,కాంగ్రెస్ ఫిషర్మెన్ జిల్లా చైర్మన్ నందిమల్ల యాదయ్య, వనపర్తి టౌన్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ బి.కృష్ణ,మైనార్టీ సీనియర్ నాయకులు ఖమర్ మీయా, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చీర్ల జనార్దన్ సాగర్,రాగి వేణు, మండల అధ్యక్షులు వెంకట్ నారాయణ,పెంటన్న, భాస్కర్, రిటర్మెంట్ ఉద్యోగ సంఘం అధ్యక్షులు వేణచారి,జిల్లా యువజన కాంగ్రెస్ నాయకులు



ఎంకజానంపేట నాగరాజు, యువజన కాంగ్రెస్ టౌన్ అధ్యక్షులు రాగి అక్షయ్, జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ చంద్రశేఖర్, మైనార్టీ నాయకులు సామద్,సేవాదళ్ జిల్లా అధ్యక్షులు జాన్ ఎం.డి ఇర్షద్,దారపోగు శివకృష్ణ ద్వారా పోగు శివ గద్వాల ఆంజనేయులు, బాలరాజు ,సందీప్, నరసింహ అబ్దుల్లా,ఎన్ ఎస్‌యుఐ వెంకటేష్,ఎంట్ల రవి,పాత కోట రవీందర్,తదితరులు పాల్గొన్నారు.

# కేవీపీఎస్ డైరీ ఆవిష్కరించిన డీఎస్పీ

- యువతను సన్మార్గంలో నడిపించాలి
- కాటారం డిఎస్పి రామ్మోహన్ రెడ్డి

**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 28 (నినాదం న్యూస్)** కాటారం డిఎస్పి రామ్మోహన్ రెడ్డి చేతుల మీదుగా కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం డైరీ నీ ఆవిష్కరించడం జరిగింది ఈ సందర్భంగా కెవిపిఎస్ జిల్లా అధ్యక్షుడు ఇసునం మహేందర్ మాట్లాడుతూ కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం ఏర్పడిన 24 సంవత్సరాల కాలంలో సమాజంలో అసమానతలు ఉండకూడదని కుల వివక్ష,లింగ వివక్ష నేరం అని బడుగు బలహీన వర్గాల ప్రజలు ఆత్మగౌరవంగా జీవించాలని అనేక కార్యక్రమాల ద్వారా ప్రజలను చైతన్య పరుస్తూ వచ్చిందని అదేవిధంగా సమాజంలో వివక్ష కనుమరుగు కావాలంటే కులాంతర వివాహాలు జరగాలని వారికి ప్రభుత్వమే ఆర్థిక ప్రోత్సాహాన్ని అందించి ప్రోత్సహించాలని కులాంతర వివాహితుల ప్రోత్సాహకం జీవో నెంబర్ 12 ను పోరాడి సాధించిందని అదేవిధంగా దళితులు ఆర్థికంగా ఎదిగి ఆత్మగౌరవంతో జీవించడానికి ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ చట్టాన్ని పోరాడి సాధించిందని బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి దోహదపడే అనేక కార్యక్రమాలు కెవిపిఎస్ చేసిందని అన్నారు. అదేవిధంగా డిఎస్పి రామ్మోహన్ రెడ్డి గారు మాట్లాడుతూ కెవిపిఎస్ డైరీ ప్రజలకు చాలా ఉపయోగకరంగా ఉంటుందని డైరీలో మహనీయుల జీవిత



ముఖ్య ఘట్టాలతో పాటు సమాజాన్ని చైతన్యపరిచే విధంగా ఫోక్సో చట్టం, విద్య హక్కు చట్టం, సమాచార హక్కు చట్టం, షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి నిధి చట్టం, అత్యాచారాల నిరోధక చట్టం, కేసులు సెక్షన్లు, అట్రాసిటీ చట్టం అదేవిధంగా రాజ్యాంగం లోని ముఖ్యమైన ఆర్టికల్స్ లాంటి సమాచారం ఉందని ఇలాంటి డైరీల వల్ల చట్టాల పైన ప్రజలు అవగాహన కలిగి నేర ప్రవృత్తికి దూరంగా ఉండే అవకాశం ఉందని అదేవిధంగా సామాజిక కార్యక్రమాల ద్వారా ప్రజలను చైతన్య పరుస్తూ యువతను సన్మార్గంలో నడిపించే కార్యక్రమాలు చేయాలని అలాంటి విషయంలో మా సాకారం మీకు ఎల్లవేళలా ఉంటుందని అన్నారు ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఆత్కూరి శ్రీకాంత్, సుధాకర్, రజనీకాంత్, తిరుపతి తదితరులు ఉన్నారు.

## బండి సంజయ్‌పై కోడిగుడ్డు దాడి..

- పోలీసులపై ఆగ్రహం వ్యక్తం చేసిన బండి సంజయ్



**భీమదేవరపల్లి, ఫిబ్రవరి 28 (నినాదం న్యూస్)** వంగర గ్రామంలో విలేకరుల సమావేశం అనంతరం గ్రామంలో తన యాత్రను కొనసాగిస్తుంటే బిజెపి శ్రేణులపై గుర్తు తెలియని వ్యక్తులు కోడిగుడ్లతో దాడి చేశారు.. బండి సంజయ్‌కి అతి సమీపంగా ఉన్న కెమెరా పై కోడుగుడ్డు పడడంతో బిజెపి శ్రేణులు అప్రమత్తమై వారిని పట్టుకున్న ప్రయత్నం చేశారు. కానీ వారెవరు దొరకలేదు. దీనితో బండి సంజయ్ పోలీసులపై అసహనం వ్యక్తం చేస్తూ వారితో వాగ్వాదానికి దిగాడు. మీ భద్రత మాకు అవసరం లేదంటూ వెంటనే వెళ్లి పోవాలని పోలీసులపై సీరియస్ అయ్యారు. ఇంతమంది పోలీసులు ఉండి కూడా కనీసం కోడిగుడ్లు విసిరే వారిని నిలువరించకపోవడం ఏంటని ఇలాంటి సోప్టాప్ భద్రత తనకు అవసరం లేదని తన భద్రతను తన కార్యకర్తలే చూసుకుంటారని వెంటనే పోలీసులు వెళ్లిపోవాలని పోలీసులతో అన్నాడు. అనంతరం మండల కేంద్రమైన ముకునూరులో తన యాత్ర కొనసాగింది. ఇకనుండి పక్కనే ఎల్కతుర్తి మండలం నకు యాత్ర చేరుకుంది.

## బల్దియాలో రెవెన్యూ (పన్నుల) సమస్యల మేళా

- పన్నుల సంబంధ సమస్యలపై 9 దరఖాస్తుల స్వీకరణ

**వరంగల్ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 28 (నినాదం న్యూస్)** బల్దియాలో నిర్వహించిన పన్నుల (రెవెన్యూ) సమస్యల పరిష్కార మేళా లో కాశీబుగ్గ సర్కిల్ పరిధికి సంబందించి 05, ఖాజీపేట సర్కిల్ పరిధికి సంబందించిన 04 దరఖాస్తులు మొత్తం 09 దరఖాస్తులు స్వీకరించినట్లు అదనపు కమీషనర్ అనిసుర్ రషీద్ తెలిపారు.ప్రతి బుధవారం బల్దియా ప్రధాన కార్యాలయం లో పన్నుల(టాక్స్) మేళా నిర్వహిస్తున్నామని,ఇట్టి కార్యక్రమం లో నూతన ఇంటి నిర్మాణం యొక్క ఇంటి పన్ను,ఇంటి పన్ను



సవరణ,ఇంటి యజమాని పేరు సవరణ,ఇంటి నెంబర్ సవరణ, ఖాళీ స్థలానికి పన్ను విధింపు, ఖాళీ స్థలం పన్ను నుండి ఇంటి పన్ను మార్పు తదితర సమస్యల పై దరఖాస్తు సమర్పిస్తే పరిష్కరిస్తామని ఈ సందర్భం గా అదనపు కమీషనర్ చెప్పారు. ఈ కార్యక్రమంలో సూపరిండెంట్ అనిల్, సీనియర్ అసిస్టెంట్ ఇజ్రాయిల్ తదితరులు పాల్గొన్నారు.

## నాగమ్మ గుడి పూజ కార్యక్రమంలో పాల్గొన్న స్థానిక కార్పొరేటర్ జక్కుల



**వరంగల్ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 28 (నినాదం న్యూస్)** గ్రేటర్ వరంగల్ మున్సిపాలిటీ కార్పొరేషన్ పరిధిలోని పశ్చిమ నియోజకవర్గం లోని వరంగల్ కాజీపేట పట్టణం 62వ డివిజన్ సోమిడి రేణుకఎల్లమ్మతల్లి గుడి ప్రాంగణంలో బుధవారం నూతనంగా నాగమ్మగుడి, భూమి పూజ కార్యక్రమం ఆలయ నిర్మాణదాత మంతుర్తి మహేందర్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న స్థానిక కార్పొరేటర్ జక్కుల రమా రవీందర్ యాదవ్.ఈ కార్యక్రమంలో ఐయినవోలు రాధాకృష్ణశర్మ, కరుణాకర్, స్థానికులు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు పరిశోధన రంగాలను ఎంచుకోవాలి

- ప్రయోగాత్మక పాఠాలతోనే పరిశోధనపై ఆసక్తి...
- కిట్స్ అకడమిక్ డైరెక్టర్

**కోదాడ, ఫిబ్రవరి 28 (నినాదం న్యూస్)** డాక్టర్ సిహెచ్ నాగార్జున రావు విద్యార్థులు పరిశోధన రంగాలను ఎంచుకోవాలని కోదాడ కిట్స్ ఇంజనీరింగ్ కళాశాల అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ సిహెచ్ నాగార్జున రావు అన్నారు. బుధవారం కోదాడ కిడ్స్ మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా



విద్యార్థులు ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్ ప్రారంభించి మాట్లాడారు. శాస్త్రవేత్తల త్యాగాలతోనే నేడు సాంకేతిక పరిజ్ఞానం అభివృద్ధి చెందిందన్నారు. అధ్యాపకులు పాఠ్యాంశాలను ప్రయోగాలతో బోధించాలన్నారు. ప్రయోగాల బోధనతోనే విద్యార్థులకు సైన్స్ పై ఆసక్తి పెరుగుతుంది అన్నారు. సైన్స్ ఫలాలు సామాన్య ప్రజలకు అందేలా కృషి చేయాలన్నారు శాస్త్రవేత్తల ఆశయాలను సాధించాలని పిలుపునిచ్చారు కళాశాల చైర్మన్ నీలా సత్యనారాయణ చరవాణి ద్వారా విద్యార్థులకు జాతీయ సైన్స్ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో వివిధ విభాగాధిపతులు అధ్యాపకులు పాల్గొన్నారు.

## ఇంటర్ పరీక్షలు ప్రారంభం

- విద్యార్థులకు శాపంగా మారిన ఒక నిమిషం నిబంధన.
- పరీక్ష రాయలేకపోయినా ముగ్గురు మిర్యాలగూడ విద్యార్థులు

**మిర్యాలగూడ, ఫిబ్రవరి 28 (నినాదం న్యూస్)** పకడ్బందీ ఏర్పాట్ల నడుమ ఇంటర్మీడియట్ పరీక్షలు మిర్యాలగూడ పట్టణంలో బుధవారం ప్రారంభమయ్యాయి. ఇంటర్ ప్రథమ సంవత్సరం లాంగ్వేజ్ 2. పరీక్ష ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు జరిగింది. మిర్యాలగూడ లో ఏడు పరీక్షా కేంద్రాలు మిర్యాలగూడ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, చర్చి రోడ్డు లో గల కే.ఎల్.ఎన్. జూనియర్ కళాశాల, వాగ్దేవి జూనియర్ కళాశాల, సాకేత (కె.ఎల్.ఎన్ బాలికల) కళాశాల, సీనాప్సి జూనియర్ కళాశాల, టాకా రోడ్డులో గల శ్రీ గౌతమి జూనియర్ కళాశాల, హనుమాన్ పేట బైపాస్ రోడ్డులో గల సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ జూనియర్ కళాశాల (పాత వాసవి కళాశాల భవనం) పరీక్ష కేంద్రాలుగా ఏర్పాటు చేయగా ప్రతి పరీక్ష కేంద్రంలో సుమారు 250 నుంచి 300 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారు. సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ జూనియర్ కళాశాలలో లోని పరీక్ష కేంద్రానికి 340 మంది విద్యార్థులు పరీక్షకు కేటాయించారు." ఒక్క" నిమిషం ఆలస్యమైనా



పరీక్ష కేంద్రంలో అనుమతించమనే ఇంటర్ బోర్డు నిబంధన విద్యార్థులకు శాపంగా మారిందని పలు విద్యార్థి సంఘాలు ఆరోపిస్తున్నారు. నల్గొండ జిల్లా మిర్యాలగూడ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల పరీక్ష కేంద్రంలో ఒక నిమిషం నిబంధనతో ముగ్గురు విద్యార్థులు "పరీక్ష" రాయలేకపోయారు. ఇంటర్ బోర్డు నిబంధనలతో పరీక్ష కేంద్రంలోకి విద్యార్థులను అనుమతించకపోవడంతో విద్యార్థులు ఏడ్చుకుంటూ వెనుక తిరిగారు. ఒక్క నిమిషం నిబంధనను తొలగించాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు. ఇంటర్ బోర్డు అధికారులు ఏ మేరకు స్పందిస్తారో వేచి చూడాల్సిందే. ఇది ఇలా ఉండగా పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్లను అమలు చేశారు. అదేవిధంగా పరీక్ష జరిగే సమయంలో పట్టణంలోని అన్ని జిరాక్స్ సెంటర్లు మూసి వేయించారు. పరీక్ష కేంద్రంలోకి ఎలక్ట్రానిక్ పరికరాలను, మొబైల్ ఫోన్లను అనుమతించకపోవడంతో ప్రతి విద్యార్థికి తనిఖీ చేసి కేంద్రంలోకి పంపారు.

# స్థానిక సంస్థల ఉప ఎన్నికకు రాజకీయ పార్టీలు సహకరించాలి

- ఎన్నికల అధికారి తేజస్సునందులాల్ పవార్

**వనపర్తి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 28 (నినాదం న్యూస్)** బుధవారం సాయంత్రము కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం ఏర్పాటు చేసి స్థానిక సంస్థల ఉప ఎన్నిక నిర్వహణ ఏర్పాట్లు, ఓటరు జాబితా పై చర్చించారు. మహబూబ్‌నగర్ స్థానిక సంస్థల ఉప ఎన్నిక నిర్వహించేందుకు ఫిబ్రవరి, 26 న ఎన్నికల ప్రవర్తన నియమావళి అమల్లోకి వచ్చిందని తెలిపారు.మార్చి, 4న నోటిఫికేషన్ విడుదల అవుతుందని 11వ తేది వరకు నామినేషన్లు వేయవచ్చు అన్నారు. ఉమ్మడి మహబూబ్ నగర్ స్థానిక సంస్థల ఎన్నికలు ఉన్నందున నామినేషన్లు, ఉపసంహరణ మహబూబ్ నగర్‌లోనే ఉంటుందని తెలిపారు. 12నా నామినేషన్ల పరిశీలన, మార్చి 14న ఉపసంహరణ ఉంటుందని తెలిపారు. మార్చి, 28వ తేదీన ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందన్నారు.ఏప్రిల్ 2వ తేదీన ఓట్ల లెక్కింపు ఉంటుందని తెలిపారు. వనపర్తి జిల్లాకు సంబంధించిన స్థానిక సంస్థల ప్రతినిధులు ఎంపిటిసిలు, జడ్పీటిసిలు, కౌన్సిలర్లు, శాసనసభ్యులు, పార్లమెంట్ సభ్యులు ఇందులో ఓటర్లు గ ఉంటారని తెలిపారు. ఓటరు జాబితా ఇవ్వడం జరుగుతుందనీ, ఎవరిదైనా ఓటరు జాబితాలో పేర్లు లేకున్నా, మార్పు చేర్పులు ఉన్నా ఫారం 17 ద్వారా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.అసెంబ్లీ ఎన్నికల్లో ఏ విధమైన ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలు లో ఉంటుందో అదేవిధంగా ప్రవర్తన నియమావళి స్థానిక సంస్థల ఎన్నికల్లో ను ఉంటుందని తెలియజేశారు. ప్రచారానికి సంబంధించి ఎలాంటి అనుమతులు కావాలన్నా అన్ని పార్టీలకు సమాన అవాకాశాలు ఇస్తు పారదర్శకంగా అనుమతులు ఇవ్వడం జరుగుతుందన్నారు. వనపర్తి జిల్లాకు సంబంధించిన స్థానిక సంస్థల ఓటర్లకు పోలింగ్ స్టేషన్ వనపర్తి ఆర్డీవో కార్యాలయంలో ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఎన్నికలు ప్రశాంతంగా పారదర్శకంగా నిర్వహించేందుకు అందరూ సహకరించాలని కోరారు. ఈ సమావేశంలో ఆర్డీవో పద్మావతి, రాజకీయ పార్టీల తరఫున బిఆర్ఎస్ నుండి సయ్యద్



జమీల్ ఎంఐఎం నుండి ఎంఏ రహీం బిజెపి నుండి దాసోజు ప్రవీణ్, సిపిఎం నుండి మండ్లరాజు టిడిపి నుండి డి. బాలరాజు ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ నుండి నందిమల్ల త్రినాథ్ ఎస్, వేనా చారి తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ రామభక్తుడే..

- దేవుళ్ళతో రాజకీయాలు చేయడం మంచిది కాదు
- బండి సంజయ్ ఎంపీగా నియోజకవర్గానికి చేసింది ఏమీ లేదు
- దళితులను రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేయడం సిగ్గుచేటు
- నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీ కమిటీలన్ని రద్దు
- హుజూరాబాద్ నియోజకవర్గం ఇంచార్జ్ వొడితల ప్రణవ్



**జమ్మికుంట, ఫిబ్రవరి 28 (నినాదం న్యూస్)**
తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన 70 రోజుల్లోనే ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారంటీలలో నాలుగు గ్యారెంటీలను అమలు చేసి ఇచ్చిన మాటను కాంగ్రెస్ పార్టీ నిలబెట్టుకున్నదని కాంగ్రెస్ పార్టీ హుజరాబాద్ నియోజకవర్గం ఇంచార్జ్ వొడితల ప్రణవ్ అన్నారు. బుధవారం హుజరాబాద్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ప్రణవ్ మాట్లాడుతూ, ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఇచ్చిన హామీలను తూచా తప్పకుండా నెరవేరుస్తుందని అందుకు నిదర్శనమే ఇప్పటి వరకు అమలు చేసిన నాలుగు పథకాల అమలే ఇందుకు నిదర్శనమని ఆయన అన్నారు. ఇప్పటివరకు మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ఆరోగ్యశ్రీ పథకం 5 లక్షల నుండి పది లక్షలకు గృహ జ్యోతి గ్యాస్ ధరను తగ్గించి ఇవ్వడమే లక్ష్యంగా ప్రభుత్వం పథకాన్ని ప్రారంభించినట్లు ఆయన అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేవెళ్లలో రెండు పథకాలను ప్రారంభించడం సంతోషంగా ఉందని దీనితో రాష్ట్రంలోని మహిళలు ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారని ఆయన తెలిపారు. కరీంనగర్ పార్లమెంటు సభ్యుడు బండి సంజయ్ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ పై చేసిన అనుచిత వ్యాఖ్యలు ఆయన విజ్ఞతకే వదిలేస్తున్నామని సంస్కారం ఉన్న ఏ వ్యక్తి కూడా ఇలాంటి పదాలను వాడరని అమ్మ ఎవరికైనా అమ్మే అని అలాంటి ఒక తల్లిని విమర్శిస్తూ మాట్లాడడం సిగ్గుచేటని ఆయన అన్నారు . ఇల్లంతకుంట రామాలయం అభివృద్ధి విషయంలో పొన్నం ప్రభాకర్ ఎంతో ప్రయత్నం చేశారని ప్రతి శ్రీరామనవమికి తను అధికారంలో ఉన్న లేకున్నా ఆలయానికి తన వంతు సహాయ సహకారాలు అందించే వారిని ఆయన కూడా రామ భక్తుడే అని అంతమాత్రాన ఆయన ఎక్కడ కూడా దేవుడిని వాడుకోలేదని ప్రణవ్ అన్నారు. రాజకీయాల్లోకి దేవుళ్ళను లాగడం మంచి సంస్కృతి కాదని రాముని అడ్డుపెట్టుకొని రాజకీయాలు చేయడం సరైన పద్ధతి కాదని ఆయన అన్నారు. దళిత బంధు విషయంలో ప్రభుత్వం త్వరలోనే ఒక నిర్ణయం తీసుకుంటుందని అనవసరంగా దళితులను రెచ్చగొట్టి వారిని ఇబ్బందులకు గురి చేయవద్దని దళిత బంధు లబ్ధిదారులు ఎవరు కూడా అధైర్య పడద్దని మీ అకౌంట్ లో ఉన్న డబ్బులు మీకే వస్తాయని ప్రభుత్వాలు మారిన మీకు అన్యాయం జరగదని ఆయన అన్నారు. కల్వల ప్రాజెక్ట్ విషయంలో అసెంబ్లీ సాక్షిగా నిర్మాణం చేపడతామని చెప్పి కనీసం మరమ్మత్తులకు డబ్బులు కూడా మంజూరు చేయలేదని చిత్తశుద్ధి లేని మాటలు మాట్లాడడం పద్ధతి కాదని ఆయన అన్నారు. అక్రమ భూతందాలు చేసేవారి విషయంలో ఎవర్ని ఉపేక్షించేది లేదని కచ్చితంగా ప్రభుత్వ భూములను ఆక్రమించుకున్న వారి నుండి భూములను తీసుకుంటామని ఎవర్ని వదిలిపెట్టే ప్రసక్తి లేదని ఆయన ఈ సందర్భంగా భూ కబ్జాదారులను హెచ్చరించారు. రానున్న ఎంపీ ఎలక్షన్లో కరీంనగర్ పార్లమెంటు సభ్యుడిగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపించాలని ఇప్పటినుండే ప్రతి కార్యకర్త కష్టపడి ఎంపీ అభ్యర్థి గెలుపు కోసం కృషి చేయాలని ఆయన తెలిపారు. అంతేకాకుండా ప్రస్తుతం హుజరాబాద్ నియోజకవర్గం లో ఉన్న అన్ని కాంగ్రెస్ పార్టీ కమిటీలను రద్దు చేస్తున్నామని త్వరలోనే నూతన కమిటీలను ఏర్పాటు చేస్తామని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి మెంబర్ పత్తి కృష్ణారెడ్డి మోలుగూరి సదయ్య సొల్లు బాబు ఎర్ర రమేష్ గూడెపు సారంగపాణి కొలిపాక శంకర్ పూదరి రేణుక చరణ్ పటేల్ రామారావు కొల్లూరు కిరణ్ సాహెబ్ హుస్సేన్ విల్సన్ రామచందర్ బండ సదానందం యూత్ కాంగ్రెస్ నాయకుడు తిప్పారపు సంపత్ సుంకరి రమేష్ సజ్జు విష్ణు దాసు గోపాల్ పొన్నగంటి మల్లయ్య కసుబోజుల వెంకన్న ఎర్ర సతీష్ రెడ్డి ముద్దమల్లరవి సలీం తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం



**జమ్మికుంట, ఫిబ్రవరి 28 (నినాదం న్యూస్)**
సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక బాలుర ఉన్నత పాఠశాల జమ్మికుంటలో సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా విద్యాశాఖ అధికారి సిహెచ్ .వి.ఎస్ జనార్ధన రావు సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలు గతంలో ఎన్నో ప్రభుత్వ పాఠశాలలో గమనించినప్పటికీ ఈ పాఠశాలలో సుమారు 100కు పైగా ఎగ్జిబిషన్ ప్రదర్శించడం అభినందనీయమని తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల సైన్స్ టీచర్లను ప్రత్యేకించి అభినందించారు. మండల విద్యాధికారి విడపు శ్రీనివాస్ మాట్లాడుతూ మండల కేంద్రంలో ప్రభుత్వ పాఠశాలలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించినందుకు ఉపాధ్యాయులకు, విద్యార్థులకు అభినందనలు తెలిపారు. ఈ వైజ్ఞానిక ప్రదర్శనకు పట్టణంలోని 13 ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల నుండి సుమారుగా 1000 మంది విద్యార్థులు తిలకించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆకుల సదానందం సైన్సు ఉపాధ్యాయులు వి స్రవంతి, కే ప్రతిభ పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## అయోధ్యకు ప్రయాణమైన రామ భక్తులు



**వెల్గటూర్, ఫిబ్రవరి 28 (నినాదం న్యూస్)**
అయోధ్యలో భవ్య రామ మందిర నిర్మాణం అనంతరం అయోధ్య రాముని దర్శనం కోసం భక్తులు పోటెత్తుతున్నారు.కొన్ని రోజుల క్రితం అయోధ్యకు బయలు దేరిన ప్రత్యేక రైల్ లో నియోజక వర్గం నుండి రామ భక్తులు అధిక సంఖ్యలో వెల్లి దివ్య దర్శనం చేసుకున్నారు.మళ్ళీ రెండవ దశ లో బుధవారం సికింద్రాబాద్ నుండి అయోధ్యకు వెళ్ళే ప్రత్యేక రైల్ లో ఉమ్మడి వెల్గటూర్ మండలం నుండి పలువురు రామ భక్తులు తరలి వెళ్ళారు.ప్రభుత్వం ఇలా ప్రత్యేక రైలు ను ఏర్పాటు చేసి రామ భక్తులకు భవ్య మందిర బాల రాముని దర్శనాన్ని కల్పించడం హర్షణీయమని మండలానికి చెందిన పలువురు భక్తులు పేర్కొన్నారు.రైల్ లో బయలు దేరిన దగ్గరి నుండి దర్శనం అనంతరం తిరుగు ప్రయాణం వరకు భక్తుల కోసం అన్ని సౌకర్యాలు, వసతులు కల్పించినట్టు నిర్వాహకులు తెలిపారు.

## త్యాగాలకు ప్రతీక సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్

- బంజారాల ఆరాధ్య దైవము సంతు శ్రీసేవాలాల్
- మాజీ మంత్రి ఎమ్మెల్యే గంగుల కమలాకర్



**కరీంనగర్, ఫిబ్రవరి 28 (నినాదం న్యూస్)**
త్యాగాలకు మారుపేరు సంత్ సేవాలాల్ మహారాజ్ అని, బంజారా లకు ఆరాధ్య దైవము సంత్ సేవాలాల్ మహారాజ్ అని,ఎమ్మెల్యే మాజీ మంత్రి కమలాకర్ అన్నారు.బుధవారం సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ 285వ జయంతి ఉత్సవాలను పురస్కరించుకుని స్థానిక సప్తగిరి కాలనీ లోని సంత్ సేవాలాల్ మందిర స్థలంలో నిర్వహించిన ఉత్సవాలకు ఎమ్మెల్యే గంగుల హాజరయ్యారు. మొదటగా సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఉత్సవాలను ప్రారంభించారు.ఈ సందర్భంగా గంగుల కమలాకర్ మాట్లాడుతూ సేవాలాల్ మహారాజ్ త్యాగాలకు ప్రతీక అని ధైర్యానికి మారుపేరు అని కొనియాడారు. దేశం కోసం బంజారాలు ప్రాణత్యాగాలు చేశారని అన్నారు.సంత్ సేవాలాల్ మహారాజ్ జీవిత చరిత్రను భావితరాలకు తెలియ చెప్పాల్సిన అవసరం ఉందని అన్నారు. తెలంగాణ రాష్ట్రం వచ్చాక ప్రభుత్వ ఆధ్వర్యంలోనే ఉత్సవాలు నిర్వహించమని అన్నారు జంతు హింస వద్దని, హిందూ ధర్మం కోసం దేశమంతా ప్రచారం చేసిన మహనీయుడు సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ అని తెలిపారు.బంజారాలు సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ మందిర, భవన నిర్మాణం చేసుకునేందుకు గాను ప్రభుత్వం నుంచి తీసుకొచ్చిన రూ. 30 లక్షల కేటాయించినట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మేయర్ వైల్ సునీల్ రావు ఎం పి టి సి తిరుపతి నాయక్, ఉత్సవ కమిటీ నాయకులు , లక్ పతి నాయక్, భాస్కర్ నాయక్, డిటీ నాయక్, బీమా సాహెబ్, తిరుపతి, రాజు నాయక్, రవి నాయక్, సంతోష్ నాయక్, శంకర్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## అల్ఫోర్స్‌లో ఘనంగా సైన్స్ కార్నివల్

**కరీంనగర్, ఫిబ్రవరి 28 (నినాదం న్యూస్)**



భారతరత్న నోబల్ అవార్డ్ గ్రహీత సర్.సివి.రామన్ సేవలు ఎంతో చారిత్రాత్మకమైనవని విశిష్టమైనవని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డావి నరేందర్ రెడ్డి స్థానిక వావిలాలపల్లిలోని అల్ఫోర్స్ స్కూల్ ఆఫ్ జెన్నెక్ట్స్ వేడుకగా నిర్వహించినటువంటి జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఏర్పాటుచేసినటువంటి అల్ఫోర్స్ సైన్స్ కార్నివల్ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరై వారు మాట్లాడారు. అంతకుముందు వారు సివి. రామన్ చిత్రపటానికి ఘనంగా పుష్పాంజలి ఘటించి ప్రారంభించారు. సివి.రామన్ చిన్నతనం నుండే వైజ్ఞానిక శాస్త్రంలో గొప్ప విషయాలను కనుగొన్నారని మరియు అద్భుతంగా రాణించారని వారు చెప్పారు. అందులో భాగంగానే నేడు మన దేశంలో వారు కనుగొనట్టువంటి రామన్ ఫెక్ట్ గుర్తించిన సందర్భంగా జరుపుకునేటువంటి జాతీయ వైజ్ఞానిక దినోత్సవంలో భాగంగా నేడు అల్ఫోర్స్ సైన్స్ కార్నివల్ అనే పేరుతో వైజ్ఞానిక ప్రదర్శనను చేపట్టడం జరిగినదని చెప్పారు. ఇందులో సుమారు 250 మంది విద్యార్థులు వివిధ ఆకర్షనీయమైన ఆలోచింప చేసే నమూనాలను రూపొందించి వీక్షకులకు సందర్శకులకు అత్యుత్తమంగా వర్ణించి చెప్పారు.సందర్శనకు వచ్చిన తల్లిదండ్రులు, విద్యార్థులు వర్ణించిన విధానాలకు ఆకర్షితులై అభినందిచారు. భవిష్యత్ లో మరిన్ని అత్యుత్తమ నమూనాలు రూపొందించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, తల్లిదండ్రులు ఉపాధ్యాయ భృందం పాల్గొన్నారు.

## జగిత్యాల మున్సిపల్ చైర్‌పర్సన్‌గా జ్యోతి



**జగిత్యాల, ఫిబ్రవరి 28 (నినాదం న్యూస్)**
మున్సిపల్ చైర్‌పర్సన్‌గా ఆడువాల జ్యోతి ఎన్నికయ్యారు. మంగళవారం జగిత్యాల మున్సిపల్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో జ్యోతి కి పలు పార్టీల సభ్యులు మద్దతు తెలపడంతో దాదాపు 30 మంది పార్టీ కౌన్సిలర్లతో పాటు మరో ఆరుగురు పార్టీ సూచించిన అభ్యర్థి కి మద్దతు తెలిపేందుకు విప్ కూడా జారీ చేశారు. అందులో విపరీకరించి 12 మంది ఆడువాలా జ్యోతి కి మద్దతు పలికారు. మంది వరకు టిఆర్ఎస్ సభ్యులు ఉన్నప్పటికి, టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి గా వాణి శ్రీనివాస్ ను ఎన్నుకునేందుకు సంపూర్ణ మద్దతు ఉన్నప్పటికి సమిడ్ల వాణి జ్యోతి పై ఒక ఓటు తేడాతో ఓడిపోయారు. నాటకీయ పరిణామాల మధ్య జ్యోతి గెలుపొందడంతో జగిత్యాల లో టిఆర్ఎస్ పార్టీకి కొలుకోలేని షాక్ తగిలింది. అయితే టిఆర్ఎస్ మినహా జ్యోతి కి కాంగ్రెస్, బిజెపి తోపాటు స్వతంత్రులు మద్దతు తెలిపి చైర్ పర్సన్ గా ఎన్నుకున్నారు.

## విద్యార్థులు లక్ష సాధన కోసం శ్రమించాలి

**జమ్మికుంట, ఫిబ్రవరి 28 (నినాదం న్యూస్)**



విద్యార్థులు నిర్దిష్ట లక్ష్యాలను ఏర్పరచుకొని వాటి సాధనకై శ్రమించాలని, సమాజానికి దిక్సూచిలా విద్యార్థులు ఎదగాలని హుజురాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ వొడితల ప్రణవ్ అన్నారు. బుధవారం జాతీయ సైన్స్ దినోత్సవ సందర్భంగా హుజురాబాద్ పట్టణంలోని శ్రీ చైతన్య కరికులం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శ్రీ కాకతీయ పాఠశాలలో ప్రిన్సిపాల్ మాట్ల సందీప్ కుమార్ ఆధ్వర్యంలో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా జరిపారు. విద్యార్థులు చేసిన సైన్స్ నమూనాలు ఆకట్టుకున్నాయి. ఈ దినోత్సవానికి ముఖ్యఅతిథిగా వొడితల ప్రణవ్ హాజరయ్యారు. ముందుగా సివీ రామన్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అనంతరం సైన్స్ ఎక్స్ పో (ఎగ్జిబిషన్)ను ఆయన ప్రారంభించి మాట్లాడారు. సైన్స్ మనిషి జీవితంలో ఒక భాగమని స్పష్టం చేశారు. విజ్ఞాన శాస్త్రానికి సీవీ రామన్ చేసిన సేవలను గుర్తు చేశారు. సైన్స్ ఎగ్జిబిషన్ లాంటి కార్యక్రమాలు నిర్వహించడం వల్ల విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీయవచ్చని అన్నారు. సివి రామన్, శ్రీనివాస రామానుజన్, అబ్దుల్ కలాం లాంటి వారిని ఆదర్శంగా తీసుకొని విద్యార్థులు ముందుకు సాగాలని సూచించారు. విద్యార్థులు ఎల్లప్పుడూ ఉపాధ్యాయులను తల్లిదండ్రులను గౌరవించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ మల్లెంపాటి శ్రీధర్, డైరెక్టర్ మల్లంపాటి శ్రీవిద్య ,ఏజీఎం రాజు, కోఆర్డినేటర్ ప్రవీణ్, డీన్ మంద శ్రీనివాస్, ప్రైమరీ ఇంచార్జీ తిరుమల, ప్రీ ప్రైమరీ ఇంచార్జీ స్రవంతి, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎంహెచ్‌డీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**జమ్మికుంట, ఫిబ్రవరి 28 (నినాదం న్యూస్)**
మున్సిపల్ పరిధిలోని గాంధీ చౌరస్తాలో మాదిగ హక్కుల దండోరా (ఎం హెచ్ డి) సంస్థ ఆవిర్భావన జరిగి మూడు వసంతాలు పూర్తి చేసుకుని నాలుగవ వసంతంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా ఎం.హెచ్.డి హుజురాబాద్ నియోజకవర్గ ఇన్చార్జి దొడ్డే రాజేంద్రప్రసాద్ ఆధ్వర్యంలో జమ్మికుంట గాంధీ చౌరస్తాలో ఎంహెచ్ డి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాలేశ్వరం సాల్మన్ మాదిగ చేతులమీదుగా జెండా ఎగరవేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాదిగలకు కూడా పార్లమెంట్లో స్థానం కల్పించాలని పెద్దపల్లి ఎంపీ సీటు ఈసారి మాదిగలకే కేటాయించాలని వారు అన్నారు. గత ప్రభుత్వ హయాంలో మా మాదిగలకు అన్యాయం జరిగిందని, ఈ కొత్తగా వచ్చిన ప్రభుత్వమన్న తమకు న్యాయం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఎంహెచ్ డి హుజురాబాద్ నియోజకవర్గం ఇంచార్జి దొడ్డే రాజేంద్రప్రసాద్ మాదిగ, దొడ్డే దిలీప్, దొడ్డే రాజు, దొడ్డే శ్రీకాంత్, ఎం.హెచ్.డి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించని వొడితల ప్రణవ్

**జమ్మికుంట, ఫిబ్రవరి 28 (నినాదం న్యూస్)**
జమ్మికుంట పట్టణంలో ఇటీవల మృతి చెందిన పలు మృతుల కుటుంబాలను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేసిన కాంగ్రెస్ పార్టీ హుజరాబాద్ నియోజకవర్గం ఇంచార్జ్ వోడితల ప్రణవ్. జమ్మికుంట పట్టణానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త 23వ వార్డు కౌన్సిలర్ రావికంటి రాజు సోదరుడు రావికంటి నరసింహమూర్తి ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా వారి కుటుంబ సభ్యులను కలిసి పరామర్శించి వారికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. అనంతరం పట్టణానికి చెందిన సమ్మెట లింగయ్య నాయి బ్రాహ్మణ సంఘం మాజీ అధ్యక్షుడు సీనియర్ జర్నలిస్ట్ సమ్మెట సదానందం తండ్రి సోమవారం మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి తన ప్రగాఢ సానుభూతిని



తెలిపిన ప్రణవ్ బాబు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చనిపోయిన వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి మెంబర్ పత్తి కృష్ణారెడ్డి జమ్మికుంట మున్సిపల్ కౌన్సిలర్లు పొన్నగంటి మల్లయ్య దిడ్డి రాము కుతాడి రాజయ్య కాంగ్రెస్ నాయకులు గూడప్ప సారంగపాణి పూదరి శివకుమార్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ హయాంలోనే మహిళలకు పెద్దపీట



**కరీంనగర్, ఫిబ్రవరి 28 (నినాదం న్యూస్)**
కాంగ్రెస్ హయాంలోనే మహిళలకు పెద్దపీట, ఇచ్చిన మాట ప్రకారం ఆరు గ్యారంటీలను పక్కాగా అమలు చేస్తాం, మహాలక్ష్మి, గృహ జ్యోతి పథకాల అమలుతో మహిళల ముఖాల్లో ఆనందం-కర్ర సత్య ప్రసన్న రెడ్డి ,అధ్యక్షురాలు జిల్లా మహిళా కాంగ్రెస్ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన 6 గ్యారంటీలలో మరో రెండు గ్యారెంటీలైన మహాలక్ష్మి ,గృహ జ్యోతి పథకాల అమలుకు శ్రీకారం చుట్టడం సంతోషించదగిన విషయం. బిఆర్ఎస్, బిజెపి ప్రభుత్వాల హయాంలో సిలిండర్ ధర 1200 రూపాయలకు పెరిగినప్పుడు, ఇదే ఇందిరా చౌక్ లో కట్టెల పొయ్యి మీద వంట చేసి నిరసన తెలియజేయడం జరిగింది.కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో 400 రూపాయలకే సిలిండర్ తో పాటు సబ్సిడీని కూడా ఇవ్వడం జరిగింది.కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ప్రభుత్వం ,పథకాల అమలుకు కృషి చేస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి, రవాణా బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కి, జిల్లా మహిళా కాంగ్రెస్ పక్షాన కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నామని అన్నారు. అనంతరం మిఠాయిలు పంచి సంబరాలు జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు భారతమ్మ ,సుశీల, పుష్పలత ,కవ పద్మ ,దేవేంద్ర, పద్మ, కవిత ,జ్యోతి ,రజిత, సునీత, లక్ష్మి ,లావణ్య, కరీమా, రమాదేవి, సత్య, సుజాత, చంద్రిక, శరణ్య ,అంజలి, నవ్య, స్వప్న ,అలివేలు ,మహాలక్ష్మి, తిరుమల, హసీనా, నగర కాంగ్రెస్ అధ్యక్షులు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, సమద్ నవాబ్, పులి ఆంజనేయులు గౌడ్, మాచర్ల ప్రసాద్, శ్రావణ నాయక్, కొర్వి అరుణ్ కుమార్, అబ్దుల్ రహమాన్ , గుండాటి శ్రీనివాస్ రెడ్డి, సలీముద్దీన్, లైక్, నిహాల్ అహ్మద్ , మాచర్ల ప్రసాద్, మేకల నరసయ్య, అజీమ్ తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత గ్యాస్ పంపిణీ చేసిన వార్డు అధ్యక్షులు

**జమ్మికుంట, ఫిబ్రవరి 28 (నినాదం న్యూస్)**



జమ్మికుంట పట్టణంలోని 24వ వార్డులో బీజేపీ వార్డు అధ్యక్షులు నాగపురి విజయ్ గౌడ్ ఆధ్వర్యంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రవేశపెట్టిన గ్యాస్ లేని వార్డులోని సుమారు పదిమంది నిరుపేద కుటుంబాలకు కేటాయించడం జరిగింది .ఉజ్వల పథకం లబ్ధిదారులకు వారి వారి ఇంటి వద్దకే తీసుకువెళ్లి ఉచిత గ్యాస్ పంపిణీ చేయడం జరిగింది వార్డు అధ్యక్షులు విజయ్ గౌడ్ మాట్లాడుతూ పిఎం ఉజ్వల పథకంద్వారా నిరుపేదలకు ఉచిత గ్యాస్ పంపిణీ చేసినందుకుగాను ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కి కృతజ్ఞతలు తెలిపారు వార్డు ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉంటానని తెలిపారు .ఈ కార్యక్రమంలో రాజేష్ ఠాగూర్. మోడం రాజు రేవల్లి వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.

# ఫ్రిజ్‌లో నీళ్లు...
# తాగుతున్నారా?



## ఒక్క నిమిషం ఆలోచించండి!

*ఎండాకాలం వచ్చిందంటే చాలు ఫ్రిజ్‌లో వాటర్ బాటిల్స్‌తో నింపేస్తారు. వేసవి తాపాన్ని తట్టుకునేందుకు మాటిమాటికి చల్లటి నీరు తాగి గొంతును తడుపుకుంటుంటారు. చల్లటి నీళ్లు తాగడం వల్ల తాత్కాలిక ఉపశమనం లభిస్తుంది కానీ.. దీర్ఘకాలికంగా చాలా రకాల అనారోగ్య సమస్యలు ఎదురవుతాయి. అవేంటో ఇప్పుడు చూద్దాం..*



ఆహారం తిన్న వెంటనే చల్లటి నీటిని తాగడం వల్ల జీర్ణక్రియ మందగిస్తుంది. ఆహారం సరిగ్గా జీర్ణం కాకపోవడం వల్ల జీవక్రియపై కూడా ప్రతికూల ప్రభావాన్ని చూపిస్తుంది. తద్వారా రోగ నిరోధక శక్తి కూడా తగ్గిపోతుంది.



చల్లటి నీళ్లు గుండెలోని వాగస్ నరాలపై ప్రభావం చూపిస్తుంది. దీని ద్వారా గుండె పనితీరు నెమ్మదిస్తుంది.. హృదయ స్పందన రేటును తగ్గిస్తుంది. ఫలితంగా గుండెపోటు వచ్చే ఛాన్స్ కూడా ఉంటుంది. అందుకే హృద్రోగులు చల్లటి నీళ్లకు దూరంగా ఉండటమే మంచిదని వైద్యులు సూచిస్తుంటారు.




ఎండలో బయటకు వెళ్లి వచ్చిన వెంటనే చల్లటి నీరు తాగితే వెన్నెముకలోని నరాలు చల్లగా అవుతాయి. దీని ప్రభావం మెదడుపై పడుతుంది. తద్వారా తలనొప్పి వచ్చే అవకాశం ఉంది.




బరువు తగ్గాలని అనుకునేవారు చల్లటి నీటికి దూరంగా ఉండటం మంచిది. చల్లటి నీరు తాగడం వల్ల శరీరంలోని కొవ్వును కరిగించడం కష్టమవుతుంది. పైగా కొవ్వు మరింత బలంగా మారడంతో అంత ఈజీగా బరువు తగ్గలేరు.



చల్లటి నీళ్లు తాగడం వల్ల మలబద్ధకం, గ్యాస్ట్రిక్ సమస్యలు కూడా వస్తాయి. దీనివల్ల కడుపు నొప్పి వస్తుంది.




చల్లటి నీరు తాగితే చిగుళ్ల నొప్పి వస్తుంది. దంతాలు వదులుగా మారే అవకాశం ఉంది. చల్లటి నీటిని తాగడం వల్ల గొంతులోని రక్షిత పొరపై ప్రభావం పడుతుంది.



ఫ్రిజ్‌లోని నీటిని తాగడం వల్ల జలుబు చేసే అవకాశం ఉంటుంది. కొంతమందికి శ్వాసకోశ సమస్యలు కూడా ఎదురవుతాయి. వీటితో పాటు గొంతు ఇన్‌ఫెక్షన్స్ వస్తాయి.

# పుచ్చకాయ కొంటున్నారా?



– ఎండాకాలంలో విరివిగా కనిపించే పండ్లలో ఒకటి పుచ్చకాయ. వేసవి తాపాన్ని తగ్గించి, శరీరానికి ఉత్తేజాన్ని ఇవ్వడంలో వీటిని మించి మరొకటి లేదనే చెప్పొచ్చు.

– 95 శాతం వరకు నీరే ఉన్న ఈ పండును తినడం వల్ల డీహైడ్రేషన్ నుంచి తప్పించుకోవచ్చు. అందుకే సమ్మర్ వచ్చిందంటే వీటికి గిరాకీ బాగుంటుంది.

– కాయలు తెచ్చి ఒక్కోసారి మోసపోతుంటారు. అందుకే పుచ్చకాయలను కొనేముందు ఈ చిట్కాలు ఫాలో అయితే మంచి కాయను కొనుక్కోవచ్చు.

– అవునండి! పుచ్చకాయలో ఆడ, మగ జాతులు కూడా ఉంటాయి. ఆడ పుచ్చ కాయలు చిన్నగా, గుండ్రంగా ఉంటాయి. మగ పుచ్చకాయలు పొడుగ్గా, కోడి గుడ్డు ఆకారంలో ఉంటాయి. వీటిలో నీటి శాతం, గుజ్జు ఎక్కువగా ఉంటుంది. అదే తియ్యటి కాయ కావాలంటే ఆడపుచ్చ కాయను తీసుకోవడం మేలు.

– పుచ్చకాయ ఎంత పెద్దగా ఉంటే అంత బాగుంటుందని చాలామంది అపోహ పడతారు. కానీ అది నిజం కాదు..

పుచ్చకాయ రుచికి దాని పరిమాణానికి సంబంధం లేదు. కాయ ఏ సైజ్‌లో ఉన్నా సరే.. పట్టుకున్నప్పుడు బరువుగా ఉండాలి. అలా బరువుగా ఉంటే కాయ లోపల నీళ్లు, గుజ్జు ఎక్కువగా ఉన్నా యని అర్థం చేసుకోవచ్చు. అందుకే ఎప్పుడూ సాధారణ సైజ్‌లో ఎక్కువ బరువు ఉన్న కాయలనే ఎంచుకోవాలి.

– చాలామంది పచ్చగా కనిపించే పుచ్చకాయలను కొంటుంటారు. అవి తాజాగా ఉంటాయని అనుకుంటారు. కానీ అలాంటి కాయలు పూర్తిగా పండక.. చప్పగా అనిపిస్తుంటాయి. నిజానికి పూర్తిగా పండిన పుచ్చకాయ ముదురు పచ్చ రంగులో ఉంటుంది. అలాంటి కాయలే రుచిగా ఉంటాయి.

– కొన్ని పుచ్చకాయలపై ఒకవైపు తెలుపు, గోధుమ రంగు మచ్చలు చూసే ఉంటారు. ఈ మచ్చలు ఎంత ముదురు రంగులో ఉంటే ఆ కాయ అంత రుచిగా ఉంటుంది. కొన్ని కాయలపై పిచ్చి గీతలు గీసినట్లు గోధుమ రంగు మచ్చలు ఉంటాయి. ఈ కాయలు చాలా రుచిగా ఉంటాయి. ఈ మచ్చలు కూడా తేనెటీగలు పదే పదే వాలడం వల్ల ఏర్పడతాయంట.

– పుచ్చకాయ తొడిమను చూసి కూడా కాయ రుచి ఎలా ఉంటుందో చెప్పొచ్చు. తొడిమ ఎండిపోయినట్లు ఉంటే ఆ కాయ బాగా పండిందని అర్థం. అలా కాకుండా తొడిమ పచ్చిగా ఉంటే ఇంకా ఆ కాయ పండలేదనే చెప్పొచ్చు.

– పుచ్చకాయను కొనేముందు దానిపై వేళ్లతో కొట్టడం ద్వారా ఆ కాయ ఎలాంటిదో కనుక్కోవచ్చు. పుచ్చకాయను వేళ్లతో తాకినప్పుడు గుల్లలా టక్ టక్ అని శబ్దం వస్తే ఆ కాయ బాగా పండిందని చెప్పొచ్చు. అదే శబ్దం రాకపోతే ఆ కాయ ఇంకా పండాల్సి ఉందని అర్థం

– పుచ్చకాయను ముక్కు దగ్గర పెట్టుకుని వాసన చూసినప్పుడు తియ్యటి వాసన వస్తుంది. మరి తియ్యగా వస్తే మాత్రం ఆ కాయను తీసుకోకపోవడమే మంచిది. ఎందుకంటే ఆ కాయ బాగా పండి.. మురిగిపోయేందుకు దగ్గరలో ఉందన్నమాట.

# అవని


## మసాలా మ్యాకరోని



**కావలసిన పదార్థాలు...** మ్యాకరోని: ఒక కప్పు, నూనె: రెండు టేబుల్ స్పూన్లు, వెల్లుల్లి: నాలుగు రెబ్బలు, జీలకర్ర: అర టీస్పూన్, పచ్చిమిర్చి: రెండు, ఉల్లిగడ్డ: చిన్నది, పసుపు: చిటికెడు, చిన్నగా తరిగిన టమాట, క్యాప్సికం ముక్కలు: రెండు టేబుల్ స్పూన్ల చొప్పున, మిరియాల పొడి, గరం మసాలా, జీలకర్ర పొడి: పావు టీస్పూన్ చొప్పున, కారం: అర టీస్పూన్, ఉప్పు: తగినంత, కొత్తిమీర తురుము: కొద్దిగా.

**తయారీ విధానం...** ముందుగా మ్యాకరోనీని పది నిమిషాలు ఉడికించి నీళ్లు వంచి పెట్టుకోవాలి. స్టవ్‌మీద పాన్‌పెట్టి నూనె వేడయ్యాక జీలకర్ర, చిన్నగా తరిగిన వెల్లుల్లి, పచ్చిమిర్చి, ఉల్లిగడ్డ ముక్కలు వేయాలి. బాగా వేగాక టమాట ముక్కలు జోడించి రెండు నిమిషాలు మూతపెట్టి మగ్గించాలి. పసుపు, మిరియాల పొడి, గరం మసాలా, కారం, జీలకర్ర పొడి, ఉప్పు, క్యాప్సికం ముక్కలు కలిపి ఒక కప్పు నీళ్లుపోసి ఉడికించాలి. మిశ్రమం ఉడుకుతుంటే మ్యాకరోని వేసి నీరు ఇగిరిపోయే వరకు కలుపుతూ వేయించాలి. చివరగా కొత్తిమీర చల్లుకుని దించుకుంటే కారంకారంగా నోరూరించే మసాలా మ్యాకరోని సిద్ధం.

## గుమ్మడి హల్వా.. ఇలా సింపుల్‌గా చేసేయొచ్చు!



**కావలసిన పదార్థాలు...** ఎర్ర గుమ్మడి తురుము: ఒక కప్పు, నెయ్యి: పావు కప్పు, పాలు: అర కప్పు, చక్కెర: అర కప్పు, యాలకుల పొడి: చిటికెడు, తరిగిన బాదం, కాజు: పావు కప్పు

**తయారీ విధానం...** స్టవ్ మీద పాన్ పెట్టి ఒక టేబుల్ స్పూన్ నెయ్యి వేసి, బాగా వేడయ్యాక గుమ్మడి తురుము జోడించాలి. దాన్ని సన్నటి మంటపై దాదాపు ఐదు నిమిషాలపాటు వేయించాలి. వేగిన గుమ్మడి మిశ్రమంలో పాలు పోసి మూత పెట్టి మరో రెండు నిమిషాలు ఉడికించాలి. చక్కెర, యాలకుల పొడి కలుపుతూ దగ్గర పడనివ్వాలి. స్టవ్ మీద మరోపాన్ పెట్టుకుని మిగతా నెయ్యి వేసి కాజు, బాదం వేయించి నెయ్యితో సహా గుమ్మడి మిశ్రమంలో వేయాలి. నెయ్యి పైకి తేలే వరకు వేయించి దించుకుంటే కమ్మని గుమ్మడి హల్వా సిద్ధం.

# మార్కెట్

## ఏఐ అసిస్టెంట్‌తో 700 ఉద్యోగాలు కనుమరుగు

### ఫిన్‌టెక్ కంపెనీ వెల్లడి



కృత్రిమ మేథ (ఏఐ) రాకతో కంపెనీలు పెద్దసంఖ్యలో ఉద్యోగులను తొలగిస్తాయనే ఆందోళన నడుమ ఈ ప్రక్రియ ఇప్పటికే మొదలైందని ఓ స్వీడిష్ ఫైనాన్షియల్ టెక్నాలజీ కంపెనీ బాంబు పేల్చింది. మాస్ లేఆఫ్స్ ప్రకటించిన ఏడాది తర్వాత చావు కబురు చల్లగా చెప్పింది. తమ ఏఐ అసిస్టెంట్‌తో 700 మంది ఉద్యోగులను రీప్లేస్ చేశామని ఫిన్‌టెక్ కంపెనీ క్లార్నా వెల్లడించింది. 700 మంది ఫుల్‌టైం ఉద్యోగుల పనిభారాన్ని తమ ఏఐ అసిస్టెంట్ చక్కదిద్దుతుందని పేర్కొంది. ఏడాది కిందట ఇదే సంఖ్యలో ఉద్యోగులను తొలగించడంతో కంపెనీ విమర్శలు ఎదుర్కొన్న నేపథ్యంలో ఏడాది తర్వాత ఈ విషయాన్ని క్లార్నా వెల్లడించడం గమనార్హం. మాస్ లేఆఫ్స్ సందర్భంగా ఆర్థిక అనిశ్చితి వాతావరణం, ద్రవ్యోల్బణం వంటి కారణాలతో ఉద్యోగులను తొలగించాల్సి వచ్చిందని అప్పట్లో క్లార్నా సీఈవో సెబాస్టియన్ సీమియతోవ్‌స్కీ చెప్పుకొచ్చారు. అయితే ఆ పరిస్థితిని సీఈవో ఎదుర్కొన్న తీరుపై విమర్శలు వెల్లువెత్తాయి. వేటుకు గురైన పలువురు ఉద్యోగుల పేర్లతో కూడిన జాబితాను ఆయన లింక్డిన్‌లో షేర్ చేయడం కలకలం రేపింది. అయితే గతంలో ఉద్యోగులను తొలగించిన దానితో ఏఐ అసిస్టెంట్ సామర్థ్యానికి సంబంధం లేదని క్లార్నా వివరణ ఇచ్చింది.

## పేటీఎం బాస్ విజయ్ శేఖర్ శర్మకు భారీ ఊరట!



ప్రముఖ ఫిన్‌టెక్ సంస్థ పేటీఎంకు చెందిన పేటీఎం పేమెంట్స్ బ్యాంక్ (పీపీబీఎల్)పై ఆర్‌బీఐ ఆంక్షలు విధించింది. అయితే, ఆ ఆంక్షలు పేటీఎంపై ఏమాత్రం ప్రభావం చూపించడం లేదంటూ పలు నివే దికలు వెలుగులోకి వచ్చాయి. గురుగావ్‌కు కేంద్రంగా బిజినెస్ కన్స ల్టింగ్ అండ్ సర్వీస్ కంపెనీ డేటామ్ ఇంటెలిజెన్స్.. పీపీబీఎల్‌పై ఆర్‌బీఐ చర్యలు పేటీఎంపై ఎలాంటి ప్రతికూల ప్రభావాన్ని చూపలే కపోయాయని తెలిపింది. ఇప్పటికీ 59 శాతం మంది వ్యాపారస్తులు పేటీఎంనే వినియోగిస్తున్నట్లు స్పష్టం చేసింది. డేటామ్ ఇంటెలిజెన్స్ ఫిబ్రవరి 7 నుంచి ఫిబ్రవరి 15 వరకు 12 నగరాల్లో 2వేల మందిని సర్వే చేసింది. అందులో ఈ ఫలితాలు వచ్చినట్లు పేర్కొంది. అంతేకాదు ఈ సర్వేలో పీపీబీఎల్‌పై ఆర్‌బీఐ తదుపరి ఎలాంటి చర్యలు తీసుకోబోతుందోనని తెలుసుకునేందుకు 21శాతం మంది వ్యాపారస్థులు ఎదురు చూస్తున్నారు. 13 శాతం మంది పేటీఎం నుంచి ఇతర పేమెంట్ అప్లికేషన్‌లను వినియోగించేందుకు సిద్ధమయ్యారు. పేటీఎంకే మా మద్దతు దీంతో పాటు 76 శాతం మంది నగదు చెల్లింపుల కోసం పేటీఎంను ఉపయోగించేందుకు మద్దతు పలుకుతుండగా 41 శాతం మంది ఫోన్‌పే, 33 శాతం మంది గూగుల్‌పే, 18 శాతం మంది భారత్ పేని ఉపయోగిస్తున్నారు. సర్వే చేసిన 58 శాతం వ్యాపారులకు పేటీఎంకే తొలి ప్రాధాన్యత ఇస్తున్నారు. ఆ తర్వాత ఫోన్‌పేకి 23 శాతం, గూగుల్ పేకి 12 శాతం, మూడు శాతం భారత్‌పే వైపు మొగ్గు చూపుతున్నారు.


**పేటీఎంపై నమ్మకం.. కారణం అదే...** ఆర్‌బీఐ వరుస కఠిన నిర్ణయాలతో పేటీఎం భారీగా నష్టపోతుంది. అయినప్పటికీ ఆర్‌బీఐ ఆంక్షల తర్వాత పేటీఎం ప్రతినిధులు వ్యాపారస్థులతో వరుసగా భేటీ అవుతున్నారు. దీంతో వ్యాపారుల్లో పేటీఎంపై నమ్మకం కొనసాగడానికి కారణమని సర్వే నివేదిక హైలెట్ చేసింది.

పరిమితంగానే ప్రభావం

ఇక 71 శాతం మంది వ్యాపారులు పేటీఎం ప్రతినిధిని సంప్రదించిన తర్వాత చెల్లింపుల కోసం పేటీఎంని ఉపయోగించడం కొనసాగించాలనే నమ్మకంతో ఉన్నారు. కేవలం 11 శాతం మంది మాత్రమే పేటీఎంపై నమ్మకం సన్నగిల్లింది. మిగిలిన 14 శాతం మంది ఇప్పటికీ మరింత సమాచారం కోసం ఎదురుచూస్తున్నారు' అని డేటామ్ ఇంటెలిజెన్స్ సర్వే తెలిపింది. దీన్ని బట్టి ఆర్‌బీఐ చర్యల ప్రభావం పేటీఎంపై పరిమితంగా ఉంది. నష్టాన్ని తగ్గించడానికి పేటీఎం వ్యాపారులతో మంతనాలు జరుపుతుండగా.. వ్యాపారులు సైతం ప్రత్యామ్నాయాలపై నిర్ణయం తీసుకునే ముందు వేచి చూసే ధోరణి కొనసాగుతుంది.

# కొనసాగుతున్న లేఆఫ్స్

## 350 మంది ఉద్యోగులపై డేటింగ్ యాప్ వేటు




లేఆఫ్స్ తగ్గుముఖం పట్టి కొత్త ఏడాది కొలువుల కళ ఉంటుందని ఆశించిన వారికి నిరాశ ఎదురవుతోంది. దిగ్గజ కంపెనీల నుంచి స్టార్టప్‌ల వరకూ ఆర్థిక మందగ మనం, వ్యయ నియంత్రణ చర్యలు, పునర్వ్యవస్థీకరణ వంటి పేర్లతో ఉద్యోగులపై వేటు వేస్తున్నాయి. లేటెస్ట్‌గా ప్రముఖ డేటింగ్ యాప్ బంబుల్ 350 మంది ఉద్యో గులను తొలగించనున్నట్టు బాంబు పేల్చింది. రాబడి లేకపోవడంతో ఖర్చులకు కళ్లెం వేసే క్రమంలో కొలువుల కోత అనివార్యమని కంపెనీ పేర్కొంది. ఉద్యో గులను తొలగించనున్నట్టు బంబుల్ వెల్లడించడంతో కంపెనీ షేర్ ధరలు ఏకంగా ఏడు శాతంపైగా నష్టపోయాయి. మ్యాచ్ గ్రూప్ నుంచి బంబుల్ తీవ్ర పోటీ ఎదుర్కొంటోంది. తమ యాప్స్‌ను యువత వాడేందుకు బంబుల్ ప్రత్యర్థులతో దీటైన పోటీ ఎదుర్కొంటోంది. ఇక టారిఫ్‌లు పెరగడంతో ప్రజలు ఖర్చు చేసేందుకు తటపటాయించడం కూడా కంపెనీని ఆర్థిక కష్టాల్లోకి నెట్టింది. గడ్డుపరిస్థితుల నేపథ్యంలో ఉద్యోగులను తగ్గించక తప్పని పరిస్థితి బంబుల్ సీఈవో లిడియన్ జోన్స్‌కు ఎదురైంది.

## 25 ఏండ్ల తర్వాత హైదరాబాద్
## మైక్రోసాఫ్ట్ ఆఫీసుకు బిల్ గేట్స్



**హైదరాబాద్ :** సరిగ్గా 25 ఏండ్ల క్రితం 1998లో తాను ప్రారంభించిన హైదరాబాద్‌లోని మైక్రోసాఫ్ట్ ఇండియా డెవలప్‌మెంట్ సెంటర్(ఐడీసీ)ని సంస్థ అధినేత బిల్ గేట్స్ బుధవారం ఉదయం సందర్శించారు. ప్రస్తుతం మైక్రోసాఫ్ట్ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్‌లో ఐడీసీ కీలక పాత్ర పోషిస్తోంది. అజూర్, విండోస్, ఆఫీస్, బింగ్, కోపిలాట్, ఇతర ఆర్టిఫిషియల్ ఇంటెలి జెన్స్(ఏఐ) టూల్స్ అభివృద్ధి వెనుక ఐడీసీ కీ రోల్ ప్లే చేసింది. ఆండ్రాయిడ్, ఐఓఎస్ డివైజ్‌ల కోసం మైక్రోసాఫ్ట్ 365(మొబైల్) అప్లికేషన్లను తయారు చేయడంలో ఎంతో సహకారం అందించింది. బిల్ గేట్స్ పర్యటన సందర్భంగా ఐడీసీ చీఫ్ వైస్ ప్రెసిడెంట్ మాట్లాడుతూ.. భవిష్యత్‌లో ఏఐ, క్లౌడ్, గేమింగ్, సైబర్ సెక్యూరిటీ వంటి రంగాల్లో మైక్రోసాఫ్ట్ ఆవిష్కరణలకు ఐడీసీ కేంద్రం కానుందని తెలిపారు. ఐడీసీలో ఇంజినీర్లను ఉద్దేశించి బిల్ గేట్స్ చేసిన ప్రసంగం గొప్పదన్నారు. ఏఐ పవర్డ్ ఇండియాపై బిల్ గేట్స్ మరోసారి ఆశాభావం వ్యక్తం చేశారని పేర్కొన్నారు. గతేడాది డిసెంబర్ 5వ తేదీన మైక్రోసాఫ్ట్ ఇండియా డెవలప్‌మెంట్ సెంటర్ 25 సంవత్సరాలను పూర్తి చేసుకుంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ క్రికెటర్ కపిల్ దేవ్ వచ్చారు.

## ఎయిటెల్ బాస్ సునీల్ మిట్టల్‌కు నైట్ హుడ్ అవార్డ్!



భారతీ ఎంటర్ ప్రైజెస్ ఫౌండర్ అండ్ ఛైర్మన్ సునీల్ భారతీ మిట్టల్ అరుదైన ఘనతను సాధించారు. భారత్–యూకేల మధ్య స్నేహపూర్వక వ్యాపార సంబంధాలను కొనసాగిస్తున్నందుకు గాను కింగ్ చార్లెస్ 3 నుంచి అత్యంత ప్రతిష్మాత్మక నైట్ హుడ్ అవార్డ్‌ను పొందారు. కమాండర్ ఆఫ్ ది మోస్ట్ ఎక్సలెంట్ ఆర్డర్ ఆఫ్ ది బ్రిటిష్ ఎంపైర్ పేరుతో బ్రిటన్ ప్రభుత్వం అందించే అవార్డ్‌లలో ఇది ఒకటి. ఈ అవార్డ్‌ను సొంతం చేసుకున్న తొలి భారతీయుడిగా మిట్టల్ పేరు సంపాదించారు. ఈ సందర్భంగా మిట్టల్ మాట్లాడుతూ "కింగ్ చార్లెస్ నుండి అరుదైన పురస్కారం పొందడంపై సంతోషంగా ఉంది. యూకే–భారత్‌లు చారిత్రక సంబంధాలను కలిగి ఉన్నాయి. భారత్–యూకేల మధ్య ఆర్థిక ద్వైపాక్షిక వాణిజ్య సంబంధాలను బలోపేతం చేయడానికి నేను కట్టుబడి ఉన్నాను' అని మిట్టల్ అన్నారు.

## బీఆర్ఎస్ పార్టీకి భారీ షాక్

- కాంగ్రెస్ ఖాతాలోకి సుల్తానాబాద్ మున్సిపాలిటీ
- కాంగ్రెస్ పార్టీలో చేరిన మున్సిపల్ చైర్ పర్సన్ గాజుల లక్ష్మి రాజమల్లు



**సుల్తానాబాద్, ఫిబ్రవరి 28 (నినాదం న్యూస్):**
బీ ఆర్ఎస్ పార్టీకి భారీ షాక్ తగిలింది, కాంగ్రెస్ ఖాతాలోకి సుల్తానాబాద్ మున్సిపాలిటీ చేరింది. ఈ మేరకు కాంగ్రెస్ పార్టీలో చేరిన సుల్తానాబాద్ మున్సిపల్ 2వ వార్డు కౌన్సిలర్ (బీఆర్ఎస్) గా జుల లక్ష్మి రాజమల్లు వారికి పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణరావు కాంగ్రెస్ కండు వా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించినారు.గత కొద్ది రోజుల క్రితం సుల్తానాబాద్ మున్సిపా లిటీ చైర్మన్ పై అసంతృప్తితో మెజారిటీ కౌన్సిల్ సభ్యులు ప్రవేశ పెట్టిన అవిశ్వాస తీర్మానం నెగ్గ గా బుధవారం నూతన చైర్మన్ గా 2వ వార్డు కౌ న్సిలర్ గాజుల లక్ష్మి రాజమల్లు (కాంగ్రెస్)ని ఏక గ్రీవంగా ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా సుల్తా నాబాద్ మున్సిపాలిటీ నూతన చైర్మన్ గాజుల లక్ష్మి రాజమల్లు కి సుల్తానాబాద్ మున్సిపాలిటీ వద్ద ఎమ్మెల్యే శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పట్టణ కౌన్సిలర్స్, ప్రజా ప్రతిని దులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తది తరులు పాల్గొన్నారు.

## ముత్యం రమేష్ గౌడ్ జ్ఞాపకార్థం మున్సిపల్ సిబ్బందికి స్టీల్ ప్లేట్స్ పంపిణీ



**సుల్తానాబాద్, ఫిబ్రవరి 28 (నినాదం న్యూస్):**
బీ ఆర్ ఎస్ సీనియర్ మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ ముత్యం సునీత భర్త కీ.శే: ముత్యం ర మేష్ గౌడ్ జ్ఞాపకార్థంగా వారి సోదరుడు ము త్యం వినోద్,కుటుంబ సభ్యులు మున్సిపల్ శా నిటేషన్ సిబ్బందికి స్టీల్ ప్లేట్స్ పంపిణీ చేశా రు.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్ ప ర్సన్ కూతురు ముత్యం యశస్వి తదితరులు పాల్గొన్నారు.

## పరీక్షా కేంద్రాలను పరిశీలించిన ఎస్పీ!

**కొంరంభీం ఆసిఫాబాద్ ప్రతినిధి, ఫిబ్రవరి 28,(నినాదం న్యూస్):**
రాష్ట్ర వ్యాప్తంగా ప్రారంభమైన ఇంటర్మీడియట్ పరీక్షల,నేపద్యంలో కోమ్రంభిం ఆసిఫాబాద్ జిల్లా ఎస్పీ సురేష్ కుమార్ పట్టణంలోని సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాల పరీక్షా కేంద్రాలను బుదవారం రోజున పరిశీలించారు.పరీక్ష కేంద్రం లో ఎటువంటి అవకతవకలు ,అవాంఛనీయ సంఘటనలు జరగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు.పోలీస్ అధికారులకు తగిన సూచనలు , జాగ్రతలుఆదేశించారు.జిల్లా వ్యాప్తంగా ఏర్పాటు చేసిన 19 పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

## ఎమ్మెల్యే ప్రోద్బలంతో కాదు కడుపు కాలి రోడ్డు ఎక్కినం

- దళిత బంధు రెండో విడత కోసం అధికారుల చుట్టూ తిరిగి అలసిపోయాం
- వీలైతే సహాయం చేయండి అంతేకానీ మాపై బురద చల్లకండి
- మాకు ఏ పార్టీతో సంబంధం లేదు మేమంతా దళితులం
- మాపై బురద చల్లే నాయకులను రోడ్లమీద తిరగనివ్వం
- మీడియా సమావేశంలో దళిత బంధు సాధన కమిటీ నాయకులు




**జమ్మికుంట, ఫిబ్రవరి 28 (నినాదం న్యూస్):**
దళిత బంధు రెండో విడత నిధుల కోసం గత రెండు నెలలుగా అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో అధికారులను కలసి మా సమస్య చెప్పినప్పటికీ ఏ ఒక్కరు కూడా స్పందించలేదని అందుకే మా సమస్యను కలెక్టర్ దృష్టికి తేవాలని ఉద్దేశంతో రోడ్డు ఎక్కడ జరిగిందని దళిత బందు సాధన సమితి నాయకులు తెలిపారు. బుధవారం జమ్మికుంట ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో దళిత బందు సాధన సమితి సభ్యులు మాట్లాడుతూ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ప్రోత్బలంతో మేము రోటెక్కి కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా ధర్నాలు రాస్తారోకోలు చేస్తున్నామని మాపై బురదజల్లే ప్రయత్నం కొంతమంది కాంగ్రెస్ నాయకులు చేస్తున్నారని ఇలాంటి తప్పుడు ప్రచారాలు మానుకోకపోతే ఆ నాయకుల ఇళ్లకు ముట్టడిస్తామని ఈ సందర్భంగా దళిత బందు సాధన సమితి నాయకులు హెచ్చరించారు. మాకు కడుపు కాళీ మాకు రావలసిన డబ్బుల విషయంపై మేము కనబడిన ప్రతి నాయకుడిని కనిపించిన ప్రతి అధికారిని బ్రతిమాలుకుంటూ వారి చుట్టూ తిరిగామని అయినప్పటికీ ఎవరు స్పందించలేదని మా బాధలను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లాలని ఈనెల 19వ తేదీన ప్రజావాణిలో ఫిర్యాదు చేయడానికి కరీంనగర్ కు వెళ్తే ఇక్కడి నాయకుల తప్పుడు సమాచారం మేరకు కరీంనగర్ పోలీసులు మమ్మల్ని అరెస్టు చేయడం జరిగిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. దళిత మహిళలు అని కూడా చూడకుండా పోలీసులు దౌర్జన్యంగా అరెస్టు చేయడం శోచనీయమని మాకు ఉన్న ఆకలి మంటకు కడుపు కాళీ మా నిధుల కోసం మేము పోరాటం చేస్తుంటే మాకు వెనకాల వాళ్లు ఉన్నారు వీళ్ళు ఉన్నారు అంటూ తప్పుడు ప్రచారం చేయడం మంచి పద్ధతి కాదని అన్ని పార్టీలలో ఉన్న దళితులంతా ఏకం కావలసిన సమయం ఆసన్నమైందని ఇకపై అందరం కలిసికట్టుగా పోరాటం చేసి దళిత బంధు రెండో విడత నిధులను సాధిద్దాం అని వారన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకుడు పత్తి కృష్ణారెడ్డి అనవసరంగా మాపై బురద చల్లే ప్రయత్నం చేస్తున్నాడని ఇకపై అలాంటి ప్రయత్నం చేస్తే పత్తి కృష్ణారెడ్డి ఇంటిని ముట్టడిస్తామని వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో దళితులకు అన్యాయం జరిగితే దళితులంతా ఏకమై కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని ఓడిస్తామని మాపై తప్పుడు ప్రచారం చేసిన నాయకులను గ్రామ పొలిమేరలకు కూడా రానివ్వకుండా చేస్తామని వారు ఈ సందర్భంగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో దళిత బంధు సాధన సమితి సభ్యులు కొలుగూరి సురేష్ మంద రాజేష్ కొలుగూరి నరేష్ రామంచ రాకేష్ ఆకినపల్లి ఆకాష్ దాసరపు నాగరాజు కొర్రీసతీష్ రక్షిత్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు జీవితంలో ఉన్నత స్థానాలకు చేరుకోవాలి

- కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
- 10వ తరగతి పరీక్షల్లో అత్యున్నత ఫలితాలు సాధించాలి
- సుల్తానాబాద్ లోని ప్రభుత్వ జూనియర్ కళా శాలలోని ఇంటర్ పరీక్ష కేంద్రాన్ని,మండలంలోని భూపతిపూర్ కేజీబీవీ తనిఖీ చేసిన కలెక్టర్





**సుల్తానాబాద్, ఫిబ్రవరి 28 (నినాదం న్యూస్):**
విద్యార్థులు తమ జీవితంలో ఉన్నత స్థానాలకు చేరుకోవాలని,విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథం అ లవర్చేలా ఉపాధ్యాయులు బోధన చేయాలని జి ల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.ఈ మేర కుబుధవారం జిల్లా కలెక్టర్ సుల్తానాబాద్ మం డలం భూపతిపూర్ గ్రామంలో ఉన్న కస్తూర్బా గాంధీ విద్యాలయాన్ని,సుల్తానాబాద్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలోని ఇంటర్ పరీక్ష కేంద్రా న్ని తనిఖీ నిర్వహించారు.కేజీబివి పరిసరాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్, కిచెన్ గార్డెన్ ఏర్పా టు చేసి విద్యార్థులకు మరింత పౌష్టికాహారం అందేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. 10వ తరగతి పరీ క్షల సన్నదతపై విద్యార్థులతో చర్చించారు. వి ద్యార్థుల జీవిత ఆశయాలు,కుటుంబ నేపథ్యం తదితర అంశాలను అడిగి తెలుసుకున్నారు. జాతీయ సైన్స్ దినోత్సవం పురస్కరించుకొని వి ద్యార్థులు రూపొందిం చిన ఎగ్జిబిట్లను కలెక్టర్ ప రిశీలించారు. సైయిన్స్ ఫెయిర్ లో విద్యార్థులు రూపొందించిన ప్రదర్శనలను తిలకించి ఒక్కో ప్రదర్శన వివరాలను విద్యార్థులను అడిగి తెలు సుకుంటూ కలెక్టర్ వారి అవగాహనను పరిశీలిం చారు. విద్యార్థుల ప్రదర్శనలు ఆకట్టుకున్నాయ ని కలెక్టర్ ప్రశంసించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ తరగతి గదులు విద్యార్థులను భావి భారత పౌరులుగా తీర్చిదిద్దుతా యని,విద్యార్థి దశ నుంచి ప్రతి అం శంపై మంచి అవగాహన పెంపొందించు కోవాలని కలెక్టర్ తెలిపారు.పదవ తరగతి పరీక్షలకు వి ద్యార్థులు పకడ్బందీగా సన్నద్ధం కావాలని, ఉపా ధ్యాయుల సూచనలు పాటిస్తూ మంచి ఫలితా లను సాధించాలని,విద్యార్థుల్లో శాస్త్రీయత అల వర్చేలా తరగతి గదుల్లో ఉపాధ్యాయులు బోధ న చేయాలని,విద్యార్థులు ప్రతి విషయంపై ప్రశ్న లు లేవనెత్తి,రోజుకో కొత్త అంశాన్ని నేర్చుకోవడా నికి ప్రయత్నించాలని సూచించారు.విద్యార్థులు నిర్దేశించుకు న్న లక్ష్యాల సాధన దిశగా కృషి చే యాలని వారికి అవసరమైన అన్ని రకాల సహా య,సహకారాలను అందించేందుకు చర్యలు తీ సుకుంటామని అన్నారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట ప్రత్యేక అధికారి ఎం. స్వరూప, క స్తూరిబా ప్రిన్సిపల్ స్వప్న,సిబ్బంది విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే విజయ రమణారావు సహకారంతో మున్సిపల్ అభివృద్ధి చేయడమే లక్ష్యం

### నూతన మున్సిపల్ చైర్ పర్సన్‌గా గాజుల లక్ష్మి రాజమల్లు



**సుల్తానాబాద్, ఫిబ్రవరి 28 (నినాదం న్యూస్):**
పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు సహకారంతో మున్సిపల్ ను అభివృద్ధి చే యడమే లక్ష్యం అని నూతన మున్సిపల్ చైర్ పర్సన్ గాజుల లక్ష్మి రాజమల్లు స్పష్టం చేశారు. ఈ మేరకు మండల కేంద్రంలోని మున్సిపల్ కా ర్యాలయంలో బుధవారం కలెక్టర్ ఆదేశాల మే రకు పెద్దపల్లి ఆర్డీవో మధు మోహన్ అధ్యక్షతన మున్సిపల్ చైర్ పర్సన్ ఎన్నిక నిర్వహించారు. ఎన్నికలో భాగంగా కౌన్సిలర్ కూకట్ల గోపి నూ తన మున్సిపల్ చైర్ పర్సన్ గా గాజుల లక్ష్మి రా జమల్లు ను బలపరచగా,గుర్రాల శ్రీనివాస్ ప్రతి పాదించారు. అనంతరం 12 మంది కౌన్సిలర్లు చే తులెత్తి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఏకగ్రీవంగా ఎన్నికైన మున్సిపల్ చైర్ పర్సన్ ను ఆర్డీవో మ ధుమోహన్ ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా నూతన ఎన్నికైన మున్సిపల్ చైర్ పర్సన్ గాజుల లక్ష్మి రాజమల్లు మాట్లాడుతూ పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు సహకారంతో మున్సిపల్ను అభివృద్ధి చే యడమే లక్ష్యంగా,ప్రజలు,కౌన్సిలర్లు,అధికారు ల సమన్వయంతో పట్టణ అభివృద్ధి చేయడమే తన ధ్యేయమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో తాహసిల్దార్ మధుసూదన్ రెడ్డి,కమిషనర్ వేణు మాధవ్,వైస్ చైర్ పర్సన్ బిరుదు సమతా కృష్ణ, అన మాల అరుణ బాబురావు, పసిడ్ల మమత సంపత్,చింతల సునీత రాజు,గొట్టం లక్ష్మి, ని షాద్ రఫీక్, దున్నపోతుల రాజయ్య, కూకట్ల గో పి,వర ప్రదీప్,తిరుపతి,గుర్రాల శ్రీనివాస్ తోపా టు మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నా రు. ఈ సందర్భంగా కౌన్సిలర్లు నూతనంగా ము న్సిపల్ చైర్ పర్సన్ ను పూల బొకే ను అందజేసి ,ఘనంగా శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు.

## మార్చి1నుండి గృహ జ్యోతి పథకం అమలు

**మంచిర్యాల ప్రతినిధి ఫిబ్రవరి 28 (నినాదం న్యూస్):**
నార్తర్న్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ ఆఫ్ తెలంగాణ లిమిటెడ్ పరిధిలో గల18జిల్లాలోని విద్యుత్ వినియోగదారులకు తెల్లరేషన్ కార్డు ఉండి,అర్హులైన వారికి మార్చి1నుండి గృహజ్యోతి పథకం కింద 200యూనిట్ల ఉచిత విద్యుత్ కు జీరో బిల్ అందిస్తామని మంచిర్యాల సూపెరింటెండింగ్ ఇంజనీర్ రాథోడ్ శేషారావు,బెల్లంపల్లి ఎఈ బొంకూరి శ్రీనివాస్ లు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. గృహజ్యోతి పథకం పొందడానికి అర్హులై ఉన్నవారు,ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకోకుండా ఉంటె లేదా ప్రజాపాలన దరఖాస్తులో ఏవైనా వివరాలు సరైనవి లేక లబ్ధిపొందక పోయినా తమ పరిధిలోని ఎంపిడిఓ,మున్సిపల్ కార్యాలయాల్లో విద్యుత్ కనెక్షన్ నెంబర్,తెల్లరేషన్ కార్డుతో అనుసంధానమైన ఆధార్ కార్డుతో కలిపి దరఖాస్తు చేసుకోవచ్చని వారు పేర్కొన్నారు.గృహజ్యోతి పథకం అర్హత కలిగిన విద్యుత్ వినియోగదారులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని,సంబంధిత అధికారులు లబ్దిదారుల దరఖాస్తులు పూర్తిస్థాయిలో ధ్రువీకరించిన తర్వాతే,తమకు ఆ ధరఖాస్తుల నమోదు కోసం పంపిస్తారని,అర్హత కలిగిన వారిని సవరించి జీరో బిల్ అందజేయనున్నట్లు వారు తెలిపారు.ఒకవేళ లబ్దిదారుల దరఖాస్తులు పెండింగులో ఉంటె దరఖాస్తు పరిశీలన అయ్యేంత వరకు విద్యుత్ సిబ్బంది బిల్ వసూలుపై ఎలాంటి చర్యలు తీసుకోరని తెలియజేశారు.

## విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీసేందుకే సైన్స్ ఫేర్





**శ్రీ చైతన్య ప్రిన్సిపల్ జి. మమత**

**సుల్తానాబాద్, ఫిబ్రవరి 28 (నినాదం న్యూస్):**
విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీసేందుకు సైన్స్ ఫేర్ కార్యక్రమాన్ని నిర్వహిస్తు న్నామని చైతన్య ప్రిన్సిపల్ జి మమత పేర్కొ న్నారు.ఈ మేరకు మండల కేంద్రంలోని శ్రీ చైత న్య పాఠశాలలో నేషనల్ సైన్స్ డే పురస్కరించు కొని సైన్స్ ఎక్స్పో 2024 కార్యక్రమాన్నినిర్వ హించారు. సైన్స్ ఫెయిర్ లో భాగంగా విద్యార్థు లు తయారుచేసిన వివిధ రకాల వర్కింగ్ మో డల్స్ ను సైన్స్ ప్రాజెక్టను వీక్షించి ఆనందించా రు. ఈ సందర్భంగా శ్రీ చైతన్య ప్రిన్సిపాల్ జీ .మ మత,ముఖ్య అతిథులుగా మాట్లాడుతూ విద్యా ర్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీసేం దుకు సైన్స్ ఫేర్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామ ని, సైన్స్ మనిషి జీవితంలో ఒక భాగం అని, వి ద్యార్థులు శాస్త్రీయ అభివృద్ధి తోనే మానవ జీవ న ప్రమాణాలు ముడిపడి ఉన్నాయన్నారు. భా వితరాలకు ఉపయోగపడే ప్రాజెక్టులు తయారు చేసిన విద్యార్థులను అభినందించారు.ఈ కార్య క్రమంలో ముఖ్య అతిథులు విద్యార్థులకు ప్రతి భ ప్రశంసిస్తూ బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో సంస్థ ఛైర్మన్మల్లెంపాటి శ్రీధర్, డైరె క్టర్ శ్రీ విద్య, ఏజీఎంరాజు, ప్రవీణ్,అకాడమిక్డీన్ సతీష్, ప్రైమరీ ఇంఛార్జి రాధికా,ప్రి- ప్రైమరీ ఇంచార్జీ మానస,అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ రంజిత్ కుమార్ పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యా ర్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## నిరుపేదలకు పెద్దదిక్కుగా విమలమ్మ...!!!

### -ఐదుగురు నిరుపేదల పెళ్లిళ్లు కుటుంబ సభ్యుల సహాయంతో చేసిన విమలమ్మ



**గోదావరిఖని ఫిబ్రవరి 28 (నినాదం న్యూస్ ):**
పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలం ముర్ ముర్ గ్రామ మోడల్ అంగన్వాడిలో టీచర్ విమలమ్మ నిరుపేదలకు అండగా నిలిచి పెద్దదిక్కవుతుంది, ఐదుగురు నిరుపేదల పెళ్లిళ్లు చేసిన ఘనత విమలమ్మకు దక్కింది. అంతర్గాం మండలంలో విమలమ్మ పేరు చెబితే అమ్మ అని పిలిచే మంచి పేరు ఉన్న అంగన్వాడి టీచర్ విమలమ్మ. ఎవరికి ఏ కష్టం వచ్చినా ఆపద వచ్చినా నేనున్నానని ముందుండి నడిపించే మంచి మనస్తత్వం కలిగిన అమ్మ విమలమ్మ. తను నిర్వహించే అంగన్వాడి స్కూల్లో ఎన్నో కార్యక్రమాలు తన సొంత డబ్బులతో ఖర్చుపెట్టి చేయిస్తుంది. అంగన్వాడి స్కూల్ ని ఒక మోడల్ అంగన్వాడిగా రూపుదిద్ది ఒక మోడల్ అంగన్వాడిగా పేరు తెచ్చిన ఘనత విమలమ్మకు దక్కింది. ఈ ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోనే విమలమ్మ పేరు చెప్తే తెలియని వారు ఉండరు. ఐదుగురు నిరుపేదల పెళ్లిళ్లు సుమారు ఒక్కొక్కరికి రెండు లక్షల రూపాయలు వెచ్చించి తన కుటుంబ సభ్యులు కొడుకులు కోడళ్ళ సహాయంతో పెళ్లిళ్లు చేయడం మామూలు విషయం కాదు, అమ్మాయి పెళ్లికి కావలసిన పుస్తె మట్టెలు, బట్టలు, ఇంటి సామాగ్రి భోజనాలు, ఏ విషయంలో తగ్గకుండా దగ్గరుండి విమలమ్మ కొడుకులు కోడలు అన్ని సదుపాయాలు ఏర్పాటు చేసి పెళ్లిళ్లు జరిపిస్తున్నారు. ఇందులో భాగంగా పెళ్లికూతురు ధనశ్రీ టెన్త్ క్లాస్ బ్యాచ్ మెంట్స్ బీరువా బహుకరించడం జరిగింది. విమలమ్మ వద్దకి అంగన్వాడీ విసిటింగ్ కి ఏ జర్నలిస్టు వెళ్లిన ఒక తన సొంత బిడ్డల ఆప్యాయంగా పలకరిస్తూ దగ్గరుండి అన్ని వివరిస్తూ సరే భోజనం పెట్టి పంపించే మంచి మనసున్న అమ్మగా పేరుంది విమలమ్మకి. విమలమ్మ మాట్లాడుతూ నా సర్వీస్ అంతా జీతం కోసం పనిచేయలేదు పిల్లల భవిష్యత్తు కోసం పనిచేసా ఎన్నో కార్యక్రమాలు నా సొంత డబ్బులతో నిర్వహించి అధికారుల వద్ద మంచి పేరు తెచ్చుకున్న అది చాలు నాకు సంతోషం అని అన్నారు. ఎంత డబ్బు ఉన్నా ఎన్ని ఆస్తులు ఉన్నా మనం పోయేటప్పుడు ఏం తీసుకెల్లం ఉన్నన్ని రోజులు సేవా కార్యక్రమాలు, పుణ్య కార్యక్రమాలు చేయడమే నా అదృష్టంగా భావించి, నా లక్ష్యం కూడా అదే అని విమలమ్మ అన్నారు. నా ఊపిరి ఉన్నంతవరకు ఇలాంటి కార్యక్రమాలు చేస్తానని అన్నారు.

## సరస్వతీ శిశు మందిర్ పాఠశాలలో జాతీయ విజ్ఞాన దినోత్సవం



**మంచిర్యాల ప్రతినిధి ఫిబ్రవరి 28 (నినాదం న్యూస్):**
మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలోని శ్రీ సరస్వతి శిశు మందిర్ పాఠశాలలో జాతీయ విజ్ఞాన దినోత్సవం పురస్కరించుకొని బుధవారం సైన్స్ ఫెయిర్ కార్యక్రమాన్ని నిర్వహించారు.పాఠశాల విద్యార్థులు సైన్స్ విశిష్టతను తెలియజేస్తు వారి మెదస్సుతో తయారు చేసిన పరికరాలను ప్రదర్శించి వీక్షకులను అలరించారు.ఈ సందర్భంగా పాఠశాల కార్యదర్శి కొడిప్యాక విద్యాసాగర్ మాట్లాడుతు శాస్త్రవేత్త,నోబుల్ ప్రైజ్ గ్రహీత,భారతరత్న అవార్డు పొందిన సివి రామన్ ను స్మరించుకుంటు ఫిబ్రవరి 28న దేశవ్యాప్తంగా జాతీయ విజ్ఞాన దినోత్సవ కార్యక్రమాలు నిర్వహించుకోవడం గర్వకారణం అన్నారు.విద్యార్థులు భవిష్యత్తులో దేశం గర్వించే విధంగా సంస్కారవంతులుగా,విద్యావంతులగా తయారు కావాలని ఆకాంక్షించారు.ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు అవార్డులు ప్రధానం చేశారు.ఈ సైన్స్ ఫెయిర్ కార్యక్రమంలో చంద్రయాన్ :3 పరికరాన్ని తయారు చేసి విజ్ఞాన రంగంలో భారత దేశ విశిష్టతను తెలియజేసిన 5వ తరగతి విద్యార్థి తాండవ కృష్ణ సేనకు మొదటి బహుమతి అవార్డు ప్రధానం చేశారు.అంతేకాకుండా వివిధ రకాల ప్రయోగాలు తయారు చేసిన సుంకరి సందీప్,నేరెళ్ల ఆరాధ్య,అభినవ కార్తికేయ,గొల్లపల్లి శ్రీ కృత్య,పెనుగొండ సాత్విక్,మడావి ప్రసాద్,బొద్దున శ్రీ హర్షిత్ లకు,అదేవిధంగా రథసప్తమి సందర్భంగా నిర్వహించిన సూర్య నమస్కారాల పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ నగేష్,ఉపాధ్యాయులు మమత,మౌనిక,భాగ్యలక్ష్మి,సౌజన్య,శ్రీలేఖ,మాలతి,లావణ్య,సాయిరాం,రాజ్ కుమార్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## మంచిర్యాల జిల్లాలో తుపాకీ కాల్పుల కలకలం

- ఆస్తీ కోసం అత్తమామలపై కాల్పులు జరిపిన అల్లుడు
- కరీంనగర్‌కు చెందిన కాంట్రాక్టర్‌గా గుర్తించిన పోలీసులు



**మంచిర్యాల ప్రతినిధి ఫిబ్రవరి 28 (నినాదం న్యూస్):**
మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి నియోజకవర్గంలోని కన్నెపల్లి మండలం సాలిగామా గ్రామానికి చెందిన గోమాస శంకర్ దంపతులపై వారి అల్లుడు నరేందర్ ఆస్తి కోసం మంగళవారం రాత్రి కాల్పులకు తెగబడ్డాడు.బాదితులు తెలిపిన వివరాల ప్రకారం తమను10లక్షల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేయగా తన పెద్ద కూతురును కొన్ని సంవత్సరాల క్రితం కరీంనగర్ కు చెందిన నరేందర్ అనే వ్యక్తితో వివాహం జరిపించారు.వివాహం అనంతరం వారు కరీంనగర్ లో నివాస ఉంటున్నారని,ఆ దంపతులు ఇరువురి మధ్య నిత్యం గొడవలు జరుగుతు ఉండేవని వారు తెలిపారు.2రోజుల క్రితం కూడా తనకు10లక్షల రూపాయలు కట్నంగా తీకురావాలని నరేందర్ అతని భార్య బేబీని బెదిరించగా ఆమె తన తల్లిదండ్రుల వద్ద ఎలాంటి డబ్బులు లేవని అవసరమైతే తనను వారి వద్దకు పంపించమని అనగా మీ వాళ్ళు డబ్బులు ఎట్లా ఇవ్వరో చూస్తానని ఆమెను బెదిరించి అక్కడి నుండి తన వద్ద ఉన్న తుపాకిని తీసుకొని బైక్ లో పెట్టుకొని వెళ్తుండగా చూసినట్లు ఆమె తెలిపింది.కాగా సోమవారం కరీంనగర్ ఇంట్లో నుండి వెళ్లిన అతను మంగళవారం రాత్రి తమ తల్లిదండ్రులపై కాల్పులు జరిగినట్లు సమాచారం తెలవగా హుటాహుటిన వారింటికి వచ్చినట్లు ఆమె తెలిపింది.కాగా గోమాస శంకర్ కు సుమారు10ఎకరాల వ్యవసాయ భూమి ఉందని దాని విలువ సుమారు కోటి రూపాయలు వరకు ఉంటుందని ఆ ఆస్తి కోసమే అత్తమామలపై నిందితుడు కాల్పులు జరిపాడని పోలీసులు తెలిపారు.నిందితుడు కాల్పులు జరిపిన సమయంలో బాధితులు కన్నెపల్లి పోలీస్ స్టేషన్ కు వెళ్లి లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేసినట్లు పోలీసులు తెలిపారు.జరిగిన సంఘటన విషయం తెలుసుకున్న బెల్లంపల్లి ఎసిపి రవికుమార్ సంఘటన స్థలానికి చేరుకొని పూర్తి వివరాలు సేకరించారు.కాగా నిందితునిపై మారణాయుధాల నిరోధక చట్టం కింద కేసులు నమోదు చేసి అతని కోసం గాలింపు జరుపుతున్నట్లు పోలీసులు తెలిపారు.మారుమూల గ్రామంలో ఒక్కసారిగా కాల్పుల విషయం బయటికి పొక్కడంతో ప్రజలు భయాందోళనకు గురయ్యారు.నిందితుడి వద్ద తుపాకీ ఎక్కడి నుంచి వచ్చింది అనే కోణంలో పోలీసులు లోతుగా విచారణ జరుపుతున్నట్లు సమాచారం. కాల్పుల్లో బుల్లెట్ లు గోడకు తగలడంతో ఎవరికి గాయాలు కాలేదన్నారు.

## కృష్ణవేణి టాలెంట్ పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవం



**మంథని ఫిబ్రవరి 28 (నినాదం న్యూస్):**
మంథని పట్టణంలో గల కృష్ణవేణి టాలెంట్ స్కూల్ లో బుదవారం జాతీయ సైన్స్ దినోత్సవం సంద ర్భంగా ఎడ్యు ఫేర్ నిర్వహిం చడం జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యార్థులు అన్ని సబ్జెక్టులకు సంబం ధించిన నమూనాలను తయారు చేసి వివరించారు. ఈ కార్యక్రమంలో తల్లిదం డ్రులు,విద్యార్థులు, ఉపా ధ్యాయులు పాల్గొన్నారు.

# పివీని అవమానించిన పార్టీ కాంగ్రెస్

## కొనసాగుతున్న బండి సంజయ్ ప్రజాహిత యాత్ర - హుస్నాబాద్ నియోజకవర్గంలో 3వ రోజు ప్రజాహిత యాత్ర



**భీమదేవరపల్లి ఫిబ్రవరి 28 (నినాదం న్యూస్):** హుస్నాబాద్ నియోజకవర్గంలో గత మూడు రోజులుగా కరీంనగర్ ఎంపీ బిజెపి పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్ ప్రజాహిత యాత్ర కొనసాగుతుంది. మొదటిరోజు కోహెడ మండలంలో బండి సంజయ్ అనుచిత వ్యాఖ్యలు చేశారంటూ కాంగ్రెస్ శ్రేణులు నిరసన తెలుపగా కాంగ్రెస్ బిజెపి పార్టీ నాయకుల మధ్య నిరసనలు తీవ్ర రూపం దాల్చి దాడులు జరిగాయి. అనంతరం పోలీస్ స్టేషన్లో ఫిర్యాదుల సైతం చేశారు. రెండో రోజు హుస్నాబాద్ మండలంలో, అలాగే భీమాదేవరపల్లి మండలంలో కూడా యాత్ర కొనసాగింది. మంగళవారం యాత్ర అనంతరం కొత్త కొండలోని హరిత హెూటల్ లో బస చేసి రాత్రి ఇక్కడే ఉన్నారు. బుధవారం ఉదయం కొత్తకొండ శ్రీ వీరభద్ర స్వామి ఆలయంలో పూజలు నిర్వహించుకుని తన ప్రజాహిత యాత్రను మూడవరోజు కొనసాగించారు. కొత్తకొండ ముస్తఫాపూర్, గట్ల నర్సింగాపూర్, గ్రామాల మీదుగా భారతదేశ మాజీ ప్రధాని స్వర్గీయ పీవీ నరసింహారావు గ్రామమైన వంగరకు చేరుకున్నారు. వంగర గ్రామంలో ఆయన విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఆయన నివాసంలో ఏర్పాటుచేసిన విలేకరులు సమావేశంలో మాట్లాడుతూ, పీవీ నరసింహారావు కు కేంద్ర ప్రభుత్వం భారతరత్న పురస్కారం ప్రకటిస్తే కాంగ్రెస్ పార్టీ కనీసం సంతోషం వ్యక్తం చేయకపోవడం ఏంటని కాంగ్రెస్ పార్టీ పివికి సరైన గౌరవం ఇవ్వలేదని అన్నారు. ఆయన మరణిస్తే ఢిల్లీలో అంత్యక్రియలు చేయకుండా పివి ఆత్మను ఆయన కుటుంబ



సభ్యులను అడుగడుగున అవమానించిన పార్టీ కాంగ్రెస్ అని అన్నారు. పీవీ నే కాకుండా రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ని కూడా కాంగ్రెస్ పార్టీ అవమానించిందని అన్నారు. టిఆర్ఎస్ పార్టీ కూడా పీవీ నరసింహారావును ఎన్నికల సందర్భంగా వాడుకున్నారే తప్ప వారి కుటుంబానికి సరైన ఆదరణ గాని వారి గ్రామంలో హామీ ఇచ్చిన పనులుగాని ఎందుకు పూర్తి చేయలేదని ప్రశ్నించారు.

# మోదీ నేతృత్వంలో దేశం అభివృద్ధి పథంలో నడుస్తుంది

### మరో మారు బిజెపికి అవకాశం కల్పించండి - ఘనంగా పార్లమెంట్ విజయ సంకల్ప యాత్ర - బిజెపి తెలంగాణ రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ చైర్మన్ మార్తనేని ధర్మారావు

**డోర్నకల్ ఫిబ్రవరి 28(నినాదం న్యూస్):** మహబూబాద్ పార్లమెంట్ తెలంగాణ బిజెపి విజయ సంకల్ప యాత్రను ను డోర్నకల్ మీదుగా మరిపెడ మున్సిపాలిటీ కేంద్రంలో సభ నిర్వహించారు.దేశంలో నరేంద్ర మోడీ హవా కొనసాగుతుందని పేద ప్రజల పార్టీ బీజేపీ పార్టీ అని తెలంగాణ బిజెపి క్రమశిక్షణ సంఘం చైర్మన్ మాజీ ఎమ్మెల్యే మార్తనేని ధర్మారావు అన్నారు. మోడీ నేతృత్వంలో దేశం అభివృద్ధి చెందిందని, భారతదేశాన్ని కరోనా చిన్న భిన్నం చేస్తున్నప్పుడు వ్యాక్సిన్ ని ఉచితంగా పేద ప్రజలకు అందజేసి వారి ప్రాణాలను కాపాడారన్నారు.పారిశ్రామిక రంగం,రోడ్ల విస్తరణ, రైలు మార్గాలలో అనేక అభివృద్ధి పనులను చేసిన ఘనత పీఎం నరేంద్ర మోడీకి దక్కుతుందన్నారు.ఉజ్వల యోజన పథకం ద్వారా ప్రతి ఇంటికి మహిళలకు ఉచిత గ్యాస్ కనెక్షన్ అందజేశారని, తెలంగాణ రాష్ట్రంలో ప్రవేశపెట్టిన పథకాలు ప్రభుత్వ నిధులతో నడుస్తున్నాయన్నారు.గ్రామ పంచాయతీల అభివృద్ధి కోసం ప్రత్యేక అకౌంట్ ద్వారా ప్రతి నెల నిధులు జమచేసి సర్పంచులకు ఎంతో సహకరించారన్నారు. భారతదేశంలో మరోమారు బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని, పేద ప్రజల పక్షాన నిలబడుతున్న ప్రభుత్వం బిజెపి ప్రభుత్వం అన్నారు.ఏళ్ల సంవత్సరాల హిందువుల అయోధ్య రామ మందిరం కోరికను తీర్చిన నాధుడు నరేంద్ర మోడీ అని భారతదేశ విశిష్టతను నలుమూలల చాటి చెప్పిన గొప్ప సేవ కుడు నాయకుడు నరేంద్ర మోడీ అని అన్నారు.తెలంగాణ రాష్ట్రంలో అత్యధిక ఎంపీ సీట్లను ప్రజల ఆశీస్సులతో గెలిపించుకొని నరేంద్ర మోడీని మరోమారు ప్రధానిగా చేస్తామన్నారు. మానుకోట పార్లమెం టుకు ఎవరికి ఎంపీ సీటు వచ్చినా అందరూ కలిసి గెలిపించు కోవాలన్నారు. ఈ మాజీ మంత్రి విజయ రామారావు,స్టేట్ జనరల్ సెక్రటరీ గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి,మానుకోట జిల్లా అధ్యక్షులు వైవి రావు, పార్లమెంట్ ప్రబారి నూకల వెంకటనారాయణ రెడ్డి, యాత్ర ప్రముఖులు చాడ శ్రీనివాస్ రెడ్డి,పార్లమెంట్ కన్వీనర్ శ్రీనివాస్ రెడ్డి, అసెంబ్లీ ప్రబారి బీరప్ప, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రాజ వర్ధన్ రెడ్డి, యాప సీతయ్య,ప్రభాకర్ రెడ్డి,ప్రభాకర్,కార్గిల్ సొసైటీ చైర్మన్ బిజెపి నాయకులు గాదె రాంబాబు,జిల్లా ప్రధాన కార్యదర్శి ధర్మారపు వెంకన్న, జడ్పీటీసీ భూక్యా సంగీత,ఎంపీ టికెట్ ఆశావాహులు గుగులోత్ లక్ష్మణ్ నాయక్,బీజేపీ జిల్లా నాయకులు భూక్యా




గోపికృష్ణ, బీజేపీ నాయకురాలు కాంతమ్మ, జిల్లా ఉపాధ్యక్షులు బుల్లెట్ కృష్ణ, బీజేపీ పట్టణ అధ్యక్షులు భూక్యా లింగం నాయక్, సోషల్ మీడియా ఇంచార్జ్ భూక్యా అనిల్ నాయక్, మండల మండల అధ్యక్షులు రమేష్ యాదవ్, ఎస్టి మోర్చా భూక్యా సుధాకర్ నాయక్, జగన్ నాయక్, హుస్సేన్, సురేష్, డిష్ శ్రీను, బిజెపి కార్యకర్తలు, నాయకులు ఇంకా తదితరులు పాల్గొన్నారు.

## 0-5సంవత్సరాల పిల్లకు పోలియో చుక్కలు వేయించాలి

### - జిల్లా వైద్యాధికారి డాక్టర్ మధుసూదన్




**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 28(నినాదం న్యూస్):** జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో మార్చి 3వ తేదీన నిర్వహించనున్న పల్స్‌పోలియో కార్యక్రమాన్ని అనుబంధ శాఖల సమన్వయంతో విజయవంతంగా నిర్వహించాలని జిల్లా వైద్యాధికారి డాక్టర్ మధుసూదన్ తెలిపారు. జిల్లాలో 0–5 సంవత్సరాల వయస్సున్న ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు వేయించాలని అన్నారు. మార్చి 3వ తేదీన నిర్వహించనున్న పల్స్‌పోలియో కార్యక్రమ ఏర్పాట్లపై మంగళవారం కలెక్టరేట్ సమావేశపు హాలులో వైద్య, విద్యా, సంక్షేమశాఖలు, గ్రామీణాభివృద్ధి అనుబంధ శాఖల అధికారులతో జిల్లా వైద్యాధికారి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లాలో 34,728 మంది 0–5 సంవత్సరాల లోపు చిన్నారులను గుర్తించడం జరిగిందని చెప్పారు. మార్చి 3, 4, 5 తేదీలలో వీరందరికి పోలియో చుక్కలు వేయడం జరుగుతుందన్నారు. జిల్లా వ్యాప్తంగా అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలోను, అర్బన్, రూరల్ ప్రాంతాల్లో, ట్రైబల్ ప్రాంతాల్లో మొత్తం 321 పోలియో కేంద్రాలు,18 మొబైల్ పాయింట్‌లను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. వీటితో పాటు బస్‌స్టాండ్, జనసమూహాలతో రద్దీ అధికంగా ఉండే ప్రాంతాలలో ప్రత్యేక శిభిరాలు ఏర్పాటు చేసి ఐదు సంవత్సరాలలోపు చిన్నారులందరికి పోలియో చుక్కలు వేయనున్నట్లు ఆయన చెప్పారు. మార్చి 3 వ తేదీన జరిగే ఇమ్మ్యూనైజేషన్ కార్యక్రమంలో ఏదేని కారణాలతో మిగిలిపోయిన చిన్నారులకు మరుసటి రోజు ఇంటింటికి తిరిగి పోలియో చుక్కలను వేయనున్నట్లు ఆయన తెలిపారు. ఈ సమావేశంలో సి.హెచ్.ఐ ప్రోగ్రాం అధికారి డా అన్వేషిని, పి ఓ ఎం సి హెచ్ డా శ్రీదేవి తదితర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## శాస్త్రీయ విజ్ఞానంతో ఉన్నతమైన భవిష్యత్తు

### సీతారాంపురం ప్రభుత్వ పాఠశాలలో ఘనంగా సైన్స్ సంబరాలు



**డోర్నకల్ ఫిబ్రవరి 28(నినాదం న్యూస్):** మరిపెడ మున్సిపల్ కేంద్రంలోని సీతారాంపురం ఉన్నత పాఠశాలలో సైన్స్ సంబరాలు ఘనంగా జరుపుకున్నారు.భారతరత్న, నోబెల్ బహుమతి గ్రహీత సి.వి. రామన్,రామన్ ఎఫెక్ట్ ఫిబ్రవరి 28న కనుగొన్నారు. నోబెల్ బహుమతి సాధించిన సందర్భంగా భౌతిక శాస్త్రవేత్త సి.వి. రామన్ గౌరవార్థం జాతీయ సైన్స్ దినోత్సవం ప్రతి సంవత్సరం జరుపుకుంటారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు ఎం రామచంద్రు ఆధ్వర్యంలో సైన్స్ వేడుకలు గొప్పగా చేయడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శాస్త్రీయ పరిజ్ఞానాన్ని పెంపొందించుకున్నట్లైతే జీవితంలో విజయాలు సాధించి,అత్యున్నతమైన స్థానాలకు చేరుకోవచ్చు అని చెప్పారు. ఈ కార్యక్ర మంలో సైన్స్ ఉపాధ్యాయులు సునీల్ కుమార్,మురళీకృష్ణ, వెంకటేశ్వరరావు, కేదారి, అనురాధ,షహీన్ సుల్తానా శిక్షణలో విద్యార్థినీ విద్యార్థులు వివిధ రకాలైన పోటీలు, వ్యాసరచన, ప్రసంగము, సైన్స్ పాటలు, సైన్స్ నృత్యం, క్విజ్, రంగోలి,భౌతిక రసాయన, జీవశాస్త్ర ప్రయోగాలు చేసి విద్యార్థులను అలరించారు. పోటీలలో విజేతలుగా నిలిచిన విద్యార్థినీ విద్యార్థులకు బహుమతి ప్రధానం చేశారు. ఈ సందర్భంగా సైన్స్ ఉపాధ్యాయులను పాఠశాల ప్రధానోపా ధ్యాయులు, ఉపాధ్యాయ బృందం శాలువాలు,పుష్పగుచ్ఛాలతో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో స్టాఫ్ సెక్రటరీ శ్రీశైలం,సీనియర్ ఉపాధ్యాయులు బయగాని రామ్మోహన్,ఉపాధ్యాయ బృందం విజయలక్ష్మి,ఇందిరా, ప్రసాదరావు,శంకర్,ప్రేమ్ సాగర్,హరి,వెంకన్న,సురేష్, సఫియా బేగం,ఉమాదేవి, హరినాథ్ బాబు,భద్ర,వెన్నెల, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.




# ఖడ్గమృగం తెచ్చి... నన్ను సొంతం చేసుకోండి

నటి అనుపమ పరమేశ్వరన్ ఆఫర్

మలయాళ ముద్దుగుమ్మ అనుపమ పరమేశ్వరన్ బంపరాఫర్ ఇచ్చింది. తనకు ఒక ఖడ్గమృగాన్ని తెచ్చి బహుమతిగా ఇస్తే మీ సొంతం అయిపోతానని చెప్పేసింది. ఇప్పుడు ఈ విషయం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఎందుకంటే అనుపమ లాంటి అమ్మాయి ఆఫర్ ఇస్తే ఎవరు కాదంటారు చెప్పండి. కచ్చితంగా ఆ గిఫ్ట్ కొనిచ్చేస్తారుగా. ఇంతకీ అనుపమ ఏం చెప్పింది? అసలేం జరిగింది? మలయాళ 'ప్రేమమ్'తో హీరోయిన్‌గా కెరీర్ ప్రారంభించిన అనుపమ.. 'అఆ' మూవీతో టాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇచ్చింది. ఆ తర్వాత 'శతమానం భవతి', 'హలో గురు ప్రేమ కోసమే', 'కార్తికేయ 2' తదితర చిత్రాలు చేసింది. రీసెంట్‌గా రవితేజ 'ఈగల్'లో కీలక పాత్రలో కనిపించింది. ఈమె సూపర్ హాట్‌గా నటించిన 'టిల్లూ స్క్వేర్' త్వరలో థియేటర్లలోకి రానుంది. సినిమాల సంగతి పక్కనబెడితే సోషల్ మీడియాలోనూ చురుగ్గా ఉంటే అనుపమ.. అభిమానులతో టచ్‌లో ఉంటుంది. తాజాగా ఓ ఖడ్గమృగం పిల్లకి సంబంధించిన ఓ వీడియోని పోస్ట్ చేసి, దీన్ని ఎవరైనా తనకు బహుమతిగా ఇస్తే తను వాళ్ల సొంతమైపోతానని చెప్పింది. అంటే డేటింగ్ లేదా పెళ్లి చేసుకుంటానని ఫన్నీగా చెప్పింది. ఇప్పుడీ క్యాప్షన్‌పై ఫన్నీ కామెంట్స్ వస్తున్నాయి.

# మార్చి 1న వస్తోన్న చారి 111



'వెన్నెల' కిశోర్ హీరోగా నటించిన చిత్రం 'చారి 111'. సంయుక్తా విశ్వనాథన్ కథానాయికగా, మురళీ శర్మ ప్రధాన పాత్రల్లో నటించారు. టీజీ కీర్తికుమార్ దర్శకత్వంలో అదితీ సోనీ నిర్మించిన ఈ చిత్రం మార్చి 1న విడుదలవుతోంది. అదితీ సోనీ మాట్లాడుతూ? నిర్మాతగా 'చారి 111' నా తొలి సినిమా. వైవిధ్యమైన కథతో తీసిన మంచి వినోదాత్మక చిత్రమిది. వెన్నెల కిశోర్ కామెడీని ప్రతి ఒక్కరు ఎంజాయ్ చేస్తారు' అన్నారు. మళ్ళీ మొదలైంది' సినిమా తర్వాత నేను చేసిన ద్వితీయ చిత్రం 'చారి 111'. ఇదొక స్పై యాక్షన్ కామెడీ జానర్ ఫిల్మ్ అన్నారు టీజీ కీర్తికుమార్. ఈ సినిమాలో ఒక్కటే పాట ఉంది. ఈ పాటని అద్భుతంగా రాయడానికి మూడు నెలల సమయం తీసుకున్నానని అన్నారు రామజోగయ్య శాస్త్రి. తెలుగులో నాకు తొలి చాన్స్ ఇచ్చిన యూనిట్‌కి థ్యాంక్స్ అన్నారు సంయుక్తా విశ్వనాథన్. ఈ సినిమాకు మ్యూజిక్ అందించడం హ్యాపీగా ఉందని అన్నారు సైమన్ కె. కింగ్.

# పుష్ప-2 కోసం భారీగా ఖర్చు



ప్రస్తుతం ఇండియాలో మోస్ట్ అవైటెడ్ మూవీ ఏదైనా ఉందా? అంటే అది పుష్ప–2 అనే చెప్పాలి. లెక్కల మాస్టార్ సుకుమార్, ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ కాంబినేషన్‌లో 2022 డిసెంబర్‌లో వచ్చిన పుష్ప సినిమా పాన్ ఇండియా రేంజ్‌లో బ్లాక్‌బస్టర్‌గా నిలిచింది. తగ్గేదేలే.. అంటూ బన్నీ చెప్పిన డైలాగ్ దేశవ్యాప్తంగా సినీ అభిమా నులకు తెగ నచ్చేసింది. ఈ సినిమా సెకండ్ పార్ట్ ఎప్పుడెప్పుడు వస్తుందా అని సినీ అభిమానులు ఆత్రుతగా ఎదురుచూస్తున్నారు. ప్రస్తుతం ఈ సినిమా శరవేగంగా షూటింగ్ జరుపుకుంటున్న విషయం తెలిసిందే. అయితే ఈ సినిమా షూటింగ్‌కు సంబంధించి ఒక సాలిడ్ న్యూస్ సోషల్ మీడియాలో వైరల్ అవుతుంది. ఈ మూవీలో ఇంటర్వెల్ సీన్ గంగమ్మ జాతర బ్యాక్‌డ్రాప్‌లో తెరకెక్కుతున్న విషయం తెలిసిందే. అయితే ఈ ఇంటర్వెల్ సీన్ కోసమే మేకర్స్ రూ.50 కోట్లు ఖర్చుపెట్టినట్లు టాక్ వినిపిస్తోంది. గంగమ్మ జాతర సీక్వెన్స్ దాదాపు 25 నిమిషాలు ఉండనున్నట్లు తెలుస్తోంది. దీంతో మూవీ ఎంత గ్రాండ్‌గా ఉంటుందోనని ఫ్యాన్స్ ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. చిత్తూరు, తిరుపతిలోని ఎర్రచందనం స్మగ్లింగ్ నేపథ్యంలో ఈ సినిమా కథ సాగ నుండగా.. తిరుపతిలోని స్థానిక గంగమ్మ జాతరలోని సంప్రదాయాన్ని సుక్కు ఈ సినిమాలో చూపించనున్నాడు.

నినాదం సినిమా

## గేమ్‌ఛేంజర్ విడుదలలో

# మరింత ఆలస్యం



ట్రిపుల్ ఆర్ సినిమాతో ఇంటర్నేషనల్ వైడ్‌గా క్రేజ్ తెచ్చుకున్న హీరో రామ్ చరణ్ తన తరువాతి సినిమాని సెన్సేషనల్ డైరక్టర్ శంకర్ గేమ్ ఛేంజర్‌తో వస్తున్న విషయం తెలిసిందే. ఈ సినిమలో రామ్ చరణ్ డ్యూయల్ రోల్ నటిస్తున్నారు. చాలా కాలంగా షూటింగ్ జరపుకుంటున్న ఈ సినిమా ఒకనొక టైంలో 2024 సంక్రాంతికి రిలీజ్ చేస్తారని ఫ్యాన్స్ ఎంతగానో ఎదురుచూశారు. అంతేకాదు ఈ సినిమా గురించి అప్డేట్స్ ఇవ్వకుంటే..ఆత్మహత్య చేసుకుంటా అంటూ బెది రింపు లేఖలు కూడా దర్శనం ఇచ్చాయి. అయితే డైరక్టర్ శంకర్‌కు ఉన్న డిమాండ్స్ మేరకు షూటింగ్ ఇబ్బందులు, ఇంకా కొన్నిటెక్నీకల్ కారణాల వల్ల సంక్రాంతికి రిలీజ్ కాకపోడంతో పాటు ఎలాంటి అప్డేట్ కూడా ఇవ్వలేదు. దీంతో గేమ్ ఛేంజర్ రిలీజ్ ఎప్పుడనే విషయాన్ని మూవి టీమ్ సస్పెన్స్‌లో ఉంచుతూ.. షూటింగ్ మీద పోకస్ చేస్తున్నారు. ఇప్పటికే దాదాపు 80 శాతం షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ సినిమా డిసెంబర్ 25న క్రిస్మస్ సందర్భంగా రాబోతున్నట్లు టాక్ వినిపిస్తోంది. త్వరలో మేకర్స్ అఫిసియల్ డేట్ అనౌన్స్ చేసే అవకాశం ఉంది. అయితే,అక్టోబర్‌లో దసరా కనుకగా రిలీజ్ చేస్తారని చరణ్ ఫ్యాన్స్ అశపడ్డారు. కానీ, ఇప్పుడు అది కూడా కష్టంగా మారిందని తెలుస్తుంది. ఎందుకంటే దసరాకి ఎన్టీఆర్ నటిస్తున్న దేవర సినిమా వస్తుండటంతో గేమ్ చేంజర్ మూవీని క్రిస్మస్ కానుకగా రిలీజ్ చేయాలనీ డిసైడ్ అయినట్లు సమాచారం. డైరెక్టర్ శంకర్..కమల్ హాసన్ ఇండియాన్ 2 కూడా తెరకెక్కిస్తుండటంతో..గేమ్ చేంజర్ లేట్ కు అసలైన కారణం అని తెలుస్తోంది. ఏదేమైనప్పటికీ వరల్డ్ వైడ్ గా ఫేమస్ అయిన చరణ్..తనదైన కోణంలో సినిమాలు తీసే శంకర్ కలిసొచ్చే ఈ సినిమా ఇండస్టీ ఆల్ టైం హిట్ గా చూడాలనేది ఫ్యాన్స్ కోరిక. ఈ సినిమాను స్టార్ ప్రొడ్యూసర్ దిల్ రాజు నిర్మిస్తుండగా..బాలీవుడ్ బ్యూటీ కియారా అద్వానీ హీరోయిన్‌గా నటిస్తుంది. ఈ మూవీలో అంజలి, శ్రీకాంత్, సునీల్, నవీన్ చంద్ర తదితరులు నటిస్తున్నారు.యస్ యస్ థమన్ సంగీతం అందిస్తున్నారు.

Printed, Published & Owned by B. Srinivas, Printed at Sree Seshasai EnterprisesPlot no. 98/1, Co-operative Industrial Estate,Gandhi Nagar, near Balanagar Medchel -Malkajgiri Dist.Hyderabad 500037 (T.S). Published at Plot S11, 3rd Floor, Ballard estate Margadarshi building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B. Srinivas, RNI NO. APTEL /2003/11288, CELL : +91 80742 79741